ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
12-8-2022 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 193, పేజీలు : 10+4 వెల : 6.50

బూస్టర్ డోస్‌గా 'కోర్బివాక్స్'కు అనుమతి
24న నితీష్ కుమార్ విశ్వాస పరీక్ష
5లో

## పంద్రాగస్టు నుంచి కొత్తగా
# 10 లక్షల పెన్షన్లు



వజ్రోత్సవాల సందర్భంగా 75 మంది ఖైదీల విడుదల
ఈఎన్టీ ఆసుపత్రికి 10 మంది స్పెషలిస్టు డాక్టర్లు
ఖాళీగా ఉన్న 5111 అంగన్‌వాడీ టీచర్ల పోస్టుల భర్తీకి ఓకే
21న తలపెట్టిన అసెంబ్లీ, స్థానిక సంస్థల ప్రత్యేక సమావేశాలు రద్దు
16న ఉదయం 11-30కి రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ గీతాలాపన: కేబినెట్ నిర్ణయాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు11:** స్వతంత్ర్య భారత వజ్రోత్సవాల సందర్భంగా రాష్ట్ర కేబినెట్ ప్రజలు పలు వరాలు ప్రకటించింది. రాష్ట్రంలో 15 ఆగస్టు నుంచి రాష్ట్రంలో కొత్తగా 10లక్షల పెన్షన్లు మంజూరు చేస్తూ కేబినెట్ నిర్ణయించింది. ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న 36లక్షల పెన్షన్లకు అదనంగా 10లక్షల కత్త పెన్షన్లు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. మొత్తంగా కొత్తవి,పాతవి కలిపి 46 లక్షల పెన్షన్‌దారులకు కార్డులు ఇవ్వాలని నిర్ణయించింది. స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవాల సందర్భంగా 75 మంది ఖైదీల విడుదలకు కేబినెట్ నిర్ణయం. కోటీ ఈఎన్టీ ఆసుపత్రికి 10 మంది స్పెషలిస్ట్ డాక్టర్ పోస్టులు మంజూరు కోఠీ ఈఎన్టీ ఆసుపత్రిలో అధునాతన సౌకర్యాలతో ఈఎన్టీ టవర్ నిర్మించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. సరోజినీదేవీ కంటి దవాఖానాలో కూడా అధునాతన సౌకర్యాలతో కూడిన నూతన భవన సముదాయం నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని వైద్య ఆరోగ్యశాఖను కేబినెట్ ఆదేశించింది. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అధ్యక్షతన ప్రగతి భవన్‌లో గురువారం రాష్ట్ర కేబినెట్ సమావేశం జరిగింది. దాదాపు ఐదున్నర గంటల పాటు సమావేశమైన పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. కోఠీలోని వైద్యారోగ్యశాఖ సముదాయంలో కూడా ఒక అధునాతన ఆసుపత్రి నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 5111 అంగన్‌వాడీ టీచర్లు, ఆయా పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా ఈనెల 21వ తేదీన తలపెట్టిన శాసనసభ, స్థానిక సంస్థల ప్రత్యేక సమావేశాలు రద్దు చేస్తూ కేబినెట్ నిర్ణయించింది. ఈనెల21వ తేదీన పెళ్లిళ్లు,శుభకార్యాలకు చివరి ముహూర్తం కావడం వల్ల పెద్ద ఎత్తున వివాహాది శుభ కార్యక్రమాలు ≫2

### రెండున్నర శాతం జనాభాతో 5% ఆదాయం ఇస్తున్నాం
రాష్ట్ర ప్రగతికి ఇది నిదర్శనం: సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 11:** కేంద్రం అవలంభిస్తున్న అసంబద్ద విదానాల వల్ల రాష్ట్రాలవృద్ధి రేటు కుంటుపడుతుందని,రాష్ట్రం సాధించిన ప్రగతి కేంద్ర ప్రభుత్వం కూడా సాధించి ఉంటే, రాష్ట్ర జిఎస్డీపీ మరో 3 లక్షల కోట్లు పెరిగి, 14.50 లక్షల కోట్లకు చేరుకునేదని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అభిప్రాయపడ్డారు. దేశ జనాభాలో మన రాష్ట్ర జనాభా రెండున్నర శాతమే అయినప్పటికీ,దేశ ఆదాయానికి 5శాతం మనం కంట్రిబ్యూట్ చేయడం జరిగింది. రాష్ట్ర స్వంత పన్నుల ఆదాయ వృద్ధిలో 11.5శాతంతో తెలంగాణ దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని అధికారులు కేబినెట్‌కు వివరించారు. ప్రగతిభవన్‌లో గురువారంనాడు సమావేశమైన కేబినెట్‌లో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై సమగ్రమైన చర్చ జరిగింది. ఈ ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రం యొక్క ఆదాయంలో ≫2



గురువారం న్యూఢిల్లీలో ఉపరాష్ట్రపతిగా ప్రమాణం చేసిన అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు అభివాదం చేస్తున్న ధన్‌ఖడ్

## 14వ ఉపరాష్ట్రపతిగా ధన్‌ఖడ్ ప్రమాణం
హాజరైన ప్రధాని మోడీ, మాజీ రాష్ట్రపతి కోవింద్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కేంద్రమంత్రులు

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** జగదీప్ ధన్‌ఖడ్ భారత 14వ ఉపరాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతిభవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 71 యేళ్ల ధన్‌కర్‌తో ప్రమాణస్వీకారం చేయించారు. ధన్‌ఖడ్ దేవుడిని ప్రార్థించి ప్రమాణం చేశారు. ప్రమాణానంతరం రిజిస్టర్‌లో సంతకం చేసిన ధన్‌ఖడ్‌ను ఉద్దేశించి రాష్ట్రపతి ముర్ము 'బహుత్ బహుత్ బధాయి' అంటూ ఆయనను ≫2

## నేడు ఎంసెట్, ఇ సెట్ ఫలితాలు

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరడానికి.. అగ్రికల్చర్, ఫార్మసీ, నర్సింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన టీఎస్ ఎంసెట్-2022, ఈ సెట్-2022 ఫలితాలను నేడు(శుక్రవారం) విడుదల చేయనున్నారు. ఉదయం 11.15 గంటలకు ఎంసెట్ ఫలితాలను.. ఉదయం 11.45 గంటలకు ఈసెట్ ఫలితాలను విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి ఫలితాలను జేఎన్‌టీయూహెచ్ క్యాంపస్‌లో విడుదల చేయనున్నారు. గురువారం జేఎన్‌టీయూ హెచ్‌లో జరిగిన ఎంసెట్ కమిటీ సమావేశంలో ఫలితాలను విడుదల చేయాలని నిర్ణయం తీసుకోనున్నారు.ఎంసెట్-2022 ఇంజనీరింగ్ పరీక్షలు ≫2

# మహిళలకు పెద్దన్న కెసిఆర్
### టిఆర్ఎస్ హయాంలో పదిరెట్లు పెరిగిన పెన్షన్
14 లక్షల ఒంటరి, వితంతు మహిళలతో పాటు నాలుగు లక్షల మహిళా బీడీ కార్మికులకు పింఛన్
రక్షాబంధన్ సందర్భంగా కెసిఆర్ చిత్రపటానికి రాఖీ కట్టాలి: మంత్రి కెటిఆర్




గురువారం మహిళా లబ్ధిదారులతో విడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, ఆగస్టు 11 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎల్లవేళలా సోదరికి అండగా నిలుస్తానని సోదరుడు చేసే ప్రమాణానికి ప్రతీక రక్షాబందన్ అని టిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్, మంత్రి కె.తారకరామారావు అన్నారు. రాష్ట్రంలో ప్రతి మహిళకు ఉజ్వల భవిష్యత్తు కల్పించే పెద్దన్నగా ముఖ్యమంత్రి కెసిఆర్ భరోసాగా ఉన్నారన్నారు. అందుకే రాఖీ పండగ సందర్భంగా పురస్కరించుకుని 33 జిల్లాల్లోని వివిధ ప్రభుత్వ పథకాల మహిళా లబ్దిదారులతో జూమ్ కాల్‌యాప్ ద్వారా కెటిఆర్ మాట్లాడారు. సిఎం కెసిఆర్ హయాంలో పెన్షన్‌లు పదిరెట్లు పెరిగిందన్న కెటిఆర్ 14లక్షల ఒంటరి, వితంతు మహిళలతో పాటు నాలుగు లక్షల మంది మహిళా బిడి కార్మికులకు పెన్షన్ ఇస్తున్నామన్నారు. ఆగస్టు 15 నుంచి అర్హులైన మరో 10 లక్షల మంది కొత్త వారికి రూ.2016 రూపాయల చొప్పున పెన్షన్ ఇవ్వబోతున్నామన్నారు. మహిళా సంక్షేమంతోనే సమాజ పురోగతి సాధ్యమని నమ్ముతున్న ప్రభుత్వం తమది అని కెటిఆర్ అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మహిళల కోసం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక రాష్ట్ర తెలంగాణ అన్నారు. ఉద్యమ కాలం నుంచి తమకు అండా ఉన్న మహిళల ఆరోగ్యం, విద్య, సామాజిక భద్రతకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తూ, వారి సంక్షేమ కోసం పనిచేస్తున్నామన్నారు. శిశువుల నుంచి వృద్ధుల వరకు ప్రతి స్త్రీకి అండగా ఉండి వారి అభివృద్ధికి, సంక్షేమంలో ≫2



నాగార్జునసాగర్ అన్ని గేట్లు తెరవడంతో కృష్ణమ్మ ఉరుకులు, పరుగులు పెడుతున్న దృశ్యం

### మునుగోడుపై సిఎం కెసిఆర్ కసరత్తు
జిల్లాల యాత్రలు ప్రారంభించనున్న సిఎం
2లో



కరోనా సమాచారం

| ప్రపంచంలో |
|---|
| మొత్తం బాధితులు 59.26 కోట్లు |
| మరణాలు-64.46 లక్షలు |
| **దేశంలో** |
| తాజా కేసులు - 16,299 |
| మరణాలు - 53 |
| **రాష్ట్రంలో కొత్తగా** |
| 612 కేసులు |
| మృతులు జీరో |

2లో

# పోడు రైతులకు పట్టాలివ్వండి
### జాతీయోద్యమ స్ఫూర్తికి విరుద్ధంగా బిజెపి
ఆజాదీకా గౌరవ్ యాత్రలో సిఎల్‌పినేత భట్టి



కొణిజర్ల ప్రాంతంలో గురువారం నిర్వహించిన ఆజాదీకా గౌరవ్ యాత్రలో భట్టి తదితరులు

**ప్రభాతవార్త ప్రత్యేకప్రతినిధి, ఖమ్మం:** స్వాతంత్ర్య సంగ్రామంలో విరోచితంగా పోరాడిన ముస్లిం మైనార్టీల చరిత్ర లేకుండా చేయాలని బిజెపి చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క గురువారం ఆజాదీకా గౌరవ్ యాత్రను మూడవరోజు ఖమ్మంలో నిర్వహించారు. గోపాలపురం, వెంకటాయపాలెం, తనికెళ్ల, కొణిజర్ల మీదుగా రాత్రికి పల్లిపాడుకు యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా కొణిజర్లలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడారు. స్వాతంత్ర్య సంగ్రామ స్ఫూర్తికి భిన్నంగా లౌకికవాదానికి విరుద్ధంగా మతాల పేరు మీద దేశ విభజన చేసి రక్తపాతం సృష్టించాలని మతోన్మాద శక్తులు చేస్తున్న ప్రయత్నాలను స్వాతంత్ర్య సంగ్రామ స్ఫూర్తితో తిప్పికొట్టాలన్నారు. దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో హిందువులతో పాటు ముస్లింలు, మైనార్టీలు పెద్దఎత్తున పాల్గొన్నప్పటికీ వారి చరిత్ర లేకుండా చేయాలని బిజేపీ దుర్మార్గంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. మౌలానా అబ్దుల్‌కలాం ఆజాద్, సయ్యద్ ఫజల్‌ఉల్ హాసన్ లాంటి మహనీయులు దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో మహాత్మాగాంధీతో కలిసి ప్రముఖ పాత్ర పోషించారని గుర్తు చేశారు. 1921వ సంవత్సరంలో అహ్మదాబాద్‌లో జరిగిన కాంగ్రెస్ సెషన్స్‌లో దేశానికి సంపూర్ణ స్వరాజ్యం కావాలని తీర్మానాన్ని ప్రవేశపెట్టి నినదించిన సయ్యద్ ఫజల్ ఉల్ హాసన్‌ను దేశం ఎలా మర్చిపోతుందన్నారు. దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో యువత ఉప్పెనలా కదిలి వచ్చేలా ఇంక్విలాబ్ జిందాబాద్ అనే అద్భుతమైన నినాదాన్ని ఆయనే అందించారన్నారు. రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా రెవెల్యూషన్ పంథాలో బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేయడానికి యువతను ఒక తాటిపైకి ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదమే తీసుకువచ్చిందన్నారు. భగత్‌సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, రాజ్‌గురు లాంటి పోరాట యోధులను ≫2

## ఉచితాలు, సంక్షేమ పథకాలు వేర్వేరు -సుప్రీం కోర్టు



**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** ఎన్నికల్లో ఉచిత హామీలు, సంక్షేమ పథకాలు రెండు విభిన్న అంశాలని స్పష్టం చేసింది సుప్రీంకోర్టు. ఆర్థిక వ్యవస్థ నష్టపోతున్న డబ్బు, సంక్షేమ చర్యల మధ్య సమతుల్యతను సాధించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ఉచిత హామీలు ఇచ్చి నెరవేర్చని పార్టీల గుర్తింపును రద్దు చేయాలని దాఖలైన పిటిషన్లను తోసిపుచ్చింది. అది సాధ్యం కాదని స్పష్టం చేసింది.
ఎన్నికల సమయంలో ఉచిత హామీలు ఇవ్వటాన్ని సవాల్ చేస్తూ న్యాయవాది అశ్విని ఉపాధ్యాయ్ ప్రజాప్రయోజన వ్యాజ్యం వేశారు. అలా చేసే పార్టీల గుర్తులు, రిజిస్ట్రేషన్‌ను ఎన్నికల సంఘం రద్దుచేసేలా ఆదేశాలివ్వాలని కోరారు. ఈ పిల్‌పై విచారణ చేపట్టింది భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ, జస్టిస్ క్రిష్ణ మురారీల నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. ఎన్నికల సమయంలో నెరవేర్చలేని ఉచిత హామీలు ఇచ్చే పార్టీల గుర్తింపును రద్దు చేయడం అనేది అప్రజాస్వామికమని పేర్కొంది ధర్మాసనం. రాజకీయ పార్టీల గుర్తింపు రద్దుఅనే అంశంలోకి వెళ్లదలుచుకోలేదు. అది అప్రజాస్వామికమైన ఆలోచన. మనం ప్రజాస్వామ్యంలో ఉన్నాం. అయితే ఎన్నికల్లో ఉచిత హామీలు ఇవ్వడం తీవ్రమైన అంశం. కానీ చట్టపరమైన అడ్డుకట్టపడేవరకు జోక్యం చేసుకోలేము అని పేర్కొన్నారు సిజెఐ రమణ.



గురువారం న్యూఢిల్లీలో కొత్త రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతితో ప్రధాని మోడీ

# ఉపరాష్ట్రపతిగా ధన్‌ఖడ్ ప్రమాణం

>> అభినందించారు. ప్రమాణానికి ముందు ఎన్నికల కమిషన్ జారీ చేసిన పత్రాన్ని ధనకర్ చదివి వినిపించారు. ధనకర్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, మరో మాజీ ఉపరాష్ట్రపతి ఎం.హామీద్ అన్సారి, కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, నిర్మలా సీతారామన్, నితిన్ గడ్కరీ వంటి ప్రముఖులు హాజరైనారు. ప్రమాణ స్వీకారానికి ముందు ఉదయమే ధన్‌ఖడ్ రాజ్‌ఘాట్‌లోని మహాత్మాగాంధీ సమాధికి వద్ద నివాళులర్పించారు. రాజ్‌ఘాట్‌లో పూజ్య బాపూజీకి నివాళులర్పిస్తూ భారత్‌కు ఆయన చేసిన సేవ, స్పూర్తిదాయకమైన ఆయన నిబద్ధతను గుర్తుచేసుకున్నట్లు ధన్‌ఖడ్ ట్విట్టర్‌లో పేర్కొన్నారు. 2019లో పశ్చిమబెంగాల్ గవర్నర్‌గా రాజకీయాల్లోకి మరోసారి అడుగుపెట్టిన ధనకర్ భారత ఉపరాష్ట్రపతి స్థాయికి ఎదిగారు. ఉపరాష్ట్రపతి ఎన్నికలో తనకు పోటీగా నిలిచిన అభ్యర్థి మార్గరెట్ అల్వాపై ధనకర్ 528 ఓట్లతో నెగ్గారు. అల్వాకు 182ఓట్లు వచ్చాయి. ధన్‌ఖడ్ రాజస్థాన్ హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయవాదిగా ఉంటూనే జూనియర్ పార్లమెంటరీ వ్యవహారాలమంత్రిగా చేశారు.ప్రస్తుతం రాజ్యసభ చైర్మన్ పదవిని అలంకరించనున్నారు. మొదట జనతాదళ్, కాంగ్రెస్‌లో ఉన్న ధన్‌ఖడ్ 2008లో బిజెపిలో చేరారు. రాజస్థాన్‌లోని జాట్ వర్గానికి చెందిన ఒబిసి, ఇతర వెనుకబడిన కులాలలపై ఆయనకు మంచి అవగాహన ఉంది. తృణమూల్ కాంగ్రెస్ నేతృత్వంలోని పశ్చిమబెంగాల్ ప్రభుత్వానికి గవర్నర్‌గా నియమించినప్పటికీ రాజకీయపరంగా ఎదురైన సమస్యలను అంతగా పట్టించుకోకుండా తన బాధ్యతలను కొనసాగించారు. జాట్ కమ్యూనిటీకి చెందిన ధనకర్‌ను కిసాన్ పుత్రగా చెప్పుకొంటూ బిజెపి ఆయనను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నిర్ణయించింది. చదువుకునే రోజుల్లో ధనకర్ క్రికెట్ బాగా ఆడేవారు. ఆయనను ఆధ్యాత్మిక చింతన కూడా ఎక్కువే. 1989 ఎన్నికల్లో జనతాదళ్ నుండి లోక్‌సభకు ఎన్నికవడంతో ఆయన రాజకీయ ప్రయాణం ఆరంభమయింది. రాజస్థాన్‌లో ఝున్‌ఝున్, బోఫోర్స్ కుంభకోణం నీడలు ఆయన మీద పడ్డాయి. చంద్రశేఖర్ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో కొంతకాలం పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. ధనకర్‌పై రాజకీయంగా దేవీలాల్, మాజీ ప్రధాని పివినరసింహారావుల వంటి వారి ప్రభావం ఎక్కువగా ఉంది. రాజకీయరంగంలో కొనసాగుతూనే సుప్రీంకోర్టు లాయర్‌గా ప్రాక్టీస్ చేశారు. అంతేకాకుండా ధనకర్ పారిస్‌లోని అంతర్జాతీయ ఆర్బిట్రేషన్ కోర్టులో సభ్యుడిగా మూడేళ్లకాలం కొనసాగారు.

## నేడు ఎంసెట్, ఇ సెట్ ఫలితాలు

>> జులై 18 నుంచి 20 వరకు.. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలు జులై 30, 31న జరిగిన విషయం తెలిసిందే. ఇంజనీరింగ్ పరీక్షకు 1,56,812 మంది హాజరు కాగా.. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలకు 80,575 మంది హాజరయ్యారు. ఈ ఏడాది బీఎస్సీ నర్సింగ్ అడ్మిషన్లు కూడా ఎంసెట్ అగ్రికల్చర్, ఫార్మసీలో వచ్చిన మార్కుల ర్యాంకుల ఆధారంగా కేటాయించనున్నారు. ఆగస్టు 1న ఈ సెట్-2022 పరీక్ష నిర్వహించగా పరీక్షకు 10,331 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 9402 మంది పరీక్షకు హాజరయ్యారు.

# మునుగోడుపై సిఎం కెసిఆర్ కసరత్తు

## జిల్లాల యాత్రలు ప్రారంభించనున్న సిఎం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు11:** రాబోయే మునుగోడు ఉప ఎన్నికల్లో గెలిచేందుకు అనుసరించే వ్యూహంపై సిఎం కెసిఆర్ కేబినెట్ సమావేశం అనంతరం ప్రత్యేకంగా భేటీ అయ్యారు. నల్లగొండ జిల్లాల నేతలతో మునుగోడులో గెలుపు వ్యూహాలు, అభ్యర్థి ఎవరన్న అంశాన్ని ప్రధానంగా చర్చించరాని సమాచారం.

మునుగోడు ఉప ఎన్నికలో గెలిచి సత్తా చాటాలని అధికార పార్టీ టిఆర్ఎస్ భావిస్తోంది. మునుగోడు నియోజకవర్గంపై ప్రత్యేకంగా ఫోకస్ చేసింది. ఈ మేరకు టిఆర్ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కెసిఆర్ ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులతో ప్రగతి భవన్‌లో సమావేశమయ్యారు.

మునుగోడు ఉపఎన్నికపై జిల్లా మంత్రి జగదీష్‌రెడ్డి,ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌తో సిఎం కెసిఆర్ చర్చించారు. ఉప ఎన్నికలో అనుసరించాల్సిన వ్యూహాలపై మాట్లాడారు. గ్రౌండ్ లెవల్‌లో పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయనే దానిపై సిఎం కెసిఆర్ పార్టీ నేతలతో ఆరా తీశారు.

ఉపఎన్నికలో టిఆర్ఎస్ తరఫున ఎవరిని బరిలో దింపితే గెలుస్తారు? ఎవరికి విజయావకాశాలు ఉన్నాయి? అనే వివరాలపైనా ఆరా తీశారు. టిక్కెట్ ఎవరికి ఇచ్చినా అందరే కలిసి కష్టపడి పని చేయాలని, తప్పనిసరిగా మునుగోడు ఉప ఎన్నికలో గులాబీ జెండా ఎగుర వేయాలని నాయకులను సిఎం కెసిఆర్ ఆదేశించినట్లు సమాచారం.

ఇదిలా ఉండగా జిల్లాల యాత్రలు చేపట్టాలని సిఎం నిర్ణయించినట్లు సమాచారం. ఈనెల 16న వికారాబాద్ వెళ్లనున్నట్లు సమాచారం. తర్వాత కూడా పలు జిల్లాలు పర్యటించే అవకాశం ఉంది.

# కొత్తగా10 లక్షల పెన్షన్లు

>> ఉన్నందున ప్రజాప్రతినిధుల నుంచి వస్తున్న వినతులను దృష్టిలో పెట్టుకొని ఈ ప్రత్యేక సమావేశాలను రద్దు చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది.స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా ఈనెల 16వ తేదీన ఉదయం 11-30 నిమిషాలకు రాష్ట్ర వ్యాప్తంగా సామూహిక జాతీయ గీతాలను జరపాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. జీవో 58,59 కింద పేదలకు పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని చీఫ్ సెక్రటరీని కేబినెట్ ఆదేశించింది, గ్రామకంఠంలో నూతన ఇళ్ల నిర్మాణానికి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అధికారులతో ఒక కమిటీ వేసి 15 రోజుల్లోగా ఒక నివేదిక ఇచ్చి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలన్న నిర్ణయం జరిగింది. వికారాబాద్‌లో ఆటోనగర్ నిర్మాణానికి 15 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. తాండూరు మార్కెట్ కమిటీకి యాలాలలో 30 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ కేబినెట్ నిర్ణయం. షాబాద్‌లో షాబాదు బండల పాలిషింగ్ యూనిట్లను ఏర్పాటు చేయడానికి టిఎస్ఐఐసి ఆధ్వర్యంలో స్థలాల కేటాయింపునకు 45 ఎకరాలను కేటాయిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది.

# 5% ఆదాయం ఇస్తున్నాం

>> 15.3శాతం వృద్ధిరేటు నమోదైనట్లు అధికారులు కేబినెట్‌కు తెలిపారు. అయితే, కేంద్ర ప్రభుత్వం నుంచి సిఎస్ఎస్,వివిధ పథకాల కింద రాష్ట్రానికి రావాల్సిన నిధులు మైనస్12.9 శాతం తగ్గినప్పటికీ ఈ వృద్ధి రేటును నమోదు చేయడం గమనార్హమని ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు. ముఖ్యంగా కేంద్రం నిధులు విడుదల చేయడంలో ఎస్ఎన్ఏ అకౌంట్లు అనే కొత్త పద్ధతి తేవడం ద్వారా రాష్ట్రాలకిచ్చే నిధులలో తీవ్రమైన జాప్యం జరుగుతున్నది. అంతేగాక ఎఫ్ఆర్‌బిం పరిమితులను సకాలంలో ఇవ్వకుండా పోవడం పరిమితుల్లో కూడా కోతలు విధించడం జరిగింది. ఎఫ్ఆర్‌బిఎంలో కోతలు విధించకుండా ఉండి ఉంటే రాష్ట్రం ఆదాయం మరింతగా పెరిగి, దాదాపు 22 శాతం వృద్ధిరేటు నమోదయ్యేది. సిఎస్ఎస్‌లో గత 8 సంవత్సరాల్లో రాష్ట్రానికి 47,312 కోట్ల నిధులు మాత్రమే వచ్చాయని ఆర్థిక శాఖ వివరించింది.

అయితే,గత నాలుగు సంవత్సరాల్లో ఒక్క రైతుబంధు పథకం కింద రైతులకు 58,024 కోట్ల పంట పెట్టుబడి సాయం అందించడం జరిగిందని ఆర్థిక శాఖ అధికారులు క్యాబినెట్‌కు వివరించారు.గత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం 1 లక్ష 84 కోట్ల రూపాయలు ఖర్చు చేయగా అందులో సిఎస్ఎస్ పథకాల కింద అందింది రూ.5,200 కోట్లు మాత్రమే,అంటే మొత్తం రాష్ట్రం పెట్టిన ఖర్చులో 3శాతం కంటే తక్కువ మాత్రమే కేంద్ర పథకాల కింద నిధులు అందాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన మొదటి సంవత్సరం 2014-15లో రాష్ట్రం యొక్క ఆదాయం 62వేల కోట్లు ఉండగా, గత సంవత్సరానికి లక్షా 84వేల కోట్లు వరకు పెరగడం జరిగింది. అంటే ఏడేండ్లలోనే తెలంగాణ రాష్ట్రం మూడు రెట్ల వృద్ధిని సాధించి, దేశంలో అగ్రగామిగా నిలిచిందని అర్థిక శాఖ అధికారులు కేబినెట్‌కు వివరించారు. ఐటీ రంగంలో గత సంవత్సరం తెలంగాణ రాష్ట్రంలో లక్షా 55వేల మందికి కొత్తగా ఉద్యోగాలు కల్పించి, దేశంలో అగ్రగామిగా నిలిచిందని ఐటీ శాఖ ప్రత్యేక కార్యదర్శి జయేశ్ రంజన్ కేబినెట్‌కు తెలిపారు. ఐటీ రంగంలో అగ్రగామిగా ఉన్న బెంగుళూరు నగరంలో లక్షా 48వేల ఉద్యోగాలు కల్పన చేయగా, హైదరాబాద్ అంతకంటే ఎక్కువగా లక్షా 55వేల మందికి కొత్తగా ఉద్యోగాలు కల్పించడం జరిగిందని ఐటీ అధికారులు వివరించారు. ఐటీ రంగంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రత్యేక విధానాలు,ఇన్సెంటీవ్‌లు,ఇన్వెస్టర్ ఫ్రెండ్లీ పాలసీలు, మౌలిక వసతుల కల్పన,సుస్థిర శాంతిభద్రతలు,నిరంతరాయ నాణ్యమైన విద్యుత్ సరఫరా,మానవ వనరుల లభ్యత వల్ల ఐటీ రంగంలో అభివృద్ధి సాధ్యమైందని తెలిపారు. రాష్ట్రంలో ఐటీ రంగ అభివృద్ధిపై ముఖ్యమంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐటీ శాఖ మంత్రి కెటిఆర్‌ను,ఐటీ శాఖ ప్రత్యేక కార్యదర్శి జయేశ్ రంజన్‌ను,ఇతర అధికారులను సిఎం కెసిఆర్ ప్రశంసించారు.



రక్షాబంధన్ సందర్భంగా గురువారం తనకు రాఖీలు కట్టిన బాలలకు త్రివర్ణ పతాకాలను బహూకరిస్తున్న ప్రధాని మోడీ

# మహిళలకు పెద్దన్న కెసిఆర్

>> భాగస్వాములుగా ఉన్నామని చెప్పుకునేందుకు గర్వంగా ఉందన్నారు. అమ్మవడి పథకంలో భాగంగా గర్భిణీ స్త్రీ కోసం ప్రత్యేక 300 అంబులెన్స్‌లు ఏర్పాటు చేసిన ఏకైన ప్రభుత్వం తమదే అన్నారు. అమ్మఒడి పథకంలో ఇప్పటి వరకు రాష్ట్రంలో 10 లక్షల 85వేల గర్భిణీలకు ప్రయోజనం కలిగిందన్నారు. ఇప్పటి వరకు 13.30లక్షల మంది బాలింతలకు రెండు వేల రూపాయల విలువైన కెసిఆర్ కిట్లను అందించామన్నారు. ప్రసవం తరువాత ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా మహిళలు శారీరకంగా శ్రమ చేయకూడదన్న ఉద్దేశ్యంతో ఆడపిల్ల పుడితే 13వేల రూపాయలు, మగబిడ్డ పుడితే 12వేల రూపాయల పారితోషికం ఇస్తున్నామన్నారు. కెసిఆర్ కిట్స్‌తో ప్రభుత్వ ఆసుపత్రులలో 30 నుంచి 50శాతం వరకు డెలివరీలు పెరిగాయన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకంతో 12,87,588 మంది వధువులకు నగదు సాయం అందించామన్నారు. ఆరోగ్య లక్ష్మి కింద 5,18,215 శిశువులకు 21,58,479 గర్భిణీ స్త్రీలకు, 18,96,844 పాలిచ్చే తల్లులకు అవసరమైన పౌష్టికాహారాన్ని అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో నాలుగు లక్షల స్వయం సహాయ బృందాలకు తమ ప్రభుత్వం నిరంతర మద్దతును అందిస్తున్నారు. 18 సంవతసగ్రలు నిండిన ప్రతి ఒక్కరికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. మిషన్ భగీరతతో ఆడబిడ్డల నీటి కష్టాలను పూర్తిగా తొలగించామన్నారు. ప్రభుత్వ దవాఖానాలపై నమ్మకం పెంచామని, 33 జిల్లాల్లో 33 వైద్య కళాశాలలను ఏర్పాటు చేసి పేదలకు కార్పోరేట్ వైద్యాన్ని ఉచితంగా అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. మహిళా రిజర్వేషన్లకు సంబంధించి చట్ట సభలో 33శాతం రిజర్వేషన్ కావాలని అసెంబ్లీలో తీర్మానం చేసింది. సుసంపన్నమైన సమాజ నిర్మాణం రూపకర్తలు స్త్రీలే అని తమ ప్రభుత్వం భావిస్తుందన్నారు. అన్ని రంగాలలో మహిలలకు సరైన అవకాశాలు దక్కేలా, వారి అత్మస్థైర్యాన్ని పెంపొందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాఖీ పండగ సందర్భంగా తెలంగాణ ఆడబిడ్డలకు కెటిఆర్ శుభాకాంక్షలు తెలిపారు.

# పోడు రైతులకు పట్టాలివ్వండి

>> ఈ నినాదమే ఇన్‌స్పైర్ చేసిందన్నారు. ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదమే లేకుండా స్వాతంత్ర్య సంగ్రామ ఘట్టమే లేదన్నారు. సంపూర్ణ స్వరాజ్యం రావడం కోసం సయ్యద్ ఫజల్ ఉల్ హాసన్ ప్రవేశపెట్టిన తీర్మానం నాంది పలికిందన్నారు. ఈ విధంగా స్వాతంత్ర్య సంగ్రామంలో ముస్లిం, మైనార్టీలు పాల్గొని ఘనమైన చరిత్రను సంపాదించుకుంటే స్వాంత్ర్యం పోరాటంలో ఎలాంటి పాత్ర లేని బిజెపి మత విభజన పేరిట మైనార్టీల చరిత్రను కాలరాయడానికి సిగ్గుండాలన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ చెప్పినటువంటి లౌకికవాదం లేకుండా చేయాలని, ఇతర మతాలు దేశంలో ఉండకూడదన్న బిజెపి ఆలోచనా విధానం జాతీయోధ్యమ స్ఫూర్తికి వ్యతిరేకంగా ఉందన్నారు. అందరికీ సమానహక్కులు ఉండాలని, సామాజిక, రాజకీయ, ఆర్థికాంశాలలో సమానత్వం, సౌభ్రాతృత్వం ఉండాలని భారత రాజ్యాంగం చెబుతున్నప్పటికీ బిజేపీ ఆలోచనా విధానం ఇందుకు విరుద్ధంగా ఉందన్నారు. దేశ స్వాతంత్ర్య ఫలాలు ఫలితాలను కాంగ్రెస్ ప్రజలకు అందించిందన్నారు. కాంగ్రెస్ అందించిన ఫలాలను బిజెపి ప్రజలకు దూరం చేయాలని చూస్తున్నదని మండిపడ్డారు. ఆజాదీకా గౌరవ్ యాత్రలో ఇవే అంశాలను ప్రజలకు చాటిచెప్పనున్నామని వెల్లడించారు.

**పంట నష్టపరిహారం వెంటనే చెల్లించాలి**

అకాల వర్షాలు, గోదావరి వరద ముంపుతో నష్టపోయిన పంటలకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం ఎకరానికి 15వేల చొప్పున చెల్లించాలని డిమాండ్ చేశారు. పంట పొలాలు నీట మునిగి నెలరోజులు కావస్తున్నా క్షేత్రస్థాయిలోకి అధికారులను ప్రభుత్వం పంపించకుండా జాప్యం చేయడంపై మండిపడ్డారు. అధికారులను పంట పొలాలకు పంపించి పంటనష్టం అంచనా వేయించాలని ప్రభుత్వానికి సూచించారు. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి ఎనిమిదేళ్లు అవుతున్న ప్రకృతి వైపరిత్యాల వల్ల నష్టపోయిన పంటలకు పరిహారం ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. పోడు రైతుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం సరైంది కాదన్నారు. పోడు సాగు చేస్తున్న రైతులను గుర్తించి వారికి వెంటనే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పట్టాలు ఇవ్వడం చేతకాకుంటే పోడు చేసే రైతుల జోలికి ప్రభుత్వం పోవద్దని హెచ్చరించారు. పోడు రైతులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, జిల్లా నాయకులు పుచ్చకాయల వీరభద్రం, దొబ్బల సౌజన్య, వైరా కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు బానోతు బాలాజీనాయక్, కాంగ్రెస్ మండల ఇన్‌ఛార్జి వడ్డే నారాయణరావు, ఎంపీటీసీలు వడ్డే రమాదేవి, బానోతు పద్మ, ఎ.కృష్ణార్జున్‌రావు, డి.నాగమణి, సర్పంచులు కృష్ణారావు, దానియేలు, కమటాల రేణుక, జిల్లా మహేష్, కాంగ్రెస్ నాయకులు కె.కిషోర్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

12-8-2022 శుక్రవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె ఆశ్లేష
పూర్ణిమ ఉ.7-19; పాడ్యమి తె.5-09
ధనిష్ట తె.3-44
వర్జ్యం ఉ.8-54 ల 10-24
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** చిరు వ్యాపారులకు బాగుంటుంది. ఆకస్మిక ప్రయాణం చేయాల్సి వస్తుంది.

**వృషభం:** విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఫలిస్తాయి. దేవాలయాలు సందర్శిస్తారు.

**మిథునం:** స్త్రీలకు శుభ యోగం. వృత్తి వ్యాపారస్తులకు బాగుంటుంది.

**కర్కాటకం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. భూ తగాదాలు తీరుతాయి.

**సింహం:** వ్యవసాయ భూమి కొనుగోలు చేస్తారు. శుభ వార్తలు వింటారు.

**కన్య:** శుభ కార్యాలకు హాజరవుతారు. క్రయ-విక్రయాలు లాభసాటిగా ఉంటాయి.

**తుల:** ప్రతికూలతలు ఉంటాయి. సంయమంతో ప్రవర్తించండి. చర్చలు ఫలిస్తాయి.

**వృశ్చికం:** ఆహార, ఆరోగ్య సలహాలు పాటించండి. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**ధనుస్సు:** బ్యాంకు రుణాలు మంజూరు. విలువైన వస్త్రాభరణాలు కొనుగోలు.

**మకరం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు లాభం.

**కుంభం:** వృద్ధాశ్రమాలకు చేయూతనిస్తారు. విద్యార్థులకు సానుకూలం.

**మీనం:** సాహితీ మిత్రులను కలుసుకుంటారు. నూతన వస్త్రాభరణాలు కొనుగోలు చేస్తారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# రాష్ట్రంలో తాజా కేసులు 612

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు11:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మళ్లీ భారీగా పెరుగుతున్నాయి. గురువారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 612 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,27,995 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 39,413మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,69,20,901 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,19,613మంది కోలుకోగా (98.99శాతం)బుధవారం 1061 మంది కోలుకున్నారు,మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 4271కు చేరింది. గురువారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 268 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

## రక్షాబంధన్ సందర్భంగా ప్రజలకు శుభాకంక్షలు తెలిపిన సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు11:** మానవ సంబంధాల్లోని పవిత్రమైన సహోదర భావాన్ని బలోపేతం చేసే రక్షా బంధన్(రాఖీల పండుగ) సందర్భంగా ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అన్నా తమ్ముండ్లు తమ అక్కా చెల్లెండ్లకు ఎల్ల వేళలా అండగా నిలబడుతారనే భరోసా భావన రాఖీ పండులో ఇమిడి ఉన్నదని సిఎం కెసిఆర్ అన్నారు. సోదరభావంతో ప్రేమానురాగాలతో ప్రతి సంవత్సరం శ్రావణ మాసం పౌర్ణమినాడు,రాఖీలు కట్టుకుంటూ జరుపుకునే రాఖీ పండుగ, భారతీయ సంస్కృతీ సంప్రదాయాల్లో అనాది నుంచి కొనసాగుతున్న గొప్ప ఆచారమని సిఎం పేర్కొన్నారు.

## రక్షా బంధన్ సందర్భంగా 12న హైకోర్టుకు సెలవు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు11:** రక్షాబంధన్ సందర్భంగా ఈనెల 12న హైకోర్టు తన కార్యకలాపాలకు సెలవును ప్రకటించింది. ఆ రోజు హైకోర్టుతో పాటు స్టేట్ జ్యుడీషియల్ అకాడమీ, స్టేట్ లీగల్ సర్వీస్ అథారిటీ, హైకోర్టు లీగల్ సర్వీస్ కమిటీ, హైకోర్టు మీడియేషన్ అండ్ ఆర్బిట్రేషన్ సెంటర్ సెలవు ఉండనుంది. 12న సెలవు తీసుకుని 29న (శనివారం) పనిదినంగా హైకోర్టు ప్రకటించింది.వాస్తవంగా 12నప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించలేదు. ఈ మేరకు ఆ రోజు సెలవు తీసుకుని 29నశనివారం విధులు నిర్వహించేందుకు హైకోర్టు సర్దుబాటు చేసింది.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:11/08/22

DAY - SINGAM SERIES Dr No:147
1st Prize Rs.100000/- 274651
2nd Prize Rs.7000/- 80306
3rd Prize Rs.3500/-
21301 28249 29439 33763 34560
45557 53587 76174 85004 90520
4th Prize Rs.200/-
2231 2551 2695 2944 6024 6385 7807
8515 8719 8734
5th Prize Rs.100/-
0046 2423 2989 3290 4323 6117 6421
6492 8408 8647
6th Prize Rs.50/-
0042 1403 2823 4303 5863 8258 9348
0174 1667 3037 4350 6099 8273 9377
0236 1716 3055 4534 6370 8316 9402
0316 1872 3215 4570 6862 8352 9658
0361 1949 3354 4576 6951 8367 9678
0489 2169 3397 4593 7106 8387 9824
0533 2229 3401 4618 7111 8449 9852
0638 2262 3439 4733 7156 8461 9910
0764 2404 3512 4762 7225 8785 9982
0821 2454 3637 5072 7449 8802 9993
0848 2482 3820 5074 7490 8815
0860 2504 3939 5077 7688 8913
0968 2530 3945 5306 7720 9049
1045 2593 4143 5328 7824 9199
1119 2694 4155 5466 8120 9252

DAY - KUIL SERIES Dr No:147
1st Prize Rs.100000/- 437963
2nd Prize Rs.7000/- 13238
3rd Prize Rs.3500/-
02187 06820 15440 15548 17045
59807 69657 69799 79206 80006
4th Prize Rs.200/-
1469 3295 3586 3717 4171 4867 6728
7397 7458 7744
5th Prize Rs.100/-
0089 1994 2502 4500 4609 4705 6529
6565 9218 9274
6th Prize Rs.50/-
0095 1557 3460 4928 6183 7957 9319
0144 1692 3491 5055 6243 8251 9407
0242 1696 3555 5153 6546 8257 9496
0372 1703 3639 5166 6555 8284 9511
0456 1788 3662 5218 6651 8337 9523
0468 1950 3697 5267 6689 8387 9649
0788 2189 3759 5290 6804 8417 9665
0816 2259 4036 5334 6816 8523 9705
0818 2396 4110 5336 6874 8567 9713
0898 2599 4314 5392 7162 8781 9904
0988 2712 4590 5423 7308 8803
1011 3196 4648 5638 7333 9126
1256 3311 4716 5737 7511 9150
1273 3414 4818 5791 7699 9207
1315 3435 4830 6151 7796 9275

ROSA DEER PLATINUM THURSDAY
DrawDate on:11/08/22

DAY - ROSA SERIES Dr No:147
1st Prize Rs.100000/- 998324
2nd Prize Rs.7000/- 30516
3rd Prize Rs.3500/-
00798 15615 20750 24552 25421
30233 47904 52782 93629 97124
4th Prize Rs.200/-
0088 0197 0831 2075 3721 4101 5597
6133 7195 9944
5th Prize Rs.100/-
1064 1746 2024 3203 4035 4366 4833
6223 9306 9548
6th Prize Rs.50/-
0042 1692 2774 4832 6064 7436 8688
0162 1741 2902 4868 6127 7541 8710
0180 1759 3259 4880 6388 7658 8947
0280 1924 3267 4930 6396 7735 8965
0326 1973 3487 4944 6526 7742 9121
0383 1981 3725 4963 6652 7785 9235
0385 1986 3843 5066 6743 7822 9702
0573 2125 3871 5162 6817 8020 9837
0893 2170 4049 5197 6838 8131 9856
1053 2210 4071 5335 6970 8289 9913
1145 2225 4103 5621 6987 8428
1243 2289 4265 5797 7032 8442
1300 2449 4291 5964 7199 8451
1380 2480 4328 5992 7249 8671
1534 2715 4474 5999 7402 8686

DAY - DEER SERIES Dr No:147
1st Prize Rs.100000/- 376748
2nd Prize Rs.7000/- 54866
3rd Prize Rs.3500/-
00944 06676 14666 20432 21092
46197 49109 50961 65780 83092
4th Prize Rs.200/-
0369 1059 1393 1557 2110 2160 4105
6355 8266 9385
5th Prize Rs.100/-
0453 1894 1926 4219 5129 7224 8057
8311 8603 8661
6th Prize Rs.50/-
0155 1973 3627 4536 5720 7508 9105
0216 2016 3762 4567 5801 7562 9245
0259 2123 3823 4616 5844 7589 9317
0278 2341 3922 4635 6061 7716 9375
0358 2467 3937 4745 6127 7818 9387
0398 2484 4010 4803 6235 7841 9433
0423 2494 4145 4986 6329 8141 9505
0628 2636 4241 5114 6538 8199 9508
0694 2694 4340 5115 6577 8223 9624
0789 2875 4345 5137 6590 8540 9641
0812 2886 4366 5178 6706 8624
1296 3148 4368 5274 6767 8663
1379 3527 4400 5301 6908 8751
1461 3551 4484 5321 7034 8779
1844 3583 4497 5610 7106 8976

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:11/08/22

DAY - THANGAM SERIES Dr No:147
1st Prize Rs.100000/- 125497
2nd Prize Rs.7000/- 17742
3rd Prize Rs.3500/-
03309 06426 18138 28419 46887
78378 80196 83167 85126 96809
4th Prize Rs.200/-
0173 2496 2735 2950 2990 3124 3188
5007 6473 9439
5th Prize Rs.100/-
1534 1998 2455 4890 5850 6241 8391
8739 9178 9443
6th Prize Rs.50/-
0016 1334 2701 3995 5208 6615 7840
0085 1358 2710 4231 5299 6741 8164
0215 1370 2734 4250 5453 6772 8207
0416 1511 2810 4363 5538 6853 8398
0586 1664 2865 4433 5564 7006 9001
0587 1744 2981 4462 5577 7081 9246
0686 1806 3058 4514 5582 7087 9579
0727 1848 3066 4681 5775 7149 9878
0764 1990 3093 4839 5825 7186 9945
0846 2044 3133 4850 5982 7313 9954
0876 2074 3198 4881 6180 7326
1007 2294 3203 4891 6223 7424
1062 2440 3384 4899 6266 7493
1293 2629 3398 5191 6377 7494
1312 2690 3442 5195 6487 7541

DAY - VAIRAM SERIES Dr No:6
1st Prize Rs.50000/- 647382
2nd Prize Rs.7000/- 75715
3rd Prize Rs.3500/-
00469 18704 24722 24837 59508
64022 77838 81690 82257 87346
4th Prize Rs.200/-
0133 0284 0708 2712 3769 3782 4202
4937 8014 9482
5th Prize Rs.100/-
1576 1672 1897 3801 3953 4099 4926
7234 8985 9247
6th Prize Rs.50/-
0342 2502 3687 4967 6722 8239 9084
0390 2589 3732 5050 6841 8311 9150
0536 2653 3745 5102 6940 8317 9315
0628 2866 3991 5149 6989 8410 9416
0747 3017 4047 5313 7172 8435 9428
0881 3024 4066 5364 7341 8441 9453
1491 3071 4209 5743 7369 8444 9506
1543 3156 4217 5880 7453 8449 9702
1648 3183 4267 6005 7930 8468 9778
1764 3218 4306 6177 7964 8634 9949
1809 3306 4426 6199 8107 8746
2152 3356 4436 6321 8116 8772
2248 3404 4652 6438 8179 8822
2333 3527 4654 6488 8202 8888
2485 3543 4792 6687 8208 8917

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:11/08/22

DAY - NALLANERAM SERIES Dr No:147
1st Prize Rs.50000/- 419924
2nd Prize Rs.7000/- 16955
3rd Prize Rs.3500/-
02916 06146 07007 09729 21984
37833 40337 43203 46031 68497
4th Prize Rs.200/-
0144 1603 2030 2449 2893 4081 4554
5020 6005 8949
5th Prize Rs.100/-
0114 0126 0721 1618 2478 5592 7926
8970 9310 9732
6th Prize Rs.50/-
0138 1452 2883 3984 5782 7331 8993
0255 1796 2938 4010 5857 7369 9051
0302 1802 2974 4090 5977 7502 9085
0315 1865 3026 4205 6140 7588 9182
0319 1920 3119 4206 6412 7780 9396
0363 1925 3134 4396 6477 7807 9417
0428 2138 3269 4614 6555 7899 9529
0590 2310 3393 4695 6622 7968 9647
0800 2441 3421 5165 6701 8023 9767
0839 2460 3495 5167 6702 8467 9921
0870 2588 3588 5204 6725 8468
1263 2604 3607 5308 6736 8523
1358 2660 3709 5366 6843 8605
1378 2688 3743 5396 7068 8655
1420 2758 3926 5402 7244 8657

DAY - MANI SERIES Dr No:6
1st Prize Rs.50000/- 531615
2nd Prize Rs.7000/- 75766
3rd Prize Rs.3500/-
14088 22105 31786 34221 49464
63844 70743 84776 90407 96802
4th Prize Rs.200/-
2567 2637 3294 4976 5276 5543 6701
7694 8020 9750
5th Prize Rs.100/-
0940 1836 2877 4313 4967 5227 6443
7789 9104 9298
6th Prize Rs.50/-
0171 1736 3219 4641 6404 8253 9228
0172 1860 3353 4662 6412 8399 9313
0184 1984 3356 4742 6524 8693 9320
0492 2135 3409 5040 6709 8771 9324
0577 2333 3567 5118 6890 8777 9371
0786 2430 3571 5136 6914 8843 9401
0818 2531 3639 5172 7018 8905 9414
0957 2577 3691 5184 7185 8923 9678
0997 2814 3904 5653 7322 8946 9919
1118 2819 4171 5704 7409 8952 9927
1336 2828 4207 5750 7423 8985
1424 2946 4230 5802 7437 9140
1490 2960 4448 5937 7486 9144
1507 3020 4508 6180 7562 9190
1693 3137 4638 6376 7913 9191

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:11/08/22

DAY - KUMARAN SERIES Dr No:147
1st Prize Rs.50000/- 829258
2nd Prize Rs.7000/- 24436
3rd Prize Rs.3500/-
14035 17085 23520 23564 44035
59742 66557 76778 95927 96326
4th Prize Rs.200/-
0577 0819 1097 2781 3993 4527 5400
6375 7818 8855
5th Prize Rs.100/-
0439 0974 1862 2695 3427 4876 6646
8340 9792 9878
6th Prize Rs.50/-
0139 1712 2930 4296 5787 7100 8682
0144 1796 3117 4564 6125 7119 8693
0182 1945 3289 4720 6330 7299 8822
0347 2108 3465 4883 6335 7624 8904
0387 2135 3562 4918 6345 7628 8932
0558 2290 3603 4932 6360 7662 9088
0736 2336 3701 4963 6456 7815 9277
1105 2380 3953 5023 6478 7954 9414
1143 2413 4002 5105 6485 7993 9846
1180 2475 4032 5161 6494 8235 9932
1291 2545 4057 5184 6659 8290
1309 2553 4184 5388 6712 8307
1472 2561 4205 5438 6748 8400
1661 2585 4254 5509 6929 8481
1676 2860 4293 5709 7045 8666

DAY - VISHNU SERIES Dr No:147
1st Prize Rs.50000/- 158874
2nd Prize Rs.7000/- 45256
3rd Prize Rs.3500/-
02067 12282 20578 40631 41161
44746 66737 69092 93469 94310
4th Prize Rs.200/-
0240 0449 0478 3147 3211 5036 5784
7494 7863 9337
5th Prize Rs.100/-
1751 2527 4367 6566 7250 7605 8005
8327 9646 9871
6th Prize Rs.50/-
0062 1705 2916 4170 6272 7704 9147
0116 1860 2929 4265 6339 7728 9213
0119 1867 3001 4481 6350 7870 9255
0316 1940 3041 4508 6467 7892 9328
0384 2047 3104 4641 6512 7916 9425
0419 2079 3176 4766 6654 8029 9447
0495 2081 3183 4816 6659 8051 9490
0543 2112 3227 4858 6778 8194 9845
0557 2314 3351 5396 6818 8235 9856
0721 2650 3389 5540 6874 8398 9892
0735 2662 3586 5581 6980 8473
1140 2735 3600 5630 7126 8507
1173 2770 3606 5905 7400 8637
1349 2836 3796 6040 7595 8659
1452 2867 4164 6203 7602 9084

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:11/08/22

SWARNALAXMI SERIES Dr No:147
1st Prize Rs.50000/- 583369
2nd Prize Rs.7000/- 72143
3rd Prize Rs.3500/-
15241 26714 37411 37847 48233
59545 61616 72829 83939 94603
4th Prize Rs.200/-
0307 0512 0838 1478 2017 3179 5281
5667 6258 9968
5th Prize Rs.100/-
2727 5150 5203 5223 5535 7975 8123
8404 8686 9351
6th Prize Rs.50/-
0125 1806 2974 4190 5096 6669 8282
0318 1822 2981 4203 5099 6677 8301
0453 1915 3002 4305 5104 6752 8475
0649 2071 3170 4317 5242 7101 9001
0789 2314 3199 4321 5491 7113 9246
0841 2379 3241 4392 5575 7217 9305
0934 2567 3300 4409 5712 7337 9469
1021 2642 3307 4423 5820 7638 9534
1083 2681 3395 4613 5922 7841 9692
1277 2693 3437 4779 6046 7902 9849
1293 2694 3440 4862 6095 7918
1386 2698 3540 4885 6098 7925
1428 2821 3676 5063 6192 8175
1437 2835 3857 5067 6330 8257
1679 2913 3954 5083 6435 8271

DAY - LION SERIES Dr No:6
1st Prize Rs.50000/- 647789
2nd Prize Rs.7000/- 93760
3rd Prize Rs.3500/-
14505 25432 36244 47502 58948
69261 69812 71803 82619 93391
4th Prize Rs.200/-
0534 0876 1168 2939 3005 4790 6964
7127 7613 8977
5th Prize Rs.100/-
1726 2841 4306 4855 6165 6585 8471
8879 8955 9831
6th Prize Rs.50/-
0125 1423 2749 4226 5795 7907 9135
0282 1491 2844 4539 5811 7951 9244
0311 1556 3108 4635 5812 8114 9263
0357 1651 3159 4850 6461 8244 9440
0368 1691 3169 4908 6558 8277 9625
0475 1698 3236 4957 6675 8443 9665
0594 1944 3288 5097 6741 8477 9738
0686 1973 3304 5283 6791 8568 9872
0723 2103 3491 5393 6845 8595 9900
0907 2249 3541 5418 6858 8599 9925
0931 2329 3553 5466 6966 8806
1053 2359 3666 5475 7170 8850
1082 2428 3859 5496 7182 9002
1110 2473 3908 5637 7280 9017
1175 2719 4015 5763 7578 9095

## ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి భద్రత పెంపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 11:** ఆర్మూర్ టిఆర్ఎస్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి భద్రత పెరిగింది. 4 ప్లస్ 4 సిబ్బందితో ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి ప్రభుత్వం భద్రత కల్పించింది. అలాగే జీవన్‌రెడ్డికి బుల్లెట్ ప్రూఫ్ వాశనం కేటాయించారు. ఇటీవల జీవన్‌రెడ్డిపై హత్యాప్రయత్నం జరగడంతో ప్రభుత్వం భద్రత పెంచింది.

## కాంగ్రెస్ పార్టీలో లోకసభ వారీగా ముగ్గురు నేతలకు బాధ్యతలు

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** ఎఐసిసి కార్యదర్శులు బోసురాజు, నదీమ్ జవీద్, రోహిత్ చౌదరిలకు లోకసభ వారీగా పని విభజన చేశారు. ఈ మేరకు రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మణికం ఠాగూర్ ఆదేశాలు ఇచ్చారు. బోసురాజుకు నల్గొండ, భువనగిరి, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, మెదక్, చెవెళ్లలో పాటు మహిళా కాంగ్రెస్, సేవాదల్, కిసాన్, ఆర్‌జిపిఆర్ఎస్ బాధ్యతలు అప్పగించగా, నదీమ్‌కు హైదరాబాద్, సికింద్రాబాద్, మల్కాజిగిరి, జహీరాబాద్, నిజామాబాద్, ఆదిలాబాద్‌తో పాటు యూత్ కాంగ్రెస్, మైనార్టీ, ఓబిసి, ఎస్సీ ఆదివాసీ విభాగాలు, రోహిత్ చౌదరికి కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, వరంగల్, మహబుబాబాద్‌తో పాటు ఎన్ఎస్‌యుఐ, జవహర్‌బాల మంచ్, సోషల్ మీడియా, లీగల్ సెల్, ఫిషర్‌మెన్ కాంగ్రెస్ బాధ్యతలు అప్పగించారు.

# ఆకట్టుకుంటున్న చారిత్రక భవనాలు, కార్యాలయాల వజ్రోత్సవ అలకంరణ





**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** భారత స్వాతంత్ర్య వజ్రోత్స వాలను పురస్కరించుకుని రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల భవనాలు, వాణిజ్య, వ్యాపార సంస్థలు, ప్రధాన కూడళ్లు విద్యుత్ దీపాల అలంకరణలో వెలిగిపోతున్నాయి. హైదరాబాద్ నగరంలోని చారిత్రక కట్టడాలు, ప్రధాన జంక్షన్లు, అన్ని ప్రభుత్వ కార్యాలయాలను వినూత్నంగా విద్యుత్ దీపాలతో అలంకరించారు. భారత స్వాతంత్ర్య వజ్రోత్స వాల సందర్భంగా హైదరాబాద్‌తో పాటు రాష్ట్రం మొత్తం పండగ వాతావరణం నెలకొనాలని ముఖ్యమంత్రి కెసిఆర్ పిలుపు మేరకు తమ తమ కార్యాలయాలు, వ్యాపార సంస్థలను స్వచ్ఛందంగా అలకంరించుకున్నారు. ప్రధానంగా హైదరాబాద్‌లోని చార్మినార్, మొజాంజాహీ మార్కెట్, కాచిగూడ, సికిందరాబాద్ రైల్వే స్టేషన్‌లు, దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి, అసెంబ్లీ, హైకోర్టు, బిఆర్‌కెఆర్‌భవనం, జిహెచ్‌ఎంసి కార్యాలయం, సిడిఎం కార్యాలయ భవనాలపై చేసిన విద్యుత్ దీపాలు అలంకరణలు ప్రజలను విశేషంగా అకట్టుకుంటున్నాయి. అదేవిధంగా నగరంలోని అనేక మాల్స్ వినూత్న రీతిలో అలంకరించారు. ఈ విద్యుత్ దీపాల అలంకరణ ఉన్న భవనాల విడియోలు సామాజిక మాధ్యమాలలో పెద్ద ఎత్తున షేర్‌చేస్తున్నారు. వీటితో పాటు, సుప్రసిద్ధ రామప్ప ఆలయం, వేయిస్తంబాల గుడి లాంటి అనేక దేవాలయాలను కూడా ఆకట్టుకునేలా అలంకరించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు, వ్యాపార, వాణిజ్య సంస్థలన్ని విధిగా విద్యుత్ దీపాలతో అలకరించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ అన్ని జిల్లాల కలెక్టర్‌లను ఆదేశించారు.

# అభ్యర్థి ఎంపికకు ఇంకా సమయం ఉంది

- అనుబంధ సంఘాల పాత్ర చాలా కీలకం
- ప్రతి ఒక్కరు క్షేత్రస్థాయిలో పనిచేయాలి
- మునుగోడు ఉపఎన్నికలపై కాంగ్రెస్ నేతల సమావేశం: పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నికలలో పార్టీ అనుబంధ సంఘాల పాత్ర చాలా కీలకం అని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. గురువారం గాంధీభవన్‌లో టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ అధ్యక్షతన మహేష్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన అనుబంధ సంఘాల చైర్మన్‌ల సమావేశం జరిగింది. రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మణికం ఠాగూర్, టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, ఏఐసిసి కార్యదర్శులు బోసురాజు, నదీమ్ జవీద్, రోహిత్ చౌదరి, వర్కింగ్ ప్రసిడెంట్ అజరుద్దీన్, ఏఐసిసి కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ మహేశ్వర్‌రెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్‌లు అంజన్‌కుమార్‌యాదవ్, సీనియర్ ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, నల్గొండ జిల్లాల డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, భువనగిరి డిసిసి అధ్యక్షులు కుంభం అనిల్, ఈరవత్రి అనిల్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మునుగోడు ఉప ఎన్నికకు సంబంధించి అనుసరించాల్సిన వ్యూహంపై నాయకులు చర్చించారు. పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికలలో అనుబంధ సంఘాల పాత్ర చాలా కీలకం అన్నారు. రాబోయే ఎన్నికలలో అనుబంధ సంఘాల చైర్మన్‌లు అత్యంత పట్టుదలతో మునుగోడు ఎన్నికలలో పనిచేయాలన్నారు. ఆర్‌జి పాల్ అంటే రాజగోపాల్, ఇక్కడ కెఏ పాల్ ఉండే ఇప్పుడు ఆర్‌జిపాల్ వచ్చాడన్నారు. మనం రాజగోపాల్‌ను ఆర్‌జిపాల్ అని మాత్రమే పిలవాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికలు చాలా కీలకం అన్నారు. మన పూర్తిస్థాయిలో కష్టపడి బిజెపి, టిఆర్ఎస్‌లకు బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి బయటకు వెళ్లిన వారికి బుద్ధి చెప్తాన్నారు. ప్రతి ఒక్కరు మునుగోడు ఎన్నికల్లో ఫీల్డ్‌లో పనిచేసి మన సత్తాచాటాలన్నారు.

కాగా మునుగోడు అభ్యర్థి విషయంలో కాంగ్రెస్ పార్టీ ఆచీతూచి వ్యవహరిస్తున్నట్లు కనిపిస్తున్నారు. ఆశావాహుల సంఖ్య పెరిగిపోతుండడంతో పార్టీ అభ్యర్థిని ఇప్పుడే ఖరారు చేసే పరిస్థితి కనిపించడం లేదు. అభ్యర్థుల ఎంపికకు సమయం పడుతుందని, పార్టీలోని నేతల అభిప్రాయాలు, సర్వే, పరిస్థితుల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక చేస్తామని అన్నారు.

## చీకోటి ప్రవీణ్ వినతిని వారంలో పరిశీలించాలి: హైకోర్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 11:** క్యాసినో కేసులో ప్రధాన నిందితుడు చికోటీ ప్రవీణ్ తనకు పోలీస్ భద్రత కల్పించాలంటూ వేసిన పిటీషన్‌పై హైకోర్టులో గురువారం విచారణ జరిగింది. విచారించిన హైకోర్టు.. చీకోటీ ప్రవీణ్ వినతిని వారంలో పరిశీలించాలని హైదరాబాద్ సీపీని ఆదేశించింది. తనకు,తన కుటుంబీకులు ప్రాణాలకు ముప్పు ఉందని ప్రవీణ్ పిటీషన్ వేశారు. ఈడీ దర్యాప్తు పూర్తయ్యే వరకు పోలీస్ భద్రత కావాలని కోరారు. ఈనెల 4న వినతిపత్రం ఇచ్చినప్పటికీ పోలీసులు సహకరించడం లేదని తెలిపారు.

## బ్రహ్మోత్సవాల్లో సామాన్య భక్తులకు ప్రాధాన్యత

### అన్ని ప్రివిలేజ్ దర్శనాలు రద్దు: టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల, ఆగస్టు 11ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న సెప్టెంబర్‌మాసంలో 27వతేదీ నుంచి మొదలుకానున్న శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్స వాల్లో సామాన్యభక్తులకు ప్రాధాన్యతకల్పిస్తున్నట్లు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఉద్ఘాటించారు. సర్వదర్శనాలకే పెద్దపీట వేస్తామని, అన్ని ప్రివిలేజ్ దర్శనాలు రద్దుచేశామని చెప్పారు. సెప్టెంబర్ 27నుంచి మొదలయ్యే సాలకట్ల బ్రహ్మోత్స వాల్లో 26న అంకురార్పణ, 27న ధ్వజారోహణం, సాయంత్రం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పట్టువస్త్రాలు సమర్పించడం జరుగుతుందన్నారు. తొలిరోజురాత్రి పెద్దశేషవాహనసేవ, అక్టోబర్ 1న గరుడసేవ, 2న స్వర్ణరథం, 4న రథోత్స వం, 5వతేదీ ఉదయం చక్రస్నానం ప్రధాన ఘట్టాలన్నారు. గురువారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం ముందు భక్తులతో కాసేపు ముచ్చటించారు. కరోనా కారణంగా రెండు సంవత్స రాల తరువాత తిరుమలేశుని బ్రహ్మోత్స వాలు భక్తుల మధ్య ఆలయ మాఢవీధుల్లో వాహనసేవలు నిర్వహించేందుకు ఏర్పాట్లుచేస్తున్నా మన్నారు.

సామాన్యభక్తులకు పెద్దపీట వేస్తూ సర్వదర్శనం మాత్రమే ఉంటుం దన్నారు. 300రూపాయలు ప్రత్యేక దర్శనాలు, ఇతర ప్రత్యేక దర్శనాలు, విఐపి బ్రేక్ దర్శనాలు అన్నీ రద్దుచేస్తున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్స వాల్లో వాహనసేవలు ఉదయం 8గంటలకు,రాత్రి 7గంటలకు మొదలవుతాయన్నారు. తిరుమలలో అఖండ హరినామసంకీర్తన తిరిగి ప్రారంభమైందన్నారు. తిరుపతిలోనూ గదుల బుకింగ్ చేసుకున్న భక్తులకు కంప్లయింట్ ట్రాకింగ్ సిస్టమ్ అమలుచేస్తున్నామన్నారు.నెల్లూరులోని ఏసి సుబ్బారెడ్డి స్టేడియంలో ఈనెల 16నుంచి 20వ తేదీ వరకు వెంకన్న వైభవోత్స వాలు జరగనున్నా యన్నారు. తిరుమలలో ఈనెల 19న గోకులాష్టమి, 20వతేదీ ఉట్లోత్స వం వేడుకగా నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, వసతి కల్పన డిప్యూటీ ఇఒ భాస్కర్, పిఆర్ఓ డాక్టర్ తలారి రవి, తదితరులు పాల్గొన్నారు.

## 'సాలు దొర-సెలవు దొర' ముద్రణకు కేంద్ర ఎన్నికల కమిషన్ నిరాకరణ

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావుకు వ్యతిరేకంగా 'సాలు దొర-సెలవు దొర' అంటూ పోస్టర్లు ముద్రించేందుకు ఎన్నికల కమిషన్ నిరా కరించింది. రాజకీయ పార్టీలకు చెందిన నేతలను కించపరిచేవిధంగా పోస్టర్లు, ఫొటోలు, రాతలు ఉండకూడదని ఖరాఖండీగా ఎన్నికల కమిషన్ తెలిపింది. 'సాలు దొర-సెలవు దొర' క్యాంపెయిన్‌కు ఎన్నికల కమిషన్ మీడియా సర్టిఫికేషన్ కమిటీ అనుమతి నిరా కరించింది. 'సాలు దొర-సెలవు దొర' ప్రకటనలపై నిషేధం విధించింది. ఈ ప్రకటనకు అనుమతి కోరుతూ మీడియా సర్టిఫికేషన్ కమిటీకి బిజెపి దరఖాస్తు చేస్తున్న చేసుకోగా నిరాకరించింది.

## కాంగ్రెస్ ఎంపి శశిథరూర్‌కు ఫ్రాన్స్ పురస్కారం

**ప్యారీస్, ఆగస్టు 11:** కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ ఫ్రాన్స్‌కు చెందిన అత్యున్నత పౌర పురస్కారంలో ద లెజియన్ ఆఫ్ ఆనర్'ను అందుకున్నారు. థరూర్ రచనలు, ప్రసంగాలకుగాను ఈ అవార్డు వరించింది. దీంతో ట్విట్టర్‌లో థరూర్‌కు ప్రశంసల వర్షం కురుస్తోంది. దీనిపై థరూర్ కూడా స్పందించారు. ధన్యవాదాలు. ఫ్రాన్స్‌తో మన సంబంధాలను గౌరవించే, సంస్కృతి, భాషా ప్రేమికుడిగా నేను ఈ గౌరవాన్ని పొందడం పట్ల సంతోషంగా ఉంది. ఈ అవార్డుకు నేను తగిన వ్యక్తిని అని గుర్తించిన వారికి నా కృతజ్ఞతలు మరియు అభినందనలు అని థరూర్ ట్వీట్ చేశారు. 2010లో థరూర్ స్పెయిన్ ప్రభుత్వం నుంచి ఇదే విధమైన గౌరవాన్ని అందుకున్నారు. తిరువనంతపురం లోక్ సభ స్థానానికి ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్నారు. రచనల్లో థరూర్‌కు మంచి నైపుణ్యం ఉంది. అరుదైన ఇంగ్లీష్ పదాలను కూడా ఆయన అప్పుడప్పుడు పరిచయం చేస్తుంటారు.



## పానీపూరి తిని వందమందికిపైగా అస్వస్థత

**కోల్‌కతా, ఆగస్టు 11:** పానీపూరి తిని సుమారు వందమందికిపైగా అస్వస్థతకు లోనయ్యారు. పశ్చిమబెంగాల్‌లోని హుగ్లీజిల్లాలో జరిగిన ఈ సంఘటనలో సుగంధ గ్రామపంచాయతీ పరిధిలోని డొగచియాలో ఓ వీధి బండిదగ్గర బుధవారం చాలామంది పానీ పూరి తిన్నారు. అలా పానీపూరి తిన్నవారిలో ఎక్కువమంది అస్వస్థతకు గురయి ఆసుపత్రుల్లోచేరారు. వందమందికిపైగా వాంతులు, విరోచనాలు, కడుపునొప్పితో ఇబ్బందిపడ్డారు. కొంతమంది పరిస్థితి విషమించడంతో ఆసుపత్రిలోచేరారు. స్థానిక ఆరోగ్యశాఖ సిబ్బంది అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని మందులు అందించారు. పానీపురి తిని అస్వస్థతకు గురైనావారిలో డొచియా బహిర్ రనగచా, మకల్టాలా గ్రామాలకు చెందినవారే ఉన్నారని అధికారులు వెల్లడించారు. గతంలోమధ్యప్రదేశ్‌లో కూడా ఇలాంటిసంఘటన జరిగింద.ఇ మండలా జిల్లాలోజరిగిన ఒక జాతరలో పానీపూరి తిని 97మంది పిల్లలు అస్వస్థతకు లోనయ్యారు.

జిల్లా కేంద్రానికి 38 కిలోమీటర్లుదూరంలో ఉండే సింగర్‌పూర్‌లో జరిగిన జాతరలో పానీపూరి తిన్నారు. ఆ షాపులో పానీపూరి తిన్న కొంతసేపటికే పిల్లలు వాంతులు, కడుపునొప్పితో బాధపడ్డారు. దాంతో వారిని వెంటనే జిల్లా ఆసుపత్రికి తరలించారు. వారికి వైద్యులు చికిత్సచేసారు. వారంతా ప్రాణాపాయంనుంచి బైటపడ్డారు.

# మెరుగైన రవాణా వ్యవస్థపై టిఎస్ఆర్టీసి అధ్యయనం

### ఇటీవలే ఢిల్లీ రవాణా స్థితిగతుల పరిశీలన

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** ప్రయాణికులకు మరింత మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించే దిశగా టీఎస్ ఆర్టీసి కసరత్తు చేస్తున్నది. సంతృప్తికరమైన సేవలతో పాటు సిబ్బంది, ఉద్యోగుల సంక్షేమ ప్రాధాన్యత అంశాలపై దృష్టి కేంద్రీకరించింది. సంస్థ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, ఎండి విసి సజ్జన్నార్ ఈ దిశగా కార్యాచరణను సిద్ధం చేస్తున్నారు. వీరిద్దరి ఆదేశాల మేరకు సంస్థ ఉన్నతాధికారులు వివిధ రాష్ట్రాలలోని రవాణా సంస్థల విధివిధానాలను అక్కడి రవాణా సౌకర్యాల స్థితిగతులపై పూర్తిగా అధ్యయనం చేసి వచ్చారు. ఈ విధానాలపై ప్రయాణికుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. అయినప్పటికీ సంస్థ మరిన్ని మెరగైన విధానాలను అవలంభించడానికి గల అవకాశాలను పరిశీలించే దిశగా దేశంలోని ఇతర రాష్ట్రాలలో ఎలాంటి చర్యలు తీసుకుంటు న్నారనే విషయంలో ప్రత్యేక కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా గత నెలలో సంస్థ సీఈవో డా.రవిందర్, కార్యదర్శి పివి మునిశేఖర్, ఈడిలు వినోద్, వెంకటేశ్వర్లు, యాదగిరి నేతృత్వంలో మొత్తం 5 అధికార బృంద సభ్యులుగా ఏర్పడి ఢిల్లీ, యూపి, మహారాష్ట్ర, గుజరాత్, కర్నాటక రాష్ట్రాలలో పర్యటించి అక్కడి రవాణా స్థితిగతులను పరిశీలించి ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు. అక్కడి రవాణా సంస్థల ఆర్థిక మెరుగుదల, రవాణా సామర్థ్యం, బస్సుల కొనుగోలు, బస్టేషన్ల నిర్వహణ, సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, ప్రయాణికులకు మెరుగైన రవాణా సదుపాయాల కల్పన, అద్దె బస్సుల నిర్వహణ వంటి వివిధ అంశాలపై అధికారులు క్షుణ్ణంగా అధ్యయ నం చేశారు. ఈ బృంద సభ్యులు శుక్రవా రం బస్‌భవన్‌లో సమావేశమై ఆయా రాష్ట్రాలలో ఎలాంటి పద్ధతులు విధానాలు అవలంభిస్తున్నారో తాము పరిశీలించిన విషయాలను విసితో పంచుకున్నారు. ఇందులో భాగంగా దేశ రాజధాని దిల్లీలో మెరుగైన రవాణా వ్యవస్థ ఉందనీ, ఆ విధానాన్ని తెలంగాణలో అమలు చేస్తే బాగుంటుందన్న అభిప్రాయాలు వ్యక్తమయినట్లు తెలిసింది.

## సూక్ష్మనందికి వెండి కవచం బహూకరణ



సూక్ష్మనందికి వెండి కవచాన్ని అందిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,ఆగస్టు 11 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరుని సేవలో నిత్యం నిమగ్నమై భక్తులకు కనువిందుచేస్తున్న సూక్ష్మనందికి చెన్నై వాసులు వెండి కవచాన్ని బహూకరించారు. గురువారం ఆలయ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులకు ఈ వెండి ఉరువులను అందించారు.

శ్రీకాళహస్తీశ్వరుని సేవలో నిత్యం తరిస్తున్న చెన్నై వాసులు శైలేంద్ర కుటుంబీకులు గర్భగుడి ఎదురుగా ఉన్న సూక్ష్మనంది ప్రాధాన్యతను ఇక్కడి ఆలయ అర్చకులతో తెలుసుకున్నారు. ప్రతినిత్యం సేవలందుకుంటూ భక్తులకు దర్శన మిస్తున్న సూక్ష్మనందికి సుమారు రూ. 3లక్షలు విలువ చేసే వెండి కవచాలను తయారు చేయించారు. వాటిని గురువారం ఆలయంలో స్వామి అమ్మవార్లను దర్శించుకున్న శైలేంద్ర కుటుంబ సభ్యులు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులుకు తమ మొక్కు గురించి అందిస్తున్న వెండి కవచాన్ని గురించి వివరించారు. ఆయన ఆలయ డెప్యూటి ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు మున్నారాయల్, జయశ్యాం రాయల్, పసలసుమతి, రమాప్రభ, సునీత, లక్ష్మయ్య ప్రత్యేకాహ్వానితులు పవన్‌కుమార్, కిషోర్‌లు హాజరు కాగా వెండి కవచాలను అందించారు.

వారికి ఆలయంలో స్వామి అమ్మవార్ల వద్ద ప్రత్యేక దర్శనాలు ఏర్పాటుచేసారు. గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులచే ప్రత్యేకాశీర్వచనాలు అందించి తీర్థ ప్రసాదాలు అందించారు.

### రైళ్లల్లో ఒంటరిగా ప్రయాణిస్తున్న మహిళల

# బంగారు గొలుసుల దొంగల ముఠా అరెస్ట్



పట్టుకున్న నిందితులతో పోలీస్ అధికారులు ఎ.నర్సయ్య, ఎ.శ్రీనివాస్, మనోజ్‌కుమార్, రవిబాబు, వీరబాబు తదితర సిబ్బంది

### 7 లక్షలు విలువచేసే 14 తులాల బంగారం స్వాధీనం

**హైదరాబాద్ (నాంపల్లి), ఆగస్టు 11, ప్రభాతవార్త :** రైల్వే సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సికిందరాబాద్ ఎ.శ్రీనివాస్ ఐఆర్‌పి/హైదరాబాద్ సూచనల మేరకు గురువారం ఉదయం 6గంటల సమయంలో లింగంపల్లి ఆర్‌పిఎఫ్ ఇన్స్‌పెక్టర్ మనోజ్‌కుమార్, ఆర్‌పిఎఫ్ ఇన్స్‌పెక్టర్ సిబిఐ ఎం.రవిబాబు, ఐపి ఎఫ్/హెడ్‌క్వార్టర్స్ ఆర్. వీరబాబు తమ సిబ్బం దితో కలిసి హాఫీజ్‌పేట రైల్వేస్టేషన్‌లో పెట్రోలింగ్ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పద రీతిలో తిరుగుతుండగా గమనించి వారి పట్టుకొని ప్రశ్నించారు. మొత్తం ముగ్గురున్న వారి వివరాలు : 1. శాంతినగర్ కాలనీ, వైరా టౌన్, ఖమ్మం జిల్లాకు చెందిన 20ఏళ్ల ఆటోడ్రైవర్/కూలీ పుజారి సతీష్ (తండ్రి ప్రకాష్); 2. ఎర్రగడ్డ హైదరాబాద్ నివాసి 25ఏళ్ల సుఖేందర్ (తండ్రి యాదగిరి), 3. పాపిరెడ్డి కాలనీ, చందానగర్ హైదరాబాద్ నివాసి 25ఏళ్ల మార్బుల్‌స్టోన్ వర్కర్ డి.రాజు అలియాస్ కత్తిశ్రీను (తండ్రి గోపి). వీరు ముగ్గురు గ్యాంగ్‌గా ఏర్పడి రైళ్లలో ప్రయాణిస్తున్న ఒంటరి మహిళలను లక్ష్యంగా చేసుకొని వారి మెడలోని బంగారు గొలుసులను లాక్కొని పారిపోయి ఆ బంగారాన్ని విక్రయించి అవసరాలను తీర్చుకొంటున్నారు. ఈ ముగ్గురిపై 8 బంగారు గొలుసుల చోరీ కేసులు నమోదై ఉన్నట్లు, అందులో హైదరాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో 5కేసులు, సైబరాబాద్ కమిషనరేట్‌లోని మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 3కేసులు ఉన్నాయి. రైల్వే సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సికిందరాబాద్ నేతృత్వంలో కొనసాగుతున్న దర్యాప్తులో భాగంగా అరెస్టు చేయబడ్డ ఇద్దరు నిందితులు పుజారి సతీష్, యాదగిరిల నుండి 7లక్షల రూపాయలు విలువచేసే 14 తులాల బంగారాన్ని స్వాధీనం చేసుకొని వారిపై ఉన్న 8 గొలుసు దొంగతనాలకు సంబంధించిన కేసుల గురించి విచారిస్తున్నారు.

ఈ దాడిలో చాకచక్యంగా పాల్గొని నిందితులను పట్టుకొన్న పోలీసు ఉన్నతాధికారులు ఎ.శ్రీనివాస్, మనోజ్‌కుమార్, రవిబాబు, వీరబాబులతోపాటు వారి సిబ్బంది కానిస్టేబుళ్లు నర్సింగ్ రాథోడ్, శ్రావణ్, రమేష్, ఇంతియాజ్‌లను సికిందరాబాద్ అర్బన్ డిఎస్ఆర్‌పి ఎ.నర్సయ్య ఎంతగానో అభినందించి వారికి రివార్డులు ప్రకటించారు.

## శ్రావణ పౌర్ణమిన వేడుకగా గరుడసేవ



**తిరుమల, ఆగస్టు 11ప్రభాతవార్త ప్రతినిధి:** పవిత్రమైన శ్రావణపౌర్ణమి ఘడియలో పున్నమి వెలుగుల్లో గురువారం రాత్రి శ్రీమలయప్పస్వామి గరుడ వాహనాన్ని అధిరోహించి భక్తులకు దర్శన మిచ్చారు. సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగించు కుని సహస్ర దీపాలంకరణసేవలో వయ్యారంగా పూజలందుకున్నారు.

అక్కడ నుంచి బయలుదేరి వాహనమండపం చేరుకున్నారు. వాహనమండపం వద్ద ఆలయ అర్చ కులు విశేషఅలంకారభూషితుడైన మలయప్పను కొలువుదీర్చి వేదమంత్రాల నడుమ కర్పూర హారతులిచ్చారు. అనంతరం భక్తుల గోవింద నామ స్మరణల మధ్య గరుడవాహనం మెల్లగా ఆలయం ముందునుంచి కదులుతూ మాఢవీధుల్లో ఊరేగారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, అర్చకులు, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు, ఆలయ ఏవిఎస్ఓ అల్లం సురేంద్ర, భక్తులు పాల్గొన్నారు.

వార్త

చెడును ఉపేక్షించడం అంటే,
మంచిని నిర్లక్ష్యం చేయడం అన్నమాట.

–టాల్‌స్టాయ్

# చిత్తశుద్ధిలేని చట్టాలెందుకు?

'ఒర్లి ఒర్లి వారుపోతారు వండుకతినివీరు పోతారు' అన్నట్లుగా బాలకార్మికవ్యవస్థ నిర్మూలనకు చట్టాలమీద చట్టాలు చేస్తున్నా, కఠిన శిక్షలుతప్పవని ప్రకటనలు, హెచ్చరికలు చేస్తున్నా అవేవీ ఆశించిన ఫలితాలు సాధించలేకపోతున్నాయి. వజ్రోత్సవ వేడుకలు దేశవ్యాప్తంగా ఎంతోఘనంగా జరుపుకుంటున్నా ఇప్పటికీ ఆటపాటలు, చదువు సంధ్యలతో ఆనందంగా గడపాల్సిన కోట్లాదిమంది బాలల జీవితాలు కళ్లముందు బుగ్గిపాలవుతున్నాయి. పాలకుల మాటలు నీటిమూటలు అవుతున్నాయి. పాతచట్టాలకు మరింత పదునుపెట్టి, పకడ్బందీగా సరికొత్త చట్టాన్ని తీసుకువచ్చామని నేతలు చెప్పుకుంటున్నా శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు ఏదో ఒకమార్గంలో ఈవ్యవస్థ కొనసాగుతూనే ఉన్నది. దీనికితోడు గత రెండు, మూడేళ్లుగా కరోనా రక్కసిసృష్టించిన బీభత్సంతో లక్షలాది మంది పాఠశాలలకు వెళ్లే బాల బాలికలు మళ్లీ ఈకూపంలోకి చేరుకున్నారు. ఏళ్లతరబడి మగ్గుతున్న బాలకార్మికులను ఆ కూపంనుంచి బయటకు తీసుకువచ్చినా వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమవుతున్నాయి. మరొకపక్క స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి అప్పటి ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ మొదలు నేటి ప్రధాని నరేంద్రమోడీ వరకు బాలలపట్ల అత్యంత ప్రేమానురాగాలు చూపేవారే. ఈ బాలలే రేపటి భావి భారత పౌరులని వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆశించినవారే. ఆ దిశలోఎన్నో కార్యక్రమాలు, మరెన్నో పథకాలు ప్రవేశపెట్టి ప్రోత్స హించినవారే. అంతెందుకు రాజ్యాంగంలోని 24వ అధికరణ బాల కార్మికుల వ్యవస్థను సమూలంగా వ్యతిరేకి స్తున్నది. పద్నాలుగు సంవత్సరాలలోపు వయసుగల బాలబాలికలను వ్యక్తులు కానీ, సంస్థలు కానీ పనిలో పెట్టుకోకూడదని నిర్దేశిస్తున్నది. రాజ్యాంగంలోని 39(ఇ) అధికరణ కూడా అదే విషయాన్ని స్పష్టంగా పేర్కొంటున్నది. లేత వయసులో ఉన్న పిల్లలను వారి వయసుకు మించిన పనిలో పెట్టుకోకూడదని, రాజ్యాంగ నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. తల్లిదండ్రులు కూడా తమ ఆర్థిక అవసరాల నిమిత్తం పిల్లలకు వయసుకు మించిన భారం అప్పగించకూడదని రాజ్యాంగ నిబంధనలు ఘోషిస్తున్నాయి. మరొకపక్క ప్రమాదాలకు అవకాశం ఉన్న పరిశ్రమలు, గనులువంటి ప్రదేశాల్లో బాలకార్మికులను నియమించరాదని మరో చట్టాన్ని కూడా తీసుకువచ్చారు. రాజ్యాంగం నిర్దేశాలు, చట్టాలు అంతస్పష్టంగా ఉన్నా అంతగా ఫలితాలు లేకపోవడంతో వ్యవస్థలో మార్పులు లేకపోగా మరింత పెరుగుతుండడంతో 1986లో పద మూడు వృత్తులకు సంబంధించి పదిహేడురకాల పనులు చిన్న పిల్లలతో చేయించకూడదని మరొక చట్టాన్ని తీసుకు వచ్చారు. ఈ చట్టానికి విరుద్ధంగా బాలకార్మికులను పనిలో నియమించ కున్నవారిని కఠినంగా శిక్షిస్తామని హెచ్చరికలు జారీ చేశారు. అయినా ఆశించిన ఫలితాలు చేకూరకపోవడంతో 1994లో ఆందోళన చెందిన ఆనాటి కేంద్రప్రభుత్వం పటిష్టమైన చర్యలకు నడుంకట్టింది. రెండువేల సంవత్సరం నాటికి బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించగలమని, అందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుం టున్నట్లు ప్రకటించారు. అవి కూడా కాగితాలకే పరిమిత మయ్యాయి. రోజురోజుకు పెరిగిపోతున్న బాలకార్మికుల సంఖ్యను, పరిస్థితిని చూసిఆందోళన చెందిన దేశ అత్యున్నత న్యాయస్థానం కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించింది. దీంతో కేంద్రప్రభుత్వం మళ్లీ సమీక్ష జరిపిఉన్న చట్టాలతో బాలకార్మిక నిషేధాన్ని పకడ్బందీగా అమలు చేయడం సాధ్యంకాదని భావించి 2006 అక్టోబరు పదోతేదీన మరో కొత్తచట్టాన్ని తీసుకువచ్చింది. దేశవ్యాప్తంగా ఇళ్లల్లో పనిచేస్తున్న లక్షలాదిమంది బాలకార్మికుల భవిష్యత్తుకు భరోసా కల్పించే చర్యలకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగానే ఇళ్లలోనూ, హోటళ్లలోనూ, రెస్టారెంట్లు, బార్‌లలో పనిచేసే బాలకార్మికులకు విముక్తి కలిగించడమే కాదు ప్రత్యామ్నాయం చూపాలని ఆశించారు. ఇందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని బాలలను పనిలో నియమించుకునే వారిపై క్రిమినల్ కేసులు పెట్టి జరిమానాతోపాటు జైలుశిక్ష కూడా విధించే విధంగా చర్యలు తీసుకోనున్నట్లు ప్రకటించారు. కానీ ఈ చట్టాన్ని అమలు చేయడానికి అవసరం మేరకు సిబ్బంది లేకపోవడంతో ఆశించిన ఫలితాలు చేకూరడం లేదు. అప్పట్లో ఇళ్లల్లో, హోటళ్లలో, రెస్టారెంట్లలో, ఇటుకబట్టీల వద్ద పనిచేస్తున్న కార్మికులను కొందరిని బయటకు తీసుకువచ్చారు. వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రకటించారు. కానీ ఆ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఆ బాలలకుకానీ, ఆ కుటుంబ సభ్యులకు కానీ సంతృప్తిని ఇవ్వలేకపోయాయి. తిరిగివారు అదేకూపంలోకి ఏదోఒక రూపంలో వెళ్లిపోయారు. పునరావాసం కోసం రికార్డుల్లో రెసిడెన్షియల్ బ్రిడ్జ్‌సెంటర్లు ఎంతో విజయవంతంగా పనిచేస్తున్నాయని చెప్పుకున్నా వాస్తవాలు అందుకు భిన్నంగా ఉన్నాయి. ప్రమాదాల్లో బాలకార్మికులు మరణిస్తున్న సంఘటనలు దేశవ్యాప్తంగా ఎన్నోచోటుచేసుకుంటున్నాయి. నేతలు ఇప్పటికైనా వాస్తవాలు గ్రహించాలి. చట్టాలుఎన్ని తెచ్చినా ఒరిగేప్రయోజనం ఉండదు. వాటిని త్రికరణశుద్ధిగా అమలుచేసే సిబ్బందే అవసరం. దీనికితోడు లేత వయసులో చదువుసంధ్యలతో, ఆటపాటలతో కళ్లముందు ఉండవలసిన పిల్లలను ఎక్కడోకనిపించని ప్రాంతాలకు పని కోసం పంపుతున్న ఆ తల్లిదండ్రులు ఎంతటి మానసిక సంక్షోభానికి గురవుతుంటారో ఒక్కసారిమనసు పెట్టిఆలోచించాలి. అందుకు కేవలం ఆ కుటుంబాన్ని పట్టిపీడిస్తున్న దారిద్ర్యమే ఏకైక కారణం. ఆకోణంలో ఆలోచిస్తే కొంతవరకైనా ఈసమస్యకు పరిష్కారం లభిస్తుంది. అంతేకానీ మూలాలను వదిలిచట్టాలు తెచ్చుకుంటూ ప్రకటనలు ఇచ్చుకోవడం అంటే మనల్నిమనం మోసం చేసుకోవడమే.

శారీరక సౌందర్యం ఎంత ఉన్నా,
హృదయ సౌందర్యం లేకపోతే
అదంతా వ్యర్థమే.



వివేకానందుడు

ఎన్నో కష్ట,నష్టాలు అనుభవించిన
తరువాత కాని మనిషికి వినయం,
వివేకం రాదు.



ఫ్రాంక్లిన్

## ప్రజావాక్కు



### సమాజంలో మార్పు అవసరం

ప్రభుత్వం సమాజంలో మార్పుల కోసం ఏమైనా కొత్త విధానాలు ఆచరణలోకి తెచ్చేముందు ప్రజలకు వాటిపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేని పక్షంలో ప్రజలు ఇబ్బందులకు గురికావాల్సి వస్తుంది. తిరుమలలో సంపూర్ణ ప్లాస్టిక్ నిషేధం కొరకు ప్రయాణికులను, భక్తులను అలిపిరి వద్దనిలిపి ప్లాస్టిక్ వస్తువులను పట్టుకునే సెన్సర్‌ద్వారా ప్రత్యేకంగాగుర్తించి ప్లాస్టిక్ వస్తువు అంటే అక్కడే వదిలేయమంటున్నారు. ప్రభుత్వం ప్లాస్టిక్ రహిత సమాజాన్ని కోరుకోవడం అభినందనీయమే కానీ నేడు గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన రాహిత్యం వలన ప్లాస్టిక్ రహిత వస్తువులు ఏమి ఉంటాయో వాటిని ఎలా గుర్తించాలో తెలియని పరిస్థితి చాలా మందికి ఉంది. తిరుమల వెంకన్న స్వామి దర్శనానికి వచ్చే సమయంలోఇలాంటివి ఆచరణలోకి తెస్తే భక్తులు ఆందోళనకు గురవుతారు. ఇలాంటి ఆంక్షలుతిరుమలలో పెట్టేముందురాష్ట్రమంతా పేపర్ వస్తువులపై ప్రజలకు అవగాహన కల్పించాలి.

–పద్మనాభుని మణిదీప్, ఊటుకూరు

### బస్‌స్టాండ్‌లు నిర్మించాలి

**నూతన** మండలం అయిన టేకుమట్ల మండల కేంద్రంలో బస్‌స్టాండ్ లేకపోవడం వలన బస్‌లు ప్రధాన రహదారి మీద గల సెంటర్ మీద ఆగుతున్నాయి. తద్వారా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. టేకుమట్ల మండలం నుండి కరీంనగర్ జిల్లా జమ్మికుంట హుజురాబాద్, కరీంనగర్‌కి పెద్దపల్లి జిల్లా మంథని, గోదావరి ఖని, రామగుండంప్రాంతాలకు ప్రజలరాకపోకలు సాగిస్తూ ఉంటారు. మండల కేంద్రంలోని రహదారి మీదనే చిరువ్యాపారాలు చేసే పండ్ల దుకాణం, కూరగాయల షాప్‌లు పెట్టుకుని విక్రయాలు సాగిస్తూ ఉంటారు. ప్రయాణీకుల ప్రజల ఇబ్బందులను గుర్తించి తక్షణమే బస్‌స్టాండ్‌ని నిర్మించాలి.

–కె.సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ప్రజలకు శాశ్వత ఉపాధి కల్పించాలి

**ప్రజలకు** కావాల్సింది ఉపాధి, నాణ్యమైన సరుకులు, మేలు రకం ఎరువులు, ఉన్నత ప్రమాణాలు కలిగిన విద్య, కనీస మౌలిక సౌకర్యాలు అంతే కానీ ఉచిత పథకాలు, తాయిలాలు కావు. యేటా వేల కోట్లు ఖర్చుపెడుతున్నా అర్హులైన వారికి అందుతున్న ప్రయోజనం చాలా తక్కువ. అట్టడుగు వర్గాల ప్రజలకు ఫలాలు అంది అభివృద్ధిచెందితే సంక్షేమ పథకాలు విజయవంతమైనట్లు ఆదిశగా ప్రభుత్వాలు కృషి చేయాలి.

–పి. బాలాజీరావు, హన్మకొండ

### పెరుగుతున్న పరువు హత్యలు

**ఇటీవల**కాలంలో దేశంలో ముఖ్యంగా ఉత్తర భారతంలో పరువుహత్యల పేరిట వందలాది యువతీయువకులను హతమారుస్తుండడంఆందోళనకర పరిణామం. వర్గం, కులం, రెండూ మానవ కల్పితాలు. పైగాభారత రాజ్యాంగంలో కులం, మతం, ప్రాంతం, జాతి, భాషలకు సంబంధించి బేధాభావం లేకుండా ఎవరు ఎవరినైనా వివాహం చేసుకునే అవకాశం ఉంది. రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ, రిజర్వేషన్లను అనుభవిస్తున్న వారే తమ పిల్లలు కులాంతర, మతాంతర వివాహాలు చేసుకుంటే సహించలేక పరువుహత్యలకు పాల్పడుతున్నారు. వర్గం, కులాధిపత్య సంకుచిత చట్రంలో బిగుసుకుపోయి తమ ఆలోచనలకు విరుద్ధంగా వివాహాలు చేసుకునే వారిపై పరువు హత్యలకు పాల్పడి వారి పసిజీవితాలను ఆదిలోనే తుంచి వేయడం ఎంత అమానుషం? ఈ పరువు హత్యలకు స్థానిక ప్రజా ప్రతినిధుల ప్రోత్సహం ఉంటోందని జరిగిన సంఘటనల ద్వారా తెలుస్తుంది.

–సి.ప్రతాప్, శ్రీకాకుళం

### రాజకీయ నాయకుల ద్వంద్వవైఖరి

మనదేశం ఆర్థికంగా ఎదుగుతున్నా సామాజికంగా మాత్రం దిగజారుతుంది. ఇక్కడ రాజకీయ నేతలు అధికారంలో వుంటే ఒకమాట, విపక్షంలో ఉంటే మరో మాట. అధికారంలోకి రావడం కోసం సాధ్యాసాధ్యాలు తెలుసుకోకుండా ప్రజల సొమ్మే కదా అని ఎన్నో హామీలు గుప్పిస్తారు. అధికారంలోకి రాగానే ఆ హామీలను నెరవేర్చాలని ఆయా వర్గాలవారు పట్టుబడ్తారు. ప్రభుత్వ నేతలు వారితో చర్చించి సామరస్యంగా పరిష్కరించుకునేలోపు అదనపు భారం గురించి పట్టించుకోకుండా విపక్షాలు కూడా ఆందోళనలకు బేషరతు మద్దతిస్తుంటే సమస్య జటిలమైపోతుంది. ప్రధాని మెడలో, ముఖ్యమంత్రి మెడలో వంచామని విపక్షాలు భావిస్తాయి గాని, ఆ డిమాండ్ల అదనపు భారం పడి వంగేది, కుంగేది మళ్లీ సామాన్య ప్రజానీకమే. కనుక వర్గ ప్రయోజనాలేగాక సామాజిక న్యాయం గురించి ఆలోచించాలి.

–సి.సాంబశివరావు, నరసరావుపేట

### శ్రీలంక సంక్షోభం గుణపాఠమే

ఎన్నికల్లో ఉచిత హామీలు, తలకు మించిన ఆర్థికభారం, దేశాన్ని తీవ్ర ఆర్థికసంక్షోభానికి కారణమైన ప్రధాని రాజపక్సే తన పతనానికి తానే కారణమయ్యాడు. ఇది మిగతా దేశాలకు ఒక గుణపాఠం కావాలి. అధికారమే పరమావధి కాకూడదు. పాలకులు ప్రజానురంజకంగా పాలన చేయాలి. ప్రజాభీష్టం నెరవేర్చాలి. లేకుంటే ప్రజాగ్రహానికి గురికాక తప్పదు.

–శేఖర్‌గౌడ్, పెద్దగుండవెల్లి

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# నయా సంక్షోభంలో విద్య!

**ప్రాథమిక విద్య నుండి విశ్వవిద్యాలయాల విద్య వరకు విద్యావ్యాపారాన్ని నకిలీల దందాను అరికట్టాలి. చాలా మంది విద్యావేత్తల కమిషన్ సూచనలను పరిగణనలోకి తీసుకొని రేపటి తరానికి నాణ్యమైన విద్యతోపాటు శాస్త్రీయ వైఖరులు పెంచాలి. ప్రగతిశీల విధానాలతో ప్రభుత్వాలు రాజ్యాంగంలో పొందుపరుచుకున్నట్లు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలను జాతీయం చేసి ప్రభుత్వాధీనంలో నిర్వహించాలి. పాలకులు అవగాహన, చైతన్యం కల్పిస్తూ ఒత్తిడి ఆందోళన వాతావరణాన్ని నివారించి రేపటి పౌరులకు మంచి భవిష్యత్తును అందించాలి. మరోవైపు కరోనా ముప్పు పొంచి ఉందనే నిపుణుల సూచనల మేరకు పాలకులు, సమాజం ఉమ్మడిగా ఎదుర్కోవాలి. కార్పొరేటీకరణకు కరోనా తోడైనవేళ నయా విద్యాసంక్షోభానికి చరమగీతం పాడాలి.**



మేకిరి దామోదర్

విద్యాలయాలంటే? గతంలో వెలకట్టలేని విలువలకు, విజ్ఞానానికి నిలయాలు. అవి ఇప్పుడు కట్టలేని (లక్షల కొద్ది) ఫీజులకు నిలయాలుగా మారినాయి. టెన్నో మేనేజర్లు, కార్పొరేట్ వ్యాపార వర్గాలు, ప్రముఖులు కొత్తగా అవతారమెత్తిన విద్యావేత్తల చేతుల్లో అంగడి సరుకైంది విద్య. ఈ వ్యాపారానికి పాలక వర్గాల, ప్రతిపక్షాల చేయూత దండిగా కొనసాగుతుంది. ఇలా విద్యారంగంలో కొనసాగుతున్న అవినీతి, కుంభకోణాలు, నకిలీ సర్టిఫికెట్ల దందా యధేచ్ఛగా కొనసాగడంతో ఉపాధ్యాయ వృత్తికి గౌరవం తరిగిపోతుంది. ధనమే దైవంగా భావించే వాళ్లమూలంగా పిల్లల్లో వినూత్నత, సృజనాత్మకత, సామాజిక స్పృహ, నైతిక విలువలు ఎలా ఆశించగలమని విద్యావేత్తలు ఆందోళన చెందుతున్నారు. నాణ్యమైన చదువు విద్యార్థి హక్కు దానిని నిర్బంధంగా ఉచితంగా అందించడం ప్రభుత్వాల బాధ్యతని రాజ్యాంగంలో పొందుపరుచుకున్నాం. కానీ అది రాజ్యాంగంలో రాజిల్లుతుంది. కాని క్షేత్రస్థాయి అమలులో నిరసిల్లుతుంది. వ్యాపార సరకుగా మారి విద్యావ్యవస్థకు ధనదాహం, పీడను అంటకట్టారు. ఇలాంటి వేళ ఎంత ధరైనా పెట్టి విద్యను, విద్యకు కొలమానమైన సర్టిఫికెట్లను, డిగ్రీలను, పట్టాలను ఇట్టే కొనాలనే స్థాయి మానసిక, ఆర్థిక, అవినీతి, దౌర్బల్యంలోకి సమాజం వెళ్లిపోయింది. నేడు ఇప్పటికిప్పుడే అన్ని జరిగిపోవాలనే స్థాయికి దిగజారిపోయారు. పిల్లవాడికి ఓనమాలు నేర్చుకునేదశలో పిహెచ్‌డిలు పూర్తి చేయాలనేలా ప్రైవేట్, కార్పొరేట్ వర్గాల విధానాల వలన సరిచేయలేనంత స్థాయికి దిగజారిపోతుంది. ఈ విపరీత ధోరణి అంతమంగా పాలకుల చేయూతతో వ్యాపార రంగంగా మార్చిన విద్యావ్యవస్థ మాఫియా నిర్వహణలో కొనసాగితే మానవ సంబంధాలు, విలువలు, సామాజికస్పృహలకు స్థానంలేని దుస్థితిలోకి సమాజం వెళ్లే ప్రమాదం ఉంది. మానవుడి అసలు తత్వం మానవత్వాన్ని వెలికి తీయాలి విద్య. అది సమర్థులైన గురువుల బోధనలోనే సాధ్యమవుతుంది. అలా యోగ్యులైన శిష్యులు నిష్టతో నేర్చుకోకపోతే, విద్యకు ప్రకాశం ఉండదు. విద్యార్థులు బోధనాకాలాన్ని, వర్తమానాన్ని అపురూపంగా, సంపూర్ణంగా సద్వినియోగం చేసుకోవాలి. అందుకే జీవితానికి విద్య, జీవితంలో విద్య, జీవితాంతం విద్య అనేలా కృషి చేస్తే పౌరులందరు పరిపూర్ణ వ్యక్తిత్వం కలిగిన సమాజాన్ని నిర్మించుకోగలం. ఆరోగ్యవంతమైన పౌరసమాజంలో ఆరోగ్యవంతమైన మనసును సృష్టించడమే విద్యగా వర్ణించారు పెద్దలు. అలా నవతరం రేపటి విద్యార్థుల్లో విలువలతో కూడిన సమగ్ర సంస్కరణలతో కూడిన విద్యను అందిస్తూ పరిపూర్ణ వ్యక్తిత్వ నిర్మాణానికి పూనుకోవాలి. విద్యావ్యవస్థలో చదువును కొంటే విలువలు హననమై, వ్యాపార ధోరణులు పెచ్చరిల్లిపోతాయి. ఇది ఎంతమాత్రం క్షేమం కాదు. కరోనా మహమ్మారి కారణంగా గడిచిన రెండేళ్లలో ప్రపంచం మొత్తం ఇంటిలోనే తగు జాగ్రత్తలు పాటిస్తూ కుటుంబ సభ్యులు, పిల్లలు ఉండడం వలన కేరింతలు కొడుతూ ఆరుబయట ఉల్లాసంగా తిరిగే పిల్లలకు ఇల్లే బందీఖానాగా మారింది. ఈ పరిణామాల క్రమంలో కుటుంబ సభ్యుల మధ్య కొందరిళ్లల్లో బంధాలు



బలపడగా, మరికొందరిళ్లల్లో పనిలేక, జీవితాలు గడవడం కష్టంగా మారి ఆర్థిక బాధల్లో స్పర్థలు తలెత్తాయి. ఈ ప్రభావం పిల్లలపై పడింది. నిత్యంపిల్లలు ఎలక్ట్రానిక్ పరికరాల, టీవీ, సెల్‌ఫోన్లు, ట్యాబ్‌లకు బానిసలుగా మారినారు. వీటి వాడకం మితిమీరిపోవడంతో పిల్లల్లో మానసిక సమస్యలు తలెత్తి ఆందోళన, ఒత్తిడి, కుంగుబాటు లాంటి మానసిక రుగ్మతల బారినపడ్డారు. ఎలక్ట్రానిక్ పరికరాలు లేకుండా తినలేని, కుదురుగా ఒకచోట కూర్చోలేని స్థితికి వెళ్లిపోయారు. ఆ తర్వాత కొంతకాలానికి కొన్ని జాగ్రత్తలు పాటిస్తూ విద్యారంగం వారు ఆన్‌లైన్ బోధనకు పూనుకోవడంతో ఆర్థిక స్తోమత లేని వారు సైతం సెల్‌కొని ఆన్‌లైన్ బోధనలు వినిపించాల్సి వచ్చింది. దానితో పిల్లల్లో ప్రత్యక్ష బోధనకు దూరమైన విద్యార్థులు ఇంటి వద్దనే టీవీ, సెల్, ట్యాబ్‌లకే పరిమితమై విద్యను నేర్చుకోవాల్సివచ్చింది కరోనా వల్ల. కానీ కొవిడ్‌కు ముందు పిల్లలు ఉదయం 7–8 గంటలకు ఇంట్లోంచి బడికి వెళ్తే సాయంత్రం 5.00 గంటలకు ఇంటికి వచ్చేవారు. ఆ తర్వాత కొద్దిసేపు ఆడుకోవడం, హోంవర్కు చేసుకోవడం, కొద్దిసేపు టీవీ చూడడం, చదవడం చేసి పడుకునేవారు. కుటుంబ ఘర్షణలు వారి దృష్టికి రాకపోయేవి. ఒకవైపు కుటుంబ ప్రభావం మరోవైపు ఎలక్ట్రానిక్ పరికరాల ప్రభావం తోడై చిన్నారులు మానసిక సమస్యలతో ఒత్తిడికి లోనవుతున్నారు. ఇప్పుడిప్పుడే కరోనా తగ్గి పాఠశాలలు తెరుచుకొని విద్యాసంవత్సరం ప్రారంభమైన వేళ విద్యార్థులు తరగతిలో కుదురుగా కూర్చుండలేకపోతున్నారు. అక్షరాలు దిద్దడం, తరగతుల్లో విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టలేకపోవడం లాంటి సమస్యల వలన ఇటు ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులు గత రెండు సంవత్సరాలుగా సామాజిక మాధ్యమాల్లోనే గడపగా, ప్రత్యక్ష బోధన లేకపోవడంతో పిల్లలకు కనీస సామర్థ్యాలు కూడా రాకపోవడంతో ఉపాధ్యాయులు ప్రాథమిక స్థాయి నుంచి బోధనలు చేయాల్సివస్తుంది. తల్లిదండ్రులు మా పిల్లలకు కనీస జ్ఞానం కూడా లేదని ఉపాధ్యాయులను ప్రశ్నిస్తున్నారు. ఇలా కరోనా తర్వాత విద్యావ్యవస్థ సరికొత్త సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ప్రభుత్వాలు, విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింటుందని పరీక్షలు, లేకుండానే పై తరగతులకు పంపించారు. దాని మూలంగా కథ మొదటికి వచ్చి తల్లిదండ్రుల్లో ఆందోళన వాతావరణం నెలకొంది. ఈ పరిస్థితి మనదేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతుంది. ప్రపంచంలోని చాలా దేశాలు ఈ పరిస్థితుల నుండి బయటపడడానికి విద్యాసంస్థల్లో సైకాలజిస్టులను ఏర్పరచి ముందుకు సాగుతున్నారు. మరికొన్ని చోట్ల సైకాలజీ విభాగాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రభుత్వాలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మానసిక నిపుణులుగా వ్యవహరిస్తూ, చిన్నారులకు బోధనలు చేయాలి. ఇప్పటికిప్పుడే రెండేళ్ల కాలంలో కోల్పోయిన నష్టాన్ని పూడ్చాలనే తొందరపాటు విద్యార్థులకు చేటు చేస్తుందని తల్లిదండ్రులు గమనించాలి. ప్రభుత్వాలు వెంటనే ప్రతి విద్యాసంస్థలో పిల్లల తల్లిదండ్రులు స్థానిక ప్రజాప్రతినిధులతో సమావేశాలు ఏర్పరచి, మానసిక నిపుణులతో కౌన్సిలింగ్ ఇప్పిస్తూ అవగాహన పెంచాలి. తల్లిదండ్రులకు మార్గనిర్దేశనం చేయాలి. అప్పుడు మాత్రమే కరోనా తర్వాత ఏర్పడిన సరికొత్త విద్యాసంస్థల్లోని సంక్షోభాన్ని నివారించగలం. ప్రాథమిక విద్య నుండి విశ్వవిద్యాలయాల విద్య వరకు విద్యావ్యాపారాన్ని నకిలీల దందాను అరికట్టాలి. చాలా మంది విద్యావేత్తల కమిషన్ సూచనలను పరిగణనలోకి తీసుకొని రేపటి తరానికి నాణ్యమైన విద్యతోపాటు శాస్త్రీయ వైఖరులు పెంచాలి. ప్రగతిశీల విధానాలతో ప్రభుత్వాలు రాజ్యాంగంలో పొందుపరుచుకున్నట్లు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలను జాతీయం చేసి ప్రభుత్వాధీనంలో నిర్వహించాలి. పాలకులు అవగాహన, చైతన్యం కల్పిస్తూ ఒత్తిడి ఆందోళన వాతావరణాన్ని నివారించి రేపటి పౌరులకు మంచి భవిష్యత్తును అందించాలి. మరోవైపు కరోనా ముప్పు పొంచి ఉందనే నిపుణుల సూచనల మేరకు పాలకులు, సమాజం ఉమ్మడిగా ఎదుర్కోవాలి. కార్పొరేటీకరణకు కరోనా తోడైనవేళ నయా విద్యాసంక్షోభానికి చరమగీతం పాడాలి. ●

# అశ్లీలతపై ఉక్కుపాదం మోపాలి

డాక్టర్ యం. సురేష్‌బాబు

కరోనా అన్ని అనర్థాలకు మూలంగా మారింది. గత రెండు సంవత్సరాలు ఆన్‌లైన్ క్లాసు ప్రాపకం ఎక్కువగా ఉంది. మధ్యతరగతి, ఉన్నత తరగతి పట్టణాల్లో ఉండే విద్యార్థులకు ఎక్కువగా ఆన్‌లైన్ బోధన జరిగింది. దాదాపు 80 శాతం పిల్లలు ట్యాబ్ ఓపెన్ చేసి వేరే పనుల్లో నిమగ్నమయ్యారు. పిల్లలు ఎక్కువగా అశ్లీల చిత్రాలు చూస్తున్నట్లు ఈ మధ్య కోయంబత్తూరుకు చెందిన స్వచ్ఛంద సంస్థ సర్వేలో తేలింది. ఇంటర్నెట్, స్మార్ట్‌ఫోన్ అందుబాటులోకి వచ్చాక ఫోర్న్ సైట్ల సంఖ్య కూడా విపరీతంగా పెరిగిపోయింది. వీటిని బ్లాక్ చేయాలని ఎప్పటి నుండో డిమాండ్ చేస్తున్న ప్రభుత్వాలు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నాయి. ప్రతిరోజూ కొన్ని వందల సంఖ్యలో లైంగిక వేధింపులు, మానభంగాలు, హత్యలు, అక్రమ సంబంధాలు, ఫేస్‌బుక్, వాట్సాప్, ప్రచార మాధ్యమాల ద్వారా పరిచయం అంతలోనే అమ్మాయిలను నిర్మూలించడం వంటి సంఘటనలు లేని రోజంటూ ఉండదు. సుప్రీంకోర్టు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినా ఫలితం మాత్రం శూన్యం. వ్యక్తిగత సమాచారాన్ని ఉద్దేశ్యపూర్వకంగా బహిరంగపరుస్తున్న అశ్లీల దృశ్యాలు, సమాచారాన్ని ఉంచుతున్న వెబ్‌సైట్‌లను నిలిపివేసినట్లు ప్రభుత్వం వెల్లడించినా మరోవైపు నుంచి పెగాసస్ పేరుతో వ్యక్తిగత సమాచారాన్ని తస్కరించడం చేస్తున్నది. ఇమెయిల్స్ హ్యాక్ చేస్తున్నది. ఛైల్డ్‌ఫోర్న్ గ్రాఫిక్ వెబ్‌సైట్లు భారత్ వెలుపలి వేననిగత సంవత్సరం కేంద్రం పేర్కొని 3000పైగా అశ్లీల వెబ్‌సైట్లను తొలగించింది. ప్రతిరోజు కొన్ని వందల సైట్లు వెలుగులోకి వస్తున్నాయి. సభ్యత గల సమాజంలో జీవించే హక్కు ప్రతి ఒక్కరిదీ. అసభ్యత అనేది వివిధ రకాల చట్టాలలో నేరం. సెక్షన్ 292, సెక్షన్ 294లోని భారతీయశిక్షాస్మృతి అశ్లీల పుస్తకాలు ప్రచురించడం, అసభ్యకరమైన పాటలు పాడడం, బహిరంగ ప్రదేశాలలో లేదా సమీపంలో అసభ్యకరమైన పనులు చేయడం నేరంగా పరిగణించబడుతుంది. భారత శిక్షాస్మృతిలోని సెక్షన్ 292 ప్రకారం ఒక పుస్తకం, కరపత్రం, కాగితం, రాయడం, డ్రాయింగ్, పేయింటింగ్, ప్రాతినిధ్య, బొమ్మ లేదా మరేదైనా వస్తువు అసభ్యకరంగా లేదా వివేకవంతమైన ఆసక్తికి, విజ్ఞప్తి చేస్తే అశ్లీలంగా పరిగణించబడుతుంది. లేదా దాని ప్రభావం వ్యక్తిని దిగజార్చేలా చేస్తుంది. సమాచార సాంకేతిక చట్టంలోని సెక్షన్ 67 ప్రకారం ఎలక్ట్రానిక్ రూపంలో అసభ్యకరమైన విషయాలు ప్రచురించిన లేదా ప్రసారం చేసే ఎవరైనా శిక్షించబడవచ్చు. ఇప్పుడు ప్రసార మాధ్యమాల్లో వెలికితనం, ద్వందార్థాలు, పంచ్ డైలాగులు, ప్రాస కోసం వాడే పదాలు, మహిళలను కించపరిచేదిగా ఉంటున్నాయి. సమకాలీన సమాజ ప్రమాణాల పరీక్ష సమాజంలో మారుతున్న విలువలను పరిగణనలోకి తీసుకుంటుంది. తల్లిదండ్రులు పిల్లలను ఎప్పుడూ గమనిస్తూ ఉండాలి. పిల్లల అలవాట్లు, ఆసక్తిపట్ల శ్రద్ధ వహించాలి. మంచి మానవ సంబంధాలు, మంచి అలవాట్లు ప్రోది చేసేదిగా ఇంటి వాతావరణం ఉండాలి. పిల్లలకు మంచి చెడు విచక్షణ, లక్ష్యసాధన సానుకూల దృక్పథం, శారీరక శ్రమ, మంచి ఆహార, ఆరోగ్య అలవాట్లకు ఇల్లే కేంద్రం కావాలి. ప్రభుత్వం తక్షణమే అశ్లీల సినిమాలు, జుగుప్సాకరమైన పోస్టర్, అశ్లీల సాహిత్యంపై తక్షణమే ఉక్కుపాదం మోపి వాటిని నిరోధించాలి. ●

# గృహ హింస నుండి మహిళలకు విముక్తి లేదా?



ఐ.ప్రసాదరావు

ఇటీవల ఇద్దరు మహిళలపై తమ భర్తలు చేసిన పాశవిక దాడులు చూసి, ప్రపంచం నిర్ఘాంతపోయింది. గృహహింస ఎంత ఘోరంగా ఉంటుందో ఈ సంఘటనలు పరిశీలిస్తే మానవత్వం ఉన్న అందరూ కన్నీరు పెట్టవలసిందే. నర్సు ఉద్యోగంలో చేరిందనే కారణం తో పశ్చిమబెంగాల్ బరద్వాన్ జిల్లాకు చెందిన 'రేణు కతూన్'ను తన భర్త కుడి చెయ్యి నరికేశాడు. ఇది మనదేశంలో సంఘటన అయితే మరొకటి రష్యాలో పీటర్స్‌బర్గ్‌లో జరిగినది ఏమిటంటే తనభర్త కోపంలో తన రెండు చేతులు నరికేశాడు అని తెలిపిన కృత్రిమ చేతులతో టి.వి యాంకర్‌గా పనిచేస్తున్న 'మార్గరెట్ గ్రెచెల్' ఉదంతం. ఎంత దారుణం. ఇంటిమేటెడ్ పార్టనర్ వయోలెన్స్‌కి పరాకాష్ఠ ఈ తాజా ఉదంతాలు. ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రకారం మహిళలపై హింస మానవ హక్కుల ఉల్లంఘనే. ఈ హింసల ద్వారా మహిళలు శారీరక మానసిక అనారోగ్యాలకు మూలం అని పేర్కొన్నారు. ఈ రెండు సంవత్సరాలుగా కొవిడ్ కాలంలో ప్రపంచవ్యాప్తంగా 852 మిలియన్ల మహిళలు అనగా ప్రతి ముగ్గురిలో ఒక్కరు తమ భర్తలచేతిలో హింసకు గురైనట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇక ప్రాంతాల వారీగా విశ్లేషణ చేస్తే పశ్చిమ పసిఫిక్ ప్రాంతంలో 20 శాతం, యూరప్‌లో 22 శాతం, అమెరికాలో 25శాతం, ఆఫ్రికాలో 33 శాతం, మన భారతదేశంలో 33శాతం నుంచి 41 శాతం మంది మహిళలు గృహహింస, లైంగిక వేధిపులకు గురైనట్లు సమాచారం. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం ఈ కొవిడ్ సమయంలోనే 243 మిలియన్ల మహిళలు (లేదా) బాలికలు లైంగిక దాడులకు గురైనారు. 2021 సర్వే ప్రకారం సుమారు 13 దేశాల్లో ప్రతీ నలుగురు మహిళల్లో ఒకరు తమ ఇంటి వద్ద సురక్షితంగా లేరు అని, ప్రతీ ఇద్దరిలో ఒకరు లైంగిక దాడులకు లోనైనట్లు తెలుస్తోంది. ఈ పరిస్థితి వివిధ దేశాల వారీగా పరిశీలన చేస్తే అమెరికాలో 8.1 శాతం, ఆస్ట్రేలియా అర్జెంటీనా, మెక్సికో, ఇండియా, ఇటలీ, స్వీడన్ వంటి దేశాల్లో సగటున 7.8శాతం కొనసాగుతోంది అని నివేదికల సారాంశం. 2013 డబ్ల్యుహెచ్ఓ నివేదిక ప్రకారం, 42 శాతం మహిళలు గృహహింస వలన గాయాల పాలవుతున్నారు. 1.5శాతం మంది సుఖవ్యాధులు బారినపడుతున్నారు. ఎక్కువగా గర్భస్రావాలు జరుగుతున్నాయి. 16 శాతం అబార్షన్ జరుగుతుంది. 41 శాతం ముందస్తు ప్రసవాలు జరుగుతున్నాయి. మరికొందరు మానసిక ఒత్తిడి, నిద్రలేమితో బాధపడుతున్నారు. మరికొందరు బాలికలు చెడు మార్గంలో ప్రయాణం చేస్తున్నారు అని తెలుస్తోంది. దీనికంతటికి కారణం గృహహింస. ముఖ్యంగా భర్త వారి కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులు అని తెలుస్తోంది. గ్లోబల్ బర్డెన్ ఆఫ్ డిసిజెస్ 2020 రిపోర్టు ప్రకారం గృహహింస వలన అనేక మంది మహిళలు అనారోగ్యాలకు గురవుతున్నారు అని తెలిపింది. 11 శాతం మంది డిప్రెషన్‌కు, 13.9 శాతం మంది మహిళలు హెచ్.ఐ.వి బారినపడుతున్నారు. మద్యం చెడు స్నేహితులు, మత్తు, ఒత్తిడులు, ధనదాహం, సామాజిక మాధ్యమాల ప్రభావం, అశ్లీల మెసేజ్లు, వెబ్ సైట్స్, జీవన విధానాలు ఇవి అన్నీ మహిళల పట్ల వివక్షత, దోపిడీ, హింసలకు ప్రధాన కారణం అవుతున్నాయి. పాశ్చాత్య దేశాల్లో అక్కడ అక్కడ మనదేశంలో కూడా మహిళల ప్రవర్తన కూడా వారిపై హింసకు కారణం అవుతుంది అని నివేదికలు చెబుతున్నాయి. అంతేకాకుండా 151 దేశాల్లో జరిపిన సర్వే



ప్రకారం వాస్తవంగా మహిళలపై జరిగే అనేక అఘాయిత్యాలు, దోపిడీలు బయటకు రావడం లేదు. అందుచేతనే నిర్దిష్టమైన సమాచారం, లోతైన వివరాలు తెలియడం లేదు. సగటున ప్రపంచ వ్యాప్తంగా మహిళా తన జీవిత కాలంలో 4.1 సంవత్సరం గృహహింస బారినపడుతుంది. ఇక ప్రాంతాల వారీగా విశ్లేషణ చేస్తే ఆఫ్రికాలో ఆరు సంవత్సరాలు, ఆసియా 4.3 సంవత్సరాలు, ఓషియానియా 2.6 సంవత్సరాలు, అమెరికా, యూరప్ ప్రాంతాల్లో 1.7 సంవత్సరాలు, మనదేశంలో 6.2 సంవత్సరాలు పాటు మహిళలు తమ జీవిత కాలంలో గృహహింస ఎదుర్కొంటున్నారు. 2021 డబ్ల్యుహెచ్ఓ నివేదిక ప్రకారం 34 నుంచి 79 శాతం మహిళలు తమ భర్తల నోటి దురుసుకు బలైపోతున్నారు. మరికొందరు చేతి దెబ్బలు తింటున్నారు. ఇక ఇటువంటి వివరాలు మన భారతదేశంలో ఊహకు అందడం లేదు. సరైన గణాంకాలు, సర్వే సంస్థలు, పరిశీలన బృందాలు, తనిఖీ అధికారులు లేకపోవడం ప్రధాన కారణం. సామాజిక అంశాలు, పితృస్వామిక కుటుంబ ఆధిపత్యం ఇంకా చాలా కుటుంబాల్లో కొనసాగుతోంది. ఇతర యూరోపియన్ దేశాల్లో కూడా మహిళలు వేదనలకు, వేధింపులకు అతీతంగా లేరు. ఇటువంటి ప్రాంతాల్లో వారి అలవాట్లు కూడా వారిపై హింసకు కారణం అవుతుంది. ఇక మనదేశంలో ఇటీవల విడుదలైన నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే నివేదిక ప్రకారం 30 శాతం మహిళలు ఆరోగ్యంగా, తృప్తికరమైన జీవితం గడుపుట లేదు అని తెలిపింది. అనారోగ్యం, తీవ్రమైన శారీరక మానసిక ఒత్తిడితో జీవితం గడుపుతున్నారు. నిర్భయ, ఉన్నావ్, హత్రీస్ వంటి ఘటనలు మనదేశంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు పరాకాష్ఠ. 2019 యన్.సి.ఆర్‌బి నివేదిక ప్రకారం మనదేశంలో 4,05,861 కేసులు నమోదయ్యాయి. భర్త కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులు ఆయా మహిళలపై చేసిన అఘాయిత్యాలు, గృహ హింస, దాడులు సంబంధించినవే. ఒక్కమాటలో చెప్పాలంటే ట్రిపుల్ ట్రాజెడీ అనగా సమాజంలో సరైన గుర్తింపు గౌరవం లేకపోవడం. మానసిక ఒత్తిడి, విడాకుల పర్వాలు. ఈ విధంగా ప్రస్తుతం కూడా మనదేశంలో స్త్రీల పరిస్థితి. రాజకీయభాగస్వామ్యం ప్రజాప్రతినిధులుగా ఉండే అవకాశం తక్కువగా ఉంటుంది. నేటికీ పార్లమెంట్‌లో మహిళా బిల్లు ఆమోదం పొందకపోవడం తాజా ఉదాహరణ. మనదేశంలో నేటికీ అనేక కుటుంబాల్లో మహిళలు శారీరకమానసిక ఒత్తిడికి గురికావడం జరుగుతుంది. వరకట్న వేధింపులు, సామాజిక మాధ్యమాల్లో చులకన భావం, అశ్లీలంతో వికృత పోకడలు, ర్యాగింగ్, వివక్షత కొనసాగుతూనే ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో మన దేశానికి స్వాతంత్య్రంవచ్చిన తరువాత అమలులోనికి వచ్చిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంప్రకారం మహిళలకు ఓటు హక్కు కల్పించారు. మహిళా రక్షణకోసం అనేకచట్టాలు, నియమ నిబంధనలు రూపొందించారు. ఇటీవల కాలంలో 1992లోజాతీయమహిళా కమిషన్ ఏర్పాటు, స్థానిక సంస్థల్లో మహిళ లకు రిజర్వేషన్లు 73వ రాజ్యాంగ సవరణ ద్వారా, 1991–2000 మధ్యకాలంలో బాలికలు అభివృద్ధికోసం జాతీయ ప్రణాళికా, మహిళా సాధికారత కోసం జాతీయ ప్రణాళిక 2001లో 2010లో మహిళా సాధికారత మిషన్ ఏర్పాటు, వీరి సమస్యలు పరిష్కా రానికి ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు ఏర్పాటు, 2013 దిశా చట్టం, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో షీటీం, మహిళా పోలీసు స్టేషన్లు, దిశాయాప్, మహిళా కమిషన్ వంటివి ఏర్పాటు చేశారు. మహిళలు తమ సమస్యల్ని ధైర్యంగా ఎదుర్కోవాలి. పోలీసుల సాయంతో, చట్టాల ఆధారంగా తమకు జరిగిన అన్యాయంపై న్యాయపోరాటంచేయాలి. అన్నింటికంటే ముఖ్యంగా బాలికలు, మహిళలు చదువుకోవాలి. సమాజాన్ని అర్థం చేసుకోవాలి. తమహక్కులు గుర్తించాలి. ప్రభుత్వాలు అందచేస్తున్న, అమలు చేస్తున్న పథకాలు అవగాహనచేసుకోవాలి. స్వయంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకుని, మహిళా సాధికారత సాధించడం ద్వారామహిళలు ఈ ధరణిలో దేదీప్యమానంగా వెలుగొందుతారు అని తెలుపుటలో అతిశయోక్తిలేదు. ●

# బూస్టర్‌డోసుగా 'కోర్బివాక్స్'

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** కొవిడ్ వ్యాక్సిన్ కోర్బివాక్స్‌ను బూస్టర్‌డోస్‌గా ఈనెల 12వ తేదీనుంచి దేశవ్యాప్తంగా అందుబాటులోకి వస్తుందని ఇకేంద్ర ప్రకటించింది. కొవిన్ యాప్‌లో ప్రజలకోసం ముందుగానే బుక్‌చేసు కోవచుచ. ప్రైవేటు వ్యాక్సినేషన్‌కేంద్రాల్లోకూడా 12వ తేదీనుంచి లభిస్తుంది. ఒక్కొక్క డోసవుకు రూ.250 రూపాయలుగా నిర్ణయించింది. ఇక వ్యక్తిగతంగా కొనుగోలుచేసుకునేవారికి ఒక్కొక్క డోసుకు రూ. 400గా తయారీ సంస్థ బయొలాజికల్ ఇ ప్రకటించింది. కొవిడ్ వ్యాక్సిన్‌కు కేంద్ర ఆరోగ్యశాఖ బూస్టర్ డోస్‌గా అనుమతించిందని, 18 ఏళ్లకుపైబడినవారికి ఈ వ్యాక్సిన్ బూస్టర్‌డోసుగా ఇవ్వవచ్చని తెలిపింది. రెండోడోసు వేసుకున్న ఆరునెలల తర్వాత ఈ డోసు ఇవ్వవచ్చున్నారు. అలాగే రెండుడోసుల్లో కోవాక్సిన్, కోవిషీల్డ్ ఏది తీసుకున్నా బూస్టర్‌డోస్‌గా కోర్బివ్యాక్స్ తీసుకోవచ్చని తెలిపారు. ఇదే వ్యాక్సిన్‌ను గతంలో హెపటైటిస్ బికి కూడా వినియోగించేవారు. ఇతర ప్రోటీన్‌లతోకలిపిన సాంప్రదాయ పద్ధతిలోప్రోటీన్ ఆధారిత టెక్నాలజీలో ఈ వ్యాక్సిన్‌ను అభివృద్ధిచేసినట్లు కంపెనీ ప్రకటించింది. కొవిడ్ వైరస్‌తోపాటు ఒమిక్రాన్‌వంటి శక్తివంతమైన వైరస్‌లను కూడా కట్టడిచేస్తుందని చెపుతోంది. రోగనిరోధకశక్తిని పెంపొందించడంతోపాటు దుష్ప్రలితాలు అతి తక్కువగామాత్రమే ఉంటా యని తెలిపింది. వ్యాక్సిన్‌పై ప్రభుత్వం నియమించిన టెక్నికల్ సలహా కమిటీ ఎన్‌ట్యాగీ కూడా కోర్బివాక్స్‌ను బూస్టర్‌డోసుగా ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. గత ఏడాది డిసెంబరునుంచి ఈ ఏడాది ఏప్రిల్ వరకూ కోర్బి వాక్స్‌ను అత్య వసర వినియోగానికి మొదటి రెండు డోసుల వ్యాక్సినేషన్‌లో వయోజనులకు, ఐదేళ్లకుపైబడిన చిన్నారులకు ఇచ్చేందుకు కేంద్రం అనుమతించింది.



## ప్రధాని మోడీ నివాసంలో రక్షాబంధన్ వేడుకలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** ప్రధాని నరేంద్రమోడీ బుధవారం ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో రక్షా బంధన్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని సిబ్బంది కుమార్తెలు ఆయన చేతికి రాఖీ కట్టారు. ప్రధాని ఇంటివద్ద జరిగినీ రక్షాబంధన్ వేడుకల్లో స్వీపర్లు, ప్యూన్లు, తోటమాలి, డ్రైవర్లు, ప్రధాని కార్యాలయంలో పనిచేస్తున్న ఇతరుల కుమార్తెలు ఉన్నారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 16,299, మృతులు 53

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,42,06,996

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్‌ఆగస్టు11:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 19,431 కేసులు నమోదయ్యాయి. 53 మంది మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,42,06,996కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,35,55,041మంది కోలుకోగా 1,25,076మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,26,879కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.53 శాతంగా ఉంది.
దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 80,64,366కి చేరగా,79,04,320మంది వరకు కోలుకున్నారు.1,48,157మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 67,32,976కి చేరింది.అందులో 66,52,519మంది కోలుకున్నారు.70,592మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,24,394కి చేరింది.అందులో 39,73,873మంది కోలుకున్నారు.40,170మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,55,538కి చేరింది.అందులో 35,08,919మంది కోలుకున్నారు.38,033మంది మరణించారు.

## దయచేసి మాస్కులు పెట్టుకోండి..

### సిజెఐ జస్టిస్ ఎన్.వి.రమణ



**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** సుప్రీంకోర్టులో పలువురు జడ్జిలు, సిబ్బంది కరోనా బారినపడుతున్న నేపథ్యంలో సిజెఐ జస్టిస్ ఎన్.వి.రమణ కీలక విజప్తి చేశారు. కోర్టు రూమ్‌లలో న్యాయవాదులంతా మాస్కులు ధరించాలని సూచించారు. గురువారం కోర్టు ప్రొసీడింగ్స్ ప్రారంభించడానికి ముందు సిజెఐ మాట్లాడుతూ, దయచేసి మాస్కులు పెట్టుకోండి. మన సిబ్బందితో పాటు జడ్జిలూ కరోనా బారినపడుతున్నారు. అందువల్ల కోర్టు రూమ్‌లలో ప్రతిఒక్కరూ మాస్కులు ధరించండి అని కోరారు. దీనిపై స్పందించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా నాకు నెగెటివ్ వచ్చింది. సీనియర్ అడ్డకేజ్ ఎఎం సింఘ్వీకి కొవిడ్ పాజిటివ్ అని తెలపగా, ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్లు సిజెఐ జస్టిస్ ఎన్.వి.రమణ అన్నారు. మరోవైపు ఎన్నికల్లో రాజకీయ పార్టీలు ఇచ్చే ఉచిత హామీల అంశంపై విచారణ సమయంలో సిజెఐ న్యాయవాదులంతా మాస్కులు ధరించాలని విజ్ఞప్తి చేశారు.
ఉచిత హామీలపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలంటూ న్యాయవాది అశ్వనీ ఉపాధ్యాయ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ, జస్టిస్ కృష్ణ మురారి నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా పలు కీలక వ్యాఖ్యలు చేసింది. ఉచిత హామీలు నెలవేర్చలేకపోతే పార్టీల గుర్తింపు రద్దు తగదని, అలా చేయాలనడం ప్రజాస్వామ్య వ్యతిరేకం అవుతుందని పేర్కొంది.

# టిఎంసి బీర్భుమ్‌జిల్లా అధ్యక్షుడు అరెస్టు

## 10 రోజుల పాటు సిబిఐ కస్టడీకి అనుమతి

**కోల్‌కత్తా, ఆగస్టు 11:** తృణమూల్‌కాంగ్రెస్ నాయకుడుఅనుబ్రతా మోండల్‌ను సిబిఐ అధికారులు పశువుల స్మగ్లింగ్‌కు సంబంధించిన కేసులో అరెస్టుచేసారు. సిబిఐ బృందం అనుబ్రత మోండల్ నివాసం బీర్‌భుమ్‌జిల్లా చీఫ్ ఇంటికి వచ్చి ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. సిఆర్‌పిఎఫ్ సిబ్బందిని కూడా వెంట తీసుకువచ్చిన సిబిఐ అధికారులు ఆయన్ను అరెస్టుచేసారు. మోండల్‌తరపున న్యాయవాదులు సిబిఐ అధికారులు ప్రశ్నించేందుకు కనీసం రెండు వారాలపాటు వ్యవధి కావాలని కోరినా సిబిఐ అంగీకరించలేదు. పశువుల స్మగ్లింగ్‌కేసులో పదిసార్లు ఇప్పటికే సమన్లు ఉల్లంఘించారని, మరికొంత సమయం కోరుతున్నారని సిబిఐ కేంద్ర కార్యాలయానికి నివేదిక పంపించింది. దర్యాప్తు అధికారులు గురువారం మోండల్ ఇంటికి వచ్చీరావడంతోనే ముందు ఇంటిని చుట్టుముట్టారు. ఆ తర్వాత లోపలికి వెళ్లినట్లు టిఎంసి నాయకులు చెప్పారు. అంతేకాకుండా టిఎంసి జిల్లా చీఫ్‌గా బీర్‌భుమ్‌జిల్లాలో మంచి శక్తివంతమైన నేత అని తెలియడంతో సిబిఐ మరిన్ని జాగ్రత్తలుతీసుకుంది.



మోండల్ ఇంటి తలుపులన్నీ లోపలినుంచి గడయిపెట్టి ఉన్నాయి. అయినా కూడా సిబిఐ అధికారులు ఛేదించి ఆయన్ను అరెస్టుచేసారు. అను భ్రతను కోల్‌కత్తాకు తరలించారు. అంతకుముందు మోండల్‌కు వి శ్రాంతి కావాలని వైద్యులు సూచిం చారు. ఫిస్టులా శస్త్రచికిత్స కోసం సిద్ధం చేసుకుంటున్న మోండల్‌ను సిబిఐ అధికారులు అరెస్టుచేసారని కుటుంబ సభ్యులు ఆరోపించారు. ప్రభుత్వపరిధిలోని ఎస్ఎస్‌కెఎం ఆసుపత్రి అధికారులుమాత్రం ఆయన్ను ఆసుపత్రిలో చేర్పించాల్సిన అవసరం లేదని తేల్చిచెప్పారు. సిబిఐ పశువుల స్మగ్లింగ్‌కేసులో నాలుగు ఛార్జిషీట్లు దాఖలుచేసింది. 11 మందిన ఇనిందితులుగా చేర్చింది. మోడల్ బాడీగార్డు సైగల్ హుస్సేన్‌ను కూడా అరెస్టుచేసారు. టిఎంసి నేత బాడీగార్డు ఈ కేసులో కీలకంగా ఉన్నారని, పశులు స్మగ్లర్లనుంచి సొమ్ములు తీసుకువచ్చి ఇచ్చేవారని సిబిఐ ఛార్జిషీట్‌లోనమోదుచేసింది. అంతేకాకుండా హుస్సేన్‌కు కోట్లాదిరూపాయల విలువైన ఆస్తులు న్నాయని చెప్పింది. తృణమూల్ మాజీ మంత్రి పార్థాఛటర్జీ అరెస్టుతర్వాత మరో కీలకమైన నేతను సిబిఐ అరెస్టులుచేసింది. పార్థాఛటర్జీ, ఆయన అనుయాయి అర్పితా ముఖర్జీని ఎస్ఎస్‌సి కుంభ కోణంలో అరెస్టుచేసింది. అంతేకాకుండా ముఖర్జీ ఇంటిలో 50కోట్ల విలువైన నగదును కూడా స్వాధీనంచేసుకున్నారు.కాగా అరెస్టుచేసిన మోండల్‌ను సిబిఐ అధికారులు అసన్‌సోల్ ప్రత్యేక కోర్టులో హాజరుపరిచారు. అంతేకాకుండా పదిరోజులపాటు సిబిఐ కస్టడీకి న్యాయమూర్తి అనుమతించారు. 2020లో పశువుల స్మగ్లింగ్ కేసుకు సంబంధించి మోండల్‌ను అరెస్టుచేసారు.

## ఠాకూర్ ప్రభుత్వంపై వీగిపోయిన అవిశ్వాసం




**సిమ్లా, ఆగస్టు 11:** హిమాచల్‌ప్రదేశ్‌లోని జైరామ్‌ఠాకూర్‌ప్రభుత్వంపై సిపిఐఎం ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం మూజువాణి ఓటుతో వీగి పోయింది. గురువారం తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు. ముఖ్య మంత్రి సమాధానం చెపు తుండ గానే 3.52 గంటలకు ప్రతిపక్ష సభ్యులు వాకౌట్‌చేసారు. సభలో అవిశ్వాస తీర్మానంపై వాడివేడి చర్చజరిగింది. విపక్ష సభ్యులు బిజెపి ప్రభుత్వం శాంతి భద్రతలపరంగా ఘోరంగా విఫలం అయిందని, నిరుద్యోగం, ధరల పెరుగుదల ఇతర కీలక అంశాలపై ప్రభుత్వం వైఫల్యం చెందిందని వెంటనే ఈ ప్రభుత్వం గద్దెదిగిపోవాల్సిందేనంటూ ప్రతిపక్షసభ్యులు విమర్శలుచేసారు. అధికారంలోని బిజెపి పక్ష సభ్యులు విపక్ష విమర్శలన్నింటినీ తిప్పికొట్టారు. నిర్మాణాత్మక అంశాలపై ముందుకురావాలని హితవుపలికారు.

## 24న విశ్వాస పరీక్షకు సిద్ధం కావాలి

## సిఎం నితీష్‌కు గవర్నర్ ఫఘుచౌహాన్ సూచన

**పాట్నా,ఆగస్టు 11:** జనతాదళ్‌యు అధినేత నితీష్‌కుమార్ ఆధ్వర్యంలోని మహాకూటమి ప్రభుత్వం ఈనెల 24వ తేదీ బీహార్ అసెంబ్లీలో తన మెజార్టీని నిరూపించుకోవాల్సి ఉంటుంది. బీహార్ గవర్నర్ ఫగుచౌహాన్ ఈమేరకు నితీష్‌కుమార్‌కు లేఖను పంపించారు. అంతేకాకుండా ఆరోజు ప్రస్తుత స్పీకర్ విజయ్‌కుమార్ సిన్హాపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం సజావుగా పూర్తి అయ్యేందుకు కూడా చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ఎనిమిదోసారి బీహార్‌సిఎంగా నితీష్‌కుమార్ బుధవారం ప్రమాణంచేసిన సంగతి తెలిసిందే. బిజెపి ఆధ్వర్యంలోని ఎన్‌డిఎకు గుడ్‌బై చెప్పి ఆర్‌జెడితో చేతులు కలిపి మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసారు. ముఖ్యమంత్రిగా నితీష్‌కుమార్; డిప్యూటిగా తేజస్వియాదవ్‌లు ప్రమాణంచేసారు. రాజకీయంగా మోడీ, అమిత్‌షాల ఆధిపత్యం ఎంతమాత్రం సహించేదిలేదని, అలాగని బిజెపి ఆర్ఎస్ఎస్ వ్యూహాలను కూడా తిప్పికొడతామని, కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలు తమపై దర్యాప్తులకు వచ్చినా బెదిరిపోయేదిలేదని నితీష్‌కుమార్ స్పష్టంచేసారు. బిజెపి మా పార్టీకి ద్రోహంచేస్తోందని, వెన్నుపోటు పొడుస్తోందని, అందువల్లనే ఎంపిలు, ఎమ్మెల్యేలతోచర్చించి ఎన్‌డిఎనుంచి బైటికి రావాలనినిర్ణయించినట్లుకుమార్‌చెప్పారు. మా పార్టీ వాణిని విన్నామని, వారి అభిప్రాయంమేరకే ఎన్‌డిఎనుంచి బైటకు వచ్చి రాజీనామాచేసానని చెప్పారు.



## ఆత్మాహుతి దాడిలో తాలిబన్ నేత హక్కాని మృతి



**కాబూల్, ఆగస్టు 11:** ఆఫ్ఘనిస్థాన్‌లో తాలిబన్లకు ఊహించని షాక్ తగిలింది. తాలిబన్‌కీలకనేత షేక్ రహీముల్లా హక్కాని దారుణ హత్యకు గురయ్యారు. కాబూల్‌లోని ఆయన నివాసం లోకి చొరబడిన దుండగుడు ఆత్మాహుతి దాడికి తెగబడ్డాడు. ఈ దాడిలో రహీముల్లా హక్కాని మృతిచెందాడు. హక్కా ని మృతిని కాబూల్ ఇంటిలిజెన్స్ చీఫ్ అబ్దుల్ రహ్మన్‌ధృవీకరించారు. ఆయన మదర్సా వద్ద జరిగిన ఆత్మాహుతి దాడిలోచనిపోయారని తెలిపారు. ఆఫ్ఘన్‌లో తాలిబన్లు రెండోసారి అధి కారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సంద ర్భంలోనే ఈ దాడిజరగడం గమనార్హం. రాజ ధాని కాబూల్‌లోమతపరమైన సమావేశంలో గతంలో కాల్పుల్లో కోల్పోయిన వ్యక్తి ప్లాస్టిక్ కృత్రిమ కాలులో దాచిన పేలుడు పదార్థాలతో హక్కాని ఇంటిలోకి చొరబడి తనను తాను పేల్చుకున్నాడని ఈపేలుడు వెనుక ఎవరున్నారో తెలియరాలేదని దర్యాప్తుచేస్తున్నట్లు అధికారులు తెలిపారు. తాలిబన్ ప్రభుత్వ డిప్యూటి అధికారప్రతినిధి బిలాల్‌కరీమీ సైతం రహీముల్లా హక్కాని హత్యజరిగిందని తెలిపారు. దేశంలోని గొప్ప విద్యావేత్త షేక్ రహీముల్లా హక్కానీ శతృవుల క్రూరమైన దాడిలో అమరుడయ్యాడని అన్నారు. 2020 అక్టోబరులో హక్కానీ తృటిలో ప్రాణాలతో బయటపడ్డారు. పాకిస్థాన్‌లోని పెషావర్‌లో జరిగిన ఆత్మాహుతి దాడినుంచి తప్పించుకున్నాడు. హక్కానీ హదీత్ సాహిత్యంతో పండితుడిగా చెపుతారు. పాక్‌లోని స్వాబీ అకోరా ఖట్టక్‌లోని దేవ్‌బందీ మదర్సాలలో మత విద్యను అభ్యసించాడు. నంగర్‌హార్‌ప్రావిన్స్‌లోని తాలిబన్ మిలిటరీ కమిషన్‌సభ్యునిగా హక్కానిని ప్రకటించిన వెంటనే అమెరికా ఆతడితోపాటు చాలామందిని బాగ్రామ్‌జైలులో బంధించారు.

# యుపిలో ఘోర ప్రమాదం



## 50మందితో వెళుతున్న పడవ మునిగి 20 మంది మృతి!

### పలువురి ఆచూకీ గల్లంతు

**లక్నో, ఆగస్టు 11:** ఉత్తరప్రదేశ్‌లోని బండాలోని మార్కా పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర ప్రమాదం జరిగింది. యమున నదిలో కౌహాన్, యశోధర్‌కు మధ్య 50 మందితో వెళ్తున్న పడవ మునిగిపోయింది. ఈ ప్రమాదంలో 20 మంది వ్యక్తులు గల్లంతైనట్లు అధికారులు తెలిపారు. ఇక్కడి భేలుపూర్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న ప్రభు ఘాట్ వద్ద బోటు మునిగిపోయిందని చనిపోయిన నలుగురిలో ముగ్గురు ఫిరోజాబాద్ జిల్లా తుండ్ల వాసులుగా గుర్తించారు. అయితే హుటాహుటిన అక్కడకు చేరుకున్న అధికారులు ఇతర రెవెన్యూసిబ్బంది మాత్రం ఈ ప్రమాదంలోకనీసం 20 మందికిపైగా మృతి చెంది ఉంటారని చెపుతున్నారు. ఈ ఘటనలో మృతి చెందిన బోటు వ్యక్తి వారణాసి వాసిగా పేర్కొన్నారు. మృతులను తుండ్ల వాసులు సంజయ్ (36), ఇమాముద్దీన్ (30), అనస్ (22), సన్నీ (26)గా గుర్తించారు. మృతుల కుటుంబాలకు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి ఒక్కొక్కరికి రూ.2 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు.మర్కానుంచి ఫతేపూర్‌జిల్లాలోని జరౌలి ఘాట్‌కు వెళుతున్న సమయంలో ఈప్రమాదం సంభవించిందని ఎస్‌పి అభినందన్ తెలిపారు. ఆచూకీ గల్లంతయినవారికోసం డ్రైవర్ల సాయం తీసుకుంటున్నట్లు ఎస్‌పి తెలిపారు. అదనపు ఎస్‌పి లక్ష్మీనివాస్ మిశ్రా మాట్లాడుతూ ఎనిమిది మంది ప్రయాణీకులు ఈదుకుంటూ వచ్చారని, ఎక్కువమంది భయపడి కొట్టుకునిపోయారని, నాలుగు మృతదేహాలు వెలికి తీసినట్లు తెలిపారు. ప్రమాదస్థలానికి ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు హుటాహుటిన తరలివెళ్లాయి. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కూడా ప్రమాదంలో మృతుల వివరాలను ఎప్పటికప్పుడు తెలియజేయాలని, గల్లంతయిన వారి ఆచూకీని గుర్తించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీచేసారు.

## తప్పుడు వాగ్దానాలిచ్చి గెలవడం కన్నా ఓడిపోవడం మేలు



**లండన్, ఆగస్టు 11:** బ్రిటన్ ప్రధానమంత్రి పదవి కోసం కన్జర్వేటివ్ నేతలు రిషి సునాక్, లిజ్ ట్రస్ మధ్య హోరాహోరీ పోరు నెలకొంది. బిబిసికిచ్చిన ఇంటర్వ్యూలో రిషి సునాక్ మాట్లాడుతూ ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు తప్పుడు వాగ్ధానాలతో విజయం సాధించడం కన్నా ఓడిపోవడం మేలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. జీవన వ్యయాలు పెరగడంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న కుటుంబాలను ఆదుకోవడానికి తాను కట్టడి ఉన్నట్లు రిషి వెల్లడించారు. పన్నుల్లో కోతలు విధిస్తానంటూ ఇచ్చిన హామీ గురించి రిషి మాట్లాడుతూ దీనివల్ల అవసరంలో ఉన్నవారికంటే ధనవంతులకే మేలు జరుగుతుందని, ఇలాంటి తప్పుడు వాగ్ధానాలతో గెలవడం కన్నా ఓడిపోవడమే మేలన్నారు. ఇటువంటి గడ్డు పరిస్థితుల్లో ప్రజలకు సహకరించాలని నిశ్చయించుకున్నానని, ప్రజల డబ్బును తీసుకోకుండా ఉండేందుకే తాను ప్రాధాన్యతనిస్తానని వ్యాఖ్యానించారు. కొవిడ్ సమయంలో ఆర్థిక మంత్రి తాను తీసుకున్న నిర్ణయాల గురించి మాట్లాడారు. చెప్పినవాటి కంటే మెరుగైన నిర్ణయాలు తీసుకుంటానని రిషి హామీ ఇచ్చారు. ద్రవ్యోల్బణం గురించి ప్రజలు ఆందోళన చెందుతున్నారని, పెరిగిన విద్యుత్తు ఛార్జీల గురించి ప్రజలు కంగారుపడుతున్నారని, ఆ కుటుంబాలను ఆదుకోవడానికి మరిన్ని నిర్ణయాలు తీసుకుంటానన్నారు. అప్పటితో పోల్చుకుంటే ప్రస్తుతం పరిస్థితి దిగజారిందన్నారు.

## రవూఫ్ అజర్‌పై నిషేధానికి చైనా అడ్డంకి



**ఐక్యరాజ్యసమితి, ఆగస్టు 11:** పాక్ నిషేధి ఉగ్రవాద సంస్థ జైషేముహ్మద్ వ్యవస్థాపకుడు మసూద్ అజర్ సోదరుడు రవూఫ్ అజర్‌ను అంతర్జాతీయ ఉగ్రవాదిగా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి నోటిఫైచేయడాన్ని చైనా అడ్డగించింది. భారత్, అమెరికా దేశాలు సంయుక్తంగా ప్రవేశపెట్టిన ఈ ప్రతిపాదనను సాంకేతిక లోపంగా గుర్తించి స్తంభింపచేసింది. భద్రతా మండలికి ఈనెలలో చైనా అధ్యక్షత వహిస్తోంది. ఇటీవల జరిగిన సమావేశంలోనే సమితి భారత శాశ్వత రాయబారి రుచిరా కాంబోజ్ సమావేశంలో మాట్లాడుతూ పదేపదే స్తంభింపచేయడం, అడ్డగించడం అనేది ఇటీవలికాలంలోపెరిగింది. సహేతుకమైన కారణంచ ఊపించకుండానే అడ్డగించడం చైనాకు పరిపాటిగా మారిందని, ఇప్పటికే సమితిభద్రతా మండలిలో ఆంక్షలు వ్యవస్థ అత్యంత తక్కువగా ఉందని విమర్శించారు. రెండునెలల్లోనే రెండోసారి చేసినప్రతిపాదనను చైనా అడ్డుకున్నది. అబ్దుల్ రవూఫ్ అజర్ 1974లో పాకిస్థాన్‌లో జన్మించాడు. 2010లో అమెరికా ఆతడిపై నిషేధంప్రకటించింది. భారత విమానం ఐసి 814ను 1999లో హైజాక్‌చేసి తన సోదరుడు మసూద్ అజర్‌ను భారత్‌లోని జైలునుంచి విడిపించడంలో అతడే కుట్రకు సూత్రాధారి అని భారత్‌ఆరోపించింది. భద్రతా మండలి శాశ్వత సభ్యదేశం చైనా పాకిస్తాన్‌కు అన్ని సందర్భాల్లోను అండగా నిలుస్తూ వస్తోంది. రవూఫ్ అజర్‌ను అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించాలన్న భారత్ అమెరికాల విజ్ఞప్తిని తోసిపుచ్చింది. అలాగే ఆస్తులను స్తంభింపచేయాలని, ఆతడి ప్రయాణాలను నిషేధించాలని, ఆయుధాలపై కూడా నిఘా పెంచి స్వాధీనంచేసుకోవాలని భద్రతా మండలిలో ప్రతిపాదించింది. ఈఏడాదిజూన్‌లోకూడాచైనా భారత్‌యుఎస్‌లుచేసినవిజ్ఞప్తిని కూడా స్తంభింపచేసింది. అబ్దుల్‌రెహమాన్ మక్కిని 1267 అల్‌ఖైదా ఆంక్షల కమిటీకింద ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో నిషేధం విధించింది. మక్కీపై అమెరికా నిషేధం విధించింది. లష్కరే తాయిబా హెడ్ హాఫీజ్‌సయీద్ బావమరిది మక్కీ అని రెండుదేశాలు గుర్తించాయి. చివరినిమిషంలోనే చైనా ఈ ప్రతిపాదనపై అడ్డంకి పెట్టి స్తంభింపచేసింది. జైషేముహ్మద్ తరపున రవూఫ్ అజర్ కీలకంగాపనిచేస్తున్నట్లు అమెరికా ట్రెజరీ విభాగం ఇప్పటికేప్రకటించింది. జైషెముహ్మద్‌కు ఇంటిలిజెన్స్ కోఆర్డినేటర్‌గా పనిచేస్తున్నట్లు అమెరికా ధృవీకరించింది. సమితి భద్రతా మండలిలో చైనా వైఖరిపట్ల భారత శాశ్వతరాయబారి రుచిరా కాంబోజ్ తీవ్రంగా విమర్శించారు. సభ్యులందరూ ఒకే వాణిపై ఉండాలని, అంతర్జాతీయ ఉగ్రవాదంపై సమిష్టిగా పోరుచేసేందుకు భద్రతా మండలి నిర్ణయాలు కీలకం అవుతాయని అన్నారు. గతంలోకూడా భారత్ మిత్రదేశాలుప్రతిపాదించిననిషేధిత పాకిస్తాన్ ఉగ్రవాదుల జాబితాపై చైనా అడ్డుచెపుతూ స్తంభింపచేసింది. 2019లో మసూద్ అజర్‌ను నిషేధిత ఉగ్రవాదిగాప్రకటించేందుకు చైనా అభ్యంతరాలు వ్యక్తంచేసింది. 2016లో కూడా భారత్ మళ్లీ ప్రతిపాదించింది.
యుకె, ఫ్రాన్స్ దేశాలు మద్దతుపలికాయి. పఠాన్‌కోట్ ఎయిర్‌బేస్‌పై దాడికి అజర్ సూత్రధారి అని ప్రకటించింది. మళ్లీ 2017లో ఈ మూడుదేశాలు ప్రతిపాదించాయి. అన్ని సందర్భాల్లోను చైనా ఈ ప్రతిపాదనలను స్తంభింపచేసింది.

## ప్రపంచదేశాల్లో పెరుగుతున్న వైరస్ బాధితులు

### *ఒక్కరోజులోనే 5.18 లక్షల కేసులు వెలుగులోకి - 59.26 కోట్లకు పెరిగిన కేసులు - 64.46 లక్షలకు చేరుకున్న మృతులు*

**జెనీవా, ఆగస్టు 11:** ప్రపంచదేశాల్లో కరోనా బాధితులు పెరిగిపోతున్నారు. రోజురోజుకూ లక్షల్లోనే కేసులు నమోదవుతున్నాయి. గత 24 గంటల్లో 5.18 లక్షలమందికి కరోనాసోకింది. ప్రతి పదిలక్షల జనాభాలో 76 వేలమందికి కరోనాసోకి 827 మంది చనిపోతున్నారు. ప్రపంచంలో గురువారం నాటికి మొత్తం 59.26 కోట్లమందికి కరోనాసోకి వారిలో 64.46 లక్షలమంది చనిపోయారు మరో 44,320 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 54.44 కోట్లకుపైగా నమోదుకాగ ఆమరో 2.17 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 21.81 కోట్లమందికి కరోనాసోకివారిలో 18.87 లక్షలమంది చనిపోయారు. మరో 9485 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.98 కోట్లకుపైగా నమోదుకాగా మరో 63.87లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.20 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 15.11 లక్షలమంది చనిపోయారు. మరో 9972 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.50 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 54.84 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో ఇప్పటివరకూ 17.53 కోట్లమందికి కరోనాసోకి 14.53 లక్షలమంది చనిపోయారు. మరో 13,132 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. రికవరీలు 16.61 కోట్లకుపైగా నమోదుకాగా మరో 78.08 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 6.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 13.19 లక్షలమంది చనిపోయారు. మరో 10,584 మందిపరిస్థితి కలవరంతో ఉన్నారు. రికవరీలు 6.04 కోట్లకుపైగా నమోదుకాగా మరో 10.79 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా నమోదుకాగా 2.57 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 1.17 కోట్లకుపైగా నమోదుకాగా మరో 5.84 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. 19 ద్వీపకల్ప దేశాలపరంగాచూస్తే 1.18 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. వారిలో 17,858 మందిచనిపోగా రికవరీలు 1.13 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 3,88,887 మందిపరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలందాయి.

## వీసా గడువు తీరిపోవడంతో సింగపూర్ నుంచి థాయిలాండ్‌కు రాజపక్ష పయనం

సింగపూర్, ఆగస్టు 11: శ్రీలంక మాజీ అధ్యక్షుడు గోటబయ రాజపక్ష తన సింగపూర్ వీసా కాలపరిమితి ముగియడంతో గురువారం ఆయన థాయిలాండ్‌కు బయలుదేరారు.ఆయన వీసా పరిమితిని పొడిగించాలని దరఖాస్తు చేసుకున్నారు. అయితే పరిమితులు సకాలంలో అందకపోవడంతో ఆయన వీసా కాలపరిమితి ముగుస్తున్నందున తాత్కాలికంగా థాయిలాండ్‌లో బసచేయాలనినిర్ణయించుకున్న రాజపక్ష కుటుంబం థాయిలాండ్‌కు వెళ్లింది. అయితే థాయిలాండ్‌లో ఎక్కడ నివసిస్తారన్నది మాత్రం ఆదేశ విదేశాంగశాఖ ప్రకటించలేదు. గతజులై 13న మాల్దీవులకు పయనం అయిన రాజపక్ష దంపతులు అటుగా సింగపూర్‌కువెళ్లారు. అక్కడినుంచే ఆయన తన అధ్యక్షపదవికి రాజీనామా ప్రకటించారు. వీసా పరిమితి పొడిగించేంతవరకూ తాత్కాలికంగా థాయిలాండ్‌లో బసచేయాలని నిర్ణయించుకున్న రాజపక్ష దంపతులు గురువారం థాయిలాండ్‌కువెళ్లారు. అయితే ఆదేశంలో రాజకీయ ఆశ్రయం పొందడంలేదని అలాంటి దరఖాస్తు ఏదీ రాలేదని థాయిలాండ్‌ప్రకటించింది.అయితే తమ దేశంలోప్రవేశించేందుకు శ్రీలంక ప్రభుత్వంనుంచి రాజపక్ష తరపున విజ్ఞప్తి వచ్చిందన్నారు.

# ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్‌కు తీవ్ర అస్వస్థత



## వెల్లడించిన ఆయన సోదరి కిమ్ యో జోంగ్

**ప్యాంగ్యాంగ్, ఆగస్టు 11:** కరోనా మహమ్మారితో రెండేళ్లపాటు యావత్ ప్రపంచం అల్లాడిన సమయంలో ఒక్క కేసు కూడా నమోదుకాని ఉత్తరకొరియాలో ఇటీవల వైరస్ విజృంభించిన విషయం తెలిసిందే. రోజుల వ్యవధిలోనే లక్షల మంది ప్రజలు జ్వరం బారిన పడ్డారు. అదే సమయంలో దేశాధినేత కిమ్ జోంగ్ ఉన్ కూడా తీవ్ర అనారోగ్యం పాలయ్యారట. ఈ విషయాన్ని ఆయన సోదరి కిమ్ యో జోంగ్ తాజాగా వెల్లడించారు. అయితే ఆయనకు కరోనా సోకిందా లేదా అన్న విషయంపై మాత్రం ఆమె స్పష్టతనివ్వలేదు. కిమ్ అనారోగ్యం గురించి ఆయన సోదరి ఓ ప్రసంగంలో చెప్పినట్లు ఉత్తరకొరియా అధికారిక మీడియా వెల్లడించింది. జ్వరం కారణంగా తన సోదరుడు కిమ్ జోంగ్ ఉన్ తీవ్ర అనారోగ్యానికి గురయ్యారని కిమ్ యో జోంగ్ తెలిపారు. కానీ ప్రజల పట్ల ఆయనకున్న ఆందోళన కారణంగా ఒక్క క్షణం కూడా ఆయన విశ్రాంతి తీసుకోలేదన్నారు. అయితే కిమ్ ఎప్పుడు అనారోగ్యానికి గురయ్యారన్న విషయాన్ని మాత్రం ఆమె వెల్లడించలేదు. ఈ సందర్భంగా దక్షిణ కొరియాపై కిమ్ యో జోంగ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ దేశ కీలుబొమ్మలు తమ సరిహద్దుల్లోకి బెలూన్ల ద్వారా విష వస్తువులను పంపించారని, అందుకే ఉత్తరకొరియాలో వైరస్ విజృంభించిందని ఆమె మండిపడ్డారు. ఇలాంటిది మళ్లీ జరిగితే దక్షిణ కొరియా అధికార యంత్రాంగాన్ని అంతం చేస్తామని హెచ్చరించారు. కాగా ఉత్తరకొరియా అధినేత అనారోగ్యానికి గురయ్యారంటూ ఆ దేశం స్వయంగా అంగీకరించడం ఇదే తొలిసారి. గత కొంతకాలంగా కిమ్ అనారోగ్యంపై అనేక వార్తలు వస్తున్నాయి. అధిక బరువుతో బాధపడుతోన్న ఆయన ఇటీవల గుండె సంబంధిత వ్యాధితో ఆసుపత్రిలో చేరినట్లు కథనాలు వెలువడ్డాయి. ఇదిలా ఉండగా గత నెలలో కిమ్ దాదాపు 17 రోజులపాటు మీడియాకు కనిపించలేదు. క్వారంటైన్ యుద్ధాన్ని జయించానని ఆయన చెప్పడంతో కిమ్‌కు కొవిడ్ సోకింది నిజమేనని తెలుస్తోంది.
ఈ యేడాది ఏప్రిల్‌లో ఉత్తరకొరియాలో కరోనా మహమ్మారి విజృంభించిన విషయం తెలిసిందే. దాదాపు 48 లక్షల మంది విష జ్వరాల బారిన పడ్డారు. అయితే సరైన వైద్య సదుపాయాలు, కరోనా పరీక్షల కిట్లు అందుబాటులో లేకపోవడంతో వీటిని కొవిడ్ కేసులుగా ఆ దేశం చెప్పలేదు. కేవలం కొన్ని కేసులను మాత్రమే కరోనా కేసులుగా నిర్ధారించింది.

# వీధి వ్యాపారులకు అండగా ప్రభుత్వం

- గుర్తించిన వ్యాపారుల సంఖ్య 6,08,277
- రూ.20వేల చొప్పున రుణాల పొందినవారు 97,718 మంది

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త** : ప్రజలకు నిత్యావసర వస్తువులు, ఆహార పదార్థాలను అందుబాటులోకి తెచ్చి విక్రయిస్తున్న వీధి వ్యాపారులకు తెలంగాణ ప్రభు త్వం అండగా నిలుస్తుంది. చిన్న పాటి పెట్టుబడితో రోజువారి నిర్వహించే వ్యాపారం ద్వారా వచ్చే సొమ్ముతో కొంత మొత్తాన్ని తిరిగి సరుకుల కొనుగోలుకు ఉంచుకుని మిగిలిన దానిని కుటుంబ ఖర్చులకు వాడుకుంటున్నారు. ఏ రోజుకు ఆ రోజు వచ్చే ఆదాయంపై కుటుంబాన్ని వెళ్లదీసుకుంటున్నారు. వీధి వ్యాపారుల శ్రమతో వడ్డీ వ్యాపారులు ఆర్థికంగా బలపడ్డారు. వీధి వ్యాపారుల పరిస్థితులను అధ్యయనం చేసి, వారి ఆర్థిక స్థితి మెరుగుకు తెలంగాణ ప్రభుత్వం పట్టణ స్థానిక సంస్థలలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసింది. అందులో భాగంగా స్ట్రీట్ వెండింగ్ ప్రాంతాలను గుర్తించి, జోన్‌ల వారీగా విభజన చేసింది. ఆర్థిక సమాయం అందించేందుకు వీధి వ్యాపారాలు చేసే వారి గుర్తింపు కార్యక్రమం చేపట్టారు.

**పురోగతి**

ఇప్పటివరకు గుర్తించిన వీధి వ్యాపారుల సంఖ్య 6,08,277, మొదటి విడత రునాలు ప్రతి వీధి వ్యాపారికి రూ.10వేలు, రుణాల పంపిణీ లక్ష్యం 3,40,000 మంది వీధి వ్యాపారులు, అప్‌లోడ్ చేసుకున్న దరఖాస్తుల సంఖ్య 4,02,817, పంపిణీ చేయబడిన రుణాల సంఖ్య 3,44,944 అంటే 101శాతం.

**రెండ విడత రుణాల**

ప్రతి వీధి వ్యాపారికి రూ.20చోప్పున అందజేయాల్సిన లక్ష్యం 1,52,500 మంది, నిర్ణీత కాలంలోపే మొదటి విడత రుణాలు తీర్చిన వీధి వ్యాపారుల సంఖ్య 1,91,351, రెండో విడత రుణాల కోసం అప్‌లోడ్ చేసిన దరఖాస్తుల సంఖ్య 1,91,237 అంటే 125 శాతం, మంజూరు చేయబడిన రుణాల సంఖ్య 97,718 అంటే 64శాతం, పంపిణీ చేయబడిన రుణాల సంఖ్య 68,882 అంటే 42శాతం, డిజిటల్ చెల్లింపులను అంగీకరించిన వీధి వ్యాపారుల సంఖ్య 3,30,841, 95 శాతం రుణాలు పంపిణీ డిజిటల్ చెల్లింపు చేసారు, డిజిటల్ చెల్లింపులు అనుసరిస్తున్నందుకు ప్రోత్సాహకంగా మొత్తం రూ.100 చొప్పున రూ.3.10కోట్లు, డిజిటల్ లావాదేవీలను నిర్వహిస్తున్న వీధి వ్యాపారులకు దేశం మొత్తంలో ఇచ్చిన ప్రోత్సాహకం రూ.14.38లక్షలలో 22శాతం తెలంగాణాకు అందించారు.
రెగ్యులర్ రీపేమెంట్ జరిపినందుకు లభించిన వడ్డీ రాయితీ రూ.8.22కోట్లు. దేశం మొత్తం ఇచ్చిన వడ్డీ రాయితీ రూ.57.62కోట్లలో తెలంగాణ 15శాతం దక్కింది. పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా స్ట్రీట్ వెండింగ్ జోన్‌లలో ప్రభుత్వం చేస్తుంది. అభివృద్ధి గుర్తించిన వెండింగ్ జోన్‌ల సంఖ్య 618.
మొత్తం స్ట్రీట్ వెండింగ్ షెడ్స్‌ల సంఖ్య 2,676. ఏర్పాటు చేసిన స్ట్రీట్ వెండింగ్ షెడ్‌ల సంఖ్య 1,284, నిర్మాణంలో ఉన్న షెడ్‌ల సంఖ్య 1,392. పురపాలక సంస్థల ద్వారా ప్రభుత్వం కల్పిస్తున్న ఆర్థిక సహాయంతో మౌలిక వసతులతో వీధి వ్యాపారుల కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుంటున్నారు.



## మొక్కలు నాటడమంటే భవిష్యత్ తరాలకు ఆక్సిజన్ ఇవ్వడమే

### 18 నుంచి గ్రాండ్ నర్సరీ మేళా

### బ్రోచర్‌ను ఆవిష్కరించిన మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త** : నేడు మొక్కలు నాటడం అంటే రాబోయే తరా లకు ఆక్సిజన్ అందించడమేనని ఆర్థిక, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. గురువారం మంత్రులు క్వాటర్స్‌లో మంత్రి గ్రాండ్ నర్సరీ మేళా బ్రోచర్‌ను ఆవిష్కరిం చారు. నెక్లెస్ రోడ్ పీపుల్స్ ప్లాజాలో ఆల్ ఇండియా హార్టికల్చర్, అగ్రికల్చర్ షో ఈనెల 18 నుంచి ప్రారంభం అవుతుందని, ఐదు రోజుల ప్రదర్శన జరుగుతుందన్నారు. ఈ షోలో మొక్కలు, మొక్కల ఉత్పత్తులు, పండ్ల కూరగాయల తోటలు, ఎరువులు, ఆర్గానిక్ ఉత్పత్తులు, అగ్రికల్చర్ ఎనర్జీ సేవింగ్ టెక్నాలజీ, అగ్రి కల్చర్ సైన్స్ అండ్ ఎడ్యుకేషన్, ఫుడ్ ఇండస్ట్రీ ఉత్పత్తులు ప్రదర్శిస్తారని తెలిపారు. టెర్రస్ గార్డెనింగ్, వర్టికల్ గార్డెనింగ్, హైడ్రోఫోనిక్ సిస్టం వంటి నూతన టెక్నాలజీ ఈ షోలో ప్రదర్శించనున్నారు. 120కి పైగా నర్సరీ స్టాల్స్ ఏర్పాటు, చేస్తున్నారని తెలిపారు. మెడిసిన్ ప్లాంట్ కిచెన్, అవుట్ డోర్, ఎక్సోటిక్ టిక్, బలన్స, సీడ్, సీడ్ లింక్స్, ఇండోర్ ఆడినియం, బోన్సాయ్, క్రీపర్స్, ఫ్లవర్స్ ఇంపోర్టెడ్ ప్లాంట్ అందుబాటులో ఉంటాయన్నారు. డార్జిలింగ్, కోల్‌కత్తా, ఢిల్లీ నుంచి వివిధ ప్రాంతాల ప్రతినిధులు పాల్గొంటారన్నారు. హర్యాన, ముంబాయి, బెంగుళూరు, పూణే, షిరిడి, కడియం, చెన్నై తెలంగాణ, ఆంధ్రా ప్రాంతాల నుంచి వచ్చిన ప్లాంట్స్ ప్రదర్శిస్తారన్నారు. నెక్లెస్‌రోడ్‌లో ఈనెల 22వ తేదీ వరకు ఉదయం 9గంటల నుంచి రాత్రి 10గంటల వరకు అందుబాటులో ఉంటాయన్నారు. రూ.50 నుంచి రూ.3లక్షల విలువ చేసి మొక్కలు లభ్య మవుతాయని మేళా ఇంచార్జ్ ఖాలిద్‌అహ్మద్ తెలిపారు. మేళాను మంత్రులు హరీశ్‌రావు, నిరంజన్‌రెడ్డి, హార్టికల్చర్ కమిషనర్ వెంకటరామిరెడ్డిలు ప్రారంభిస్తారన్నారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో 427 గ్రాముల బంగారం పట్టివేత

**శంషాబాద్ ఆగస్టు 11, ప్రభాతవార్త:** శంషాబాద్ రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానా శ్రయంలో మరోసారి భారీగా బంగారాన్ని పట్టుకున్నారు. దుబాయ్ నుండి వచ్చిన ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా అతడు అక్ర మంగా తరలిస్తున్న 427 గ్రాముల బంగారాన్ని కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారణ కొన సాగిస్తున్నారు. స్వాధీనం చేసుకున్న బంగారం విలువ దాదాపు 25లక్షల రూపాయలు ఉంటుందని తెలిపారు.

## నిషేధించిన పురుగుమందుల అమ్మకం

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త** : తెలంగాణలోని పలు జిల్లాల్లో నిషేధించిన పురుగు మందుల అమ్మకం జోరుగా సాగుతోంది. ప్రధానంగా గ్లైకో సెట్ అనే గడ్డి మందును వివిధ పురుగు మందుల దుకాణాల్లో విక్రయిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే వరంగల్ జిల్లాలోని నల్లబెల్లి మండల కేంద్రంలో సీడ్స్, ఫర్టిలైజర్స్ షాపుల్లో వ్యవసాయ, పోలీసు శాఖలు సంయుక్తంగా అకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో కేంద్ర ప్రభుత్వం నిషేధించిన పురుగు మందులను అమ్ముతున్నట్లు గుర్తించారు. దీంతో ఈ పురుగు మందుల షాపు యజమానులపై కేసులు నమోదు చేశారు. ప్రభుత్వం నిషేధించిన పురుగు మందులు, నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## సెలూన్ల ఉచిత విద్యుత్‌కు రూ.25 కోట్లు విడుదల

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త** : తెలంగాణలోని హెయిర్ కటింగ్ సెలూన్లకు రాష్ట్ర ప్రభుత్వం 250 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ సరఫరా చేస్తోంది. ఈ నేపథ్యంలో విద్యుత్ పంపిణీ సంస్థలకు (డిస్కంలు) 25 కోట్ల రూపాయలను విడుదల చేస్తూ నిర్ణయించింది. ఈ మేరకు దీనికి సంబంధించి వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిధులను నాయిబ్రాహ్మణ కో ఆపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్ లిమిటెడ్‌కు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఈ 25 కోట్ల రూపాయలను మంజూరు చేసినట్లు వెల్లడించింది.

## ఎమ్మెల్సీ కవిత అధికార దుర్వినియోగం

### పిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త** : సిఎం కెసిఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కవిత అధికార దుర్వినియోగం చేశారని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ అన్నారు. గురువారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ కమిషనర్ పదవికి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బుధవారం దోమల గూడలోని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ మోడల్ స్కూల్‌లో స్వాతంత్ర వజ్రోత్సవాలలో పాల్గొన్న కవిత మునుగోడులో గులాబీ జెండా ఎగురుతుందనడం ఆక్షేపనీయం అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్‌ఎస్‌కు భారీ మెజారిటీతో ఘన విజయం సాధిస్తుందన్నారు. నల్గొండ టిఆర్‌ఎస్‌కు కంచుకోట అన్నారు.
టిఆర్‌ఎస్ హుజూర్‌నగర్, నాగార్జునసాగర్ ఉప ఎన్నికల్లో హేమాహేఈలను ఓడించిందని వ్యాఖ్యానించడం సరికాదన్నారు. అదొక పాఠశాల ప్రాంగణం అని మరిచి ఇష్టారాజ్యాంగా మాట్లాడటం తగదన్నారు. కవిత చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తు న్నామన్నారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థ రాజకీయ వ్యాఖ్యలను పరిగణలోకి తీసుకుని ఆమెను భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ కమిషనర్ పదవి నుంచి తొలగించాలన్నారు.
ఎన్నికల కమిషన్ కూడా ఎన్నికల షెడ్యూల్ విడుదల అయిన తరువాతనే ఎన్నికల నిబంధనలు వర్తిస్తాయనే తమ విధానాన్ని మార్చుకుని ఆయా నియోజకవర్గాల్లో ఎన్నికలు అనివార్యమైనప్పటి నుండే ఎన్నికల కోడ్‌ను అమలులోకి తెచ్చి అధికార దుర్వినియోగాన్ని, నియమ నిబంధనల ఉల్లంఘనలను అరికట్టాలన్నారు.

## రైతు బీమా గడువు పెంపు

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త** :తెలంగాణలో రైతు బీమా గడువును పెంచుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ నిర్ణయం తీసుకుంది. రైతు బీమా నమోదు గడువును ఈ నెల 13వ తేదీ వరకూ పొడిగించింది. వాస్తవానికి జూలై నెల 15వ తేదీ నుండి రైతు బీమా రెన్యువల్‌తోపాటు, కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు వచ్చిన రైతులు దరఖాస్తు చేసుకునేందుకు అగస్టు 1వ తేదీ వరకూ గడువు విధించింది. అయితే గత నెలలో ఈ రైతు బీమాకు సంబంధించిన మార్గదర్శకాల విషయంలో ఏర్పడిన సాంకేతిక సమస్యల నేపథ్యంలో పలువురు రైతులు బీమాను రెన్యువల్, కొత్తగా దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం లభించ లేదు. పాత రెన్యువల్స్ 38.98 లక్షల జీవిత బీమా సంస్థ ఐడీలు ఉన్న రైతుల వెరిఫికేషన్‌తోపాటు, కొత్తగా అప్‌లోడ్ చేయాల్సిన 11.83 లక్షల మంది రైతుల వివరాలు ఇచ్చినా గడువులో వాటిని పూర్తి చేయలేని దుస్థితి నెలకొంది. గడువు తక్కువగా ఉండడమే కాకుండా, గత నెలలో కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో అర్హులైన 50.82 లక్షల మంది రైతులకు సంబంధించి బీమా నమోదు ప్రక్రియ పూర్తి స్థాయిలో కాలేదు. ఈ నేపథ్యంలో మరోసారి బీమా చేసుకునే గడువు తేదీని ఈ నెల 13వ తేదీ సాయంత్రం 6 గంటల వరకూ పొడిగిస్తూ వ్యవసాయ శాఖ అవకాశం కల్పించింది.

## పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుకుంటున్న తెలంగాణ

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త** : తెలంగాణ దేశంలోనే అత్యధిక పర్యాటకులను ఆకర్శిస్తున్న రాష్ట్రంగా రూపుదిద్దుకుంటున్నది. గత రెండేళ్లుగా కరోనా కారణంగా రాష్ట్రం లో పర్యాటక రంగం కుదేలైంది. అయితే, పరిస్థితులు మెరుగుపడటంతో రాష్ట్రానికి వస్తున్న పర్యాటకుల సంఖ్య భారీగా పెరుగుతున్నది. తెలంగాణలో ఇటీవల ప్రారంభమైన యాదాద్రి దేవాలయం, నాగార్జున సాగర్ వద్ద నిర్మించిన అతి పెద్ద బౌద్ధ కేంద్రం అన్ని హంగులు సంతరించుకుని అంతర్జాతీయ పర్యాటక కేంద్రాలుగా విల సిల్లుతున్నాయి. ఇటు రాష్ట్రం నలు మూలల ఉన్న గొప్ప సాంస్కృతిక, చారిత్రక, వారసత్వ గొప్పదనాన్ని చాటి చెప్పేందుకు వివిధ టూరిస్టు సర్క్యూట్‌లు సిద్ధమవుతున్నాయి. హైదరాబాద్ హెరిటేజ్ సర్క్యూట్ పేరిట ప్రతిష్టాత్మకంగా టూరిజం ప్రాజెక్టును ప్రతిపాదించారు. దంతో పాటు రాష్ట్రంలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ట్రైబల్ టూరిజం సర్క్యూట్, నాగర్‌కర్నూల్ జిల్లాలో ఎకో టూరిజం, ఆదిలాబాద్ నిర్మల్, కుమ్రం భీ ఆసిఫాబాద్ జిల్లాల్లో ఎకో టూరిజం సర్క్యూట్ల ఏర్పాట్లకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. 2019లో రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను 8.33 కోట్ల 59 వేల మంది సందర్శించినట్లు అధికారులు పేర్కొంటున్నారు. వారిలో అత్యధిక శాతం 99.6 శాతం మంది దేశీయ టూరిస్టులే ఉన్నారు. రాష్ట్రాన్ని సందర్శించిన టూరిస్టుల సంఖ్యలో ప్రథమ స్థానంలో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ఉండగా, ఆ తరువాతి స్థానాలలో వరంగల్, ములుగు, రాజన్న సిరిసిల్ల, గద్వాల, రంగారెడ్డి, నిజామాబాద్, కరీంనగర్, వికారాబాద్, ఆదిలాబాద్ జిల్లాలు ఉన్నాయి. గత రెండేళ్లుగా కరోనా ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా పర్యాటక రంగం బోసిపోయింది. తాజాగా, కరోనా ప్రభావం సద్దుమణగడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం టూరిజం శాఖ పర్యాటకులను ఆకర్శించడానికి చేపట్టిన ప్రత్యేక కార్యాచరణ కారణంగా రాష్ట్రానికి పర్యాటకుల సంఖ్య ఇటీవలి కాలంలో బాగా పెరిగింది. దీనికి తోడు కాళేశ్వరం ప్రాజెక్టు, రంగనాయకసాగర్, కొండపోచమ్మ సాగర్ వంటి ప్రాజెక్టుల పరిసర ప్రాంతాలను కూడా ప్రభుత్వం పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసింది. దీనికితోడు రాష్ట్రంలోని వాటర్‌ఫాల్స్‌ను సందర్శించే పర్యాటకుల సంఖ్య కూడా ఇటీవలి కాలంలో భారీగా పెరిగింది. ఇక నాగార్జునసాగర్‌లో నిర్మించిన అతిపెద్ద బౌద్ధ కేంద్రానికి దేశ విదేశాల నుంచి వచ్చే బౌద్ధ పర్యాటకుల సంఖ్య సైతం భారీగా పెరగడం విశేషం.

> భారీ సంఖ్యలో పెరుగుతున్న టూరిస్టులు
> ప్రపంచస్థాయి పర్యాటక క్షేత్రాలుగా యాదాద్రి, బౌద్ధ కేంద్రం

## ప్రజావ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న బిజెపి, టిఆర్ఎస్



సమావేశంలో మాట్లాడుతున్న పొన్నం ప్రభాకర్‌గౌడ్

- సిరిసిల్ల టూరిస్ట్ ఎమ్మెల్యేగా మారిపోయిన కెటిఆర్
- పాదయాత్రలో మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్‌గౌడ్

**సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 11, ప్రభాతవార్త:** గత ఎనిమిది సంవత్సరాలుగా కేంద్రంలో ఉన్న బిజెపి, రాష్ట్రంలో ఉన్న టిఆర్‌ఎస్ ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తు న్నాయని కరీంనగర్ మాజీ ఎంపి పొన్నం ప్రబాకర్ గౌడ్ ఆరోపించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, కాంగ్రెస్ పార్టీ బలోపే తం కోసం పొన్నం ప్రభాకర్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో పాద యాత్ర నిర్వహిస్తున్నారు. పాదయాత్రలో బాగంగా బుధవారం సిరిసిల్లలో ఆయన మాట్లాడుతూ ప్రదానమంత్రి మోడి ప్రతి ఒక్కరి ఖాతాల్లో 15 లక్షలు వేస్తానని చెప్పి జిఎస్టీ, గ్యాస్, పెట్రోల్, డిజిల్, నిత్యావసర సరుకుల దరలు విపరీతంగా పెంచి పదిహేను లక్షలు గుంజుకున్నట్లు ప్రజలు తెలుపుతున్నట్లు చెప్పారు. తెలంగాణకు మోడి వస్తే దేవుడంటూ బిజెపి అద్యక్షులు బండి సంజయ్ ప్రార్తిస్తూ ప్లీజ్ ఒకసారి అవకాశం ఇవ్వండంటూ కల్లుతాగుతూ అంటున్నాడని ఎద్దెవా చేశారు. అధికారంలో ఉన్న పార్టీగా బిజెపి తెలంగాణకు ఇచ్చిన విభజన హామీలు నెరవేర్చలేదని ఆరోపించారు. కరీంనగర్ నియోజవర్గంలో అనేక సమస్యలున్న బండి పట్టించుకోవడం లేదని విమరిృంచారు. కరీంనగర్, నిజామాబాద్‌లో గెలువగానే వాపును చూసి బలం అనుకుంటున్నారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సిరిసిల్ల నియోజకవర్గానికి కెటిఆర్ టూరిస్ట్ ఎమ్మెల్యేగా మారిపోయాడని పొన్నం విమర్శించారు. దళితబందులాగానే నేతన్నలకు నేతబందు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కెటిఆర్ సిరిసిల్ల పర్యటనకు వచ్చినపుడు ముందస్తు అరెస్టులు చేస్తూ వేదింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసుకుని ప్రశ్నించిన వారిపై రౌడిషీట్‌లు పెడుతున్నారని పెర్కొన్నారు. మంత్రి కెటిఆర్ వస్తే వినతి పత్రాలు కూడ ఇవ్వలేని పరిస్థితి నెలకొందని, నియోజకవర్గంలో షాడో ఎమ్మెల్యేలుగా కొంతమంది అవినీతి అక్రమాలకు పాల్పడతున్నారని ఆరోపించారు. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు నాగుల సత్యనారాయణ గౌడ్, వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి ఆది శ్రీనివాస్, సిరిసిల్ల పట్టణ అద్యక్షులు సంగీతం శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు సూర దేవరాజ్, జిల్లా ఎస్సీ సెల్ అద్యక్షులు ఆకునూరి బాల్‌రాజ్, తంగళపల్లి మండల అద్యక్షుల టోని, నాయకులు నర్సయ్య, నాలుక సత్యం తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా 15 రోజులు ←

## స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తిని చాటే సాంస్కృతిక కార్యక్రమాలు




### 1.2 కోట్ల గృహాలకు జాతీయ జెండాల పంపిణీ

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త** :భారత దేశం 75వ స్వాతంత్ర్య వేడుకలను జరుపుకుంటున్న వేళ రాష్ట్ర ప్రభుత్వం పక్షం రోజుల పాటు స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తిని చాటి చెప్పే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. రెండు వారాల పాటు అంటే ఈనెల 8 నుంచి 22 వరకు సముచిత రీతిలో స్వతంత్ర భారత వజ్రోత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నది. 75 సంవత్సరాల భారత స్వాతంత్ర్యానికి గుర్తుగా రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు రెండు వారాల పాటు జరుపుకునే వేదులకలను ఈనెల 8న ప్రారంభించారు. 15 రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తిని చాటి చెప్పే సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఫ్రీడం రన్, గాంధీ సినిమా ప్రదర్శన, బుక్ ఫెయిర్, ఫోటో ఎగ్జిబిషన్ వంటి అనేక ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నది. ఈ 15 రోజుల వజ్రోత్సవ వేడుకలలో భాగంగా ప్రజలు తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని 1.2 కోట్ల గృహాలకు ప్రభుత్వం జాతీయ జెండాలను పంపిణీ చేయడం ప్రారంభించింది. ఎపిక్ ఫిల్మ్ గాంధీని తెలంగాణ వ్యాప్తంగా 552 సినిమా థియేటర్లలో తెలుగు, హిందీ వెర్షన్‌లలో దాదాపు 22 లక్షల మంది పాఠశాల విద్యార్థులకు గాంధీ సినిమాను చూపించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా తమ ప్రాణాలను త్యాగం చేసిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులను సముచిత రీతిలో స్మరించుకుంటున్నాం. స్వాతంత్ర్య సమరయోధులు ఝాన్సీ లక్ష్మీబాయి, జాతిపిత మహాత్మా గాంధీ, బాలగంగాధర తిలక్, సుభాష్ చంద్రబోస్, సర్దార్ వల్లభాయ్‌పటేల్, జవహర్‌లాల్ నెహ్రూ, డా.బిఆర్ అంబేద్కర్, మౌలానా ఆజాద్, బాబు జగ్జీవన్‌రాం, కొమరం భీమ్, అల్లూరి సీతారామరాజు, సరోజిని నాయుడు, కస్తూర్బా గాంధీ, రామ్‌జి గోండు, తురేబాజ్ ఖాన్, మౌల్వీ అబ్దుల్లా, భగత్ సింగ్ ఇంకా చాలా మందిని ప్రేమతో స్మరించుకోవడంతో పాటు స్వాతంత్ర్య ఉద్యమాన్ని వర్ణించే స్మారక చిహ్నం వజ్రోత్సవ వేడుకలలో గౌరవించబడుతోంది. రాష్ట్రవ్యాప్తంగా హోర్డింగ్‌లు, ప్రింట్ మీడియా, సోషల్ మీడియాలో కూడా ఇదే విధంగా గౌరవించడం జరిగింది.

## తెలంగాణలో మరో 8 లక్షల టన్నుల బియ్యం సేకరణకు కేంద్రం అనుమతి

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త** : తెలంగాణలో మరో 8 లక్షల టన్నుల ఉప్పుడు బియ్యం సేకరణకు కేంద్రం అనుమతి తెలిపింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం పంపించింది. 2021-22 సంవత్సరంలోని యాసంగి సీజనుకు సంబంధించి ఉత్పత్తి అయిన ధాన్యం విషయంలో 8 లక్షల టన్నుల బియ్యం సేకరణకు కేంద్రం ఆమోదం తెలిపింది. బియ్యాన్ని గతంలోని 6.05 లక్షల టన్నులకు అదనంగా సేకరించాలని నిర్ణయించింది. ఉప్పుడు బియ్యం సేకరణపై భారత ఆహార సంస్థ చర్యలు తీసుకుంటుందని కేంద్రం తెలిపింది.

## బిసిల విద్య, ఉద్యోగ, ఆర్థికాభివృద్ధికి లక్ష కోట్ల బడ్జెట్ కేటాయించాలి

### కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్‌తో రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య భేటీ

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 11, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం బిసిల విద్యా, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక రంగాలలో అభివృద్ధికి ఒక లక్ష కోట్ల రూపా యల బడ్జెట్‌ను కేటాయించాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణ య్య డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామన్‌కు వినతిపత్రాన్ని సమర్పించి ఆమె కార్యాలయంలో



కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామన్‌తో చర్చలు జరుపుతున్న రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య తదితరులు

అర్ధగంట సేపు ఆర్.కృష్ణయ్య చర్చలు జరిపారు. మండల్ కమిషన్ సిపార్సుల ప్రకారం కేంద్ర ఉద్యోగాలలో విద్యా సంస్థలలో రిజర్వేషన్‌లు అమలు చేయడం ప్రారంభించి మూడు దశాబ్దాలు గడుస్తున్నప్పటికి ఇప్పటి వరకు స్కాలర్‌షిప్‌లు, ఫీజుల రీయంబర్స్‌మెంట్ పథకాలు ప్రారంభించలేదని కనీసం రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలకు 60 శాతం మ్యాచింగ్ గ్రాంటు కూడా ఇవ్వడం లేదని పాఠశాల విద్యార్థులకు ఎపి ప్రభుత్వం అమ్మఒడి పథకం కింద ప్రతి ఒక్కరికి ఏడాదికి 15 వేల రూపాయలు స్కాలర్‌షిప్ ఇస్తున్నదని, అలాగే కళాశాల విద్యార్థులకు ఏడాదికి 20 వేల రూపాయలు చెల్లిస్తున్నదని, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలు స్కాలర్‌షిప్‌లు, ఫీజుల రీయంబర్స్‌మెంట్ పథకాలు అమలు చేస్తున్నాయని, వీటికి కూడా మ్యాచీంగ్ గ్రాంట్ ఇవ్వడం లేదని విచారం వ్యక్తం చేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న ఐఐటి, ఐఐఎం చదివే విద్యార్థులకు ఫీజులు, స్కాలర్‌షిప్‌లు చెల్లించాలని కోరారు. తెలుగు రాష్ట్రాలలో మాదిరిగానే అన్ని రాష్ట్రాలలో ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థులకు గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయాలని జాతీయ బిసి కార్పోరేషన్‌కు నియమనిబంధనలను సడలించాలని కుల వృత్తులు, చేతి వృతుల వారికి స్వయం ఉపాధి పథకాలు, చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటుకు ప్రతి కుటుంబానికి 10 లక్షలు మంజూరు చేయాలని, ప్రతి జిల్లాలో బిసి స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేయాలని ఆర్.కృష్ణయ్య కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు.

**పది రోజులపాటు ఉద్యమం తాత్కాలికంగా ముగింపు**

బిసిలకు చట్టసభలలో రిజర్వేషన్‌లు కల్పించడానికి పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టాలని తమ సంఘం గత 10 రోజులుగా వేలాది మందితో న్యూఢిల్లీలో ధర్నాలు, ప్రదర్శనలు, దీక్షలు, పార్లమెంట్ ముట్టడి వంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, తాత్కాలికంగా ముగింపు చేయడం జరిగిందని ఆర్.కృష్ణయ్య తెలిపారు. అన్ని పార్టీలు డిఎంకె, అన్నాడిఎంకె, తృణమూల్ కాంగ్రెస్, కాంగ్రెస్, వైఎస్ఆర్‌సిపి, టిడిపి, టిఆర్‌ఎస్, సిపిఐ, సిపిఎం, బిఎస్‌పి, జనతాదళ్, బిజెపి, బిజెడి, పిఎంకె తదితర పార్టీలకు చెందిన నాయకులను కలిసి బిసిల డిమాండ్లను పరిష్కరించాలని కోరామన్నారు.

## కాంగ్రెస్ బలపడుతోందని టిఆర్ఎస్, బిజెపిలకు భయం



- ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కిగౌడ్

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త** : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలపడు తుందని తెలంగాణలో తిరిగి అధికారంలోకి వస్తుందని టిఆర్‌ఎస్, బిజెపి పార్టీలు బలపడు తున్నాయని ప్రచార కమిటీ పార్టీలు బలపడు తున్నాయని ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కిగౌడ్ అన్నారు. గురువారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లా డారు. వరంగల్ రాహుల్ గాంధీ సభ తరువాత యువత కాంగ్రెస్ పార్టీ వైపు పెద్ద ఎత్తున ఆకర్షితమవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి రాకుండా అడ్డుకనేందుకు బిజెపి, టిఆర్‌ఎస్ కుట్ర చేస్తున్నాయన్నారు. మొన్నటి వరకు ముందస్తు ఎన్నికల హడావుడి చేసి, ఉన్నట్టుండి మునుగోడు ఉప ఎన్నికను తీసుకుని వచ్చారన్నారు.
మునుగోడు ఎన్నికల మీద చర్చించామని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తుం దని గమనించి బిజెపి, టిఆర్‌ఎస్ అడ్డుకునే కుట్రలు చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి సిఎం కెసిఆర్ ఢిల్లీకి వెళ్లారు. అక్కడ ఎవరిని కలవరు, హైదరాబాద్ వచ్చిన వెంటనే రాజగోపాల్‌రెడ్డి రాజీనామా చేస్తారు. వెంటనే ఆమోదిస్తారు ఉప ఎన్నికలు తీసుకుని వచ్చారన్నారు. ఉప ఎన్నికల తేదీని కూడా వాళ్లే ప్రకటిస్తున్నారు. ఎన్నికల కమిషన్ ఇక్కడ ఉందా? లేదా అన్నదే నా ప్రశ్న అన్నారు. కేవలం ఎన్నికల తేదీ కూడా వాళ్లే ప్రకటిస్తున్నారు, ఎన్నికల కమిషన్ ఇక్కడ ఉందా? లేదా అన్నదే నా ప్రశ్న అన్నారు. కేవలం ఐదు నిమిషాల్లోనే రాజీనామాను ఆమోదించడం జిఓ విడుదల చేయడం జరిగిందన్నారు.
కేంద్రం తీసుకునివచ్చిన విద్యుత్ సంస్కరణలపై కొట్లాడుతున్నట్లు నాటకాలాడారు. పార్లమెంటులో విద్యుత్ సంస్కరణల బిల్లు వచ్చినప్పుడు సభలో ఒక్క టిఆర్‌ఎస్ ఎంపి లేదు, ఇదే చెబుతుంది, ఇద్దరూ ఒక్కటేనన్నారు. కాంగ్రెస్ పార్టీ అడ్డుకోవడం వల్లే విద్యుత్ సంస్కరణ బిల్లు స్టాండింగ్ కమిటీ పరిశీలనకు వెళ్లిందన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి రాకుండా అడ్డుకునే కోట్లలో భాగంగానే మునుగోడు ఉప ఎన్నికను టిఆర్‌ఎస్ బిజెపిలో కుమ్మక్కై తీసుకువచ్చాయి. ఈనెల 12న మునుగోడులో పాదయాత్ర 16నుంచి మండలాల వారీగా సమావేశాలు ఉంటాయన్నారు. ఈనెల 20న రాజీవ్‌గాంధీ జయంతి, మునుగోడులోని 175 గ్రామాల్లో కాంగ్రెస్ నేతల పర్యటన ఉంటుందన్నారు. రాష్ట్ర నేతలంతా మునుగోడులో రాజీవ్‌గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొంటారన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లోని రిజర్వాయర్లలో నీటిమట్టం వివరాలు

| రిజర్వాయర్ పేరు | నిల్వసామర్థ్యం (టిఎంసి) | ప్రస్తుత నిల్వ (టిఎంసి) | ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు) | అవుట్‌ఫ్లో (క్యూసెక్కులు) |
|---|---|---|---|---|
| **కృష్ణా పరీవాహకం** | | | | |
| ఆలమట్టి | 129.72 | 114.39 | 1,56,667 | 2,00,000 |
| నారాయణపూర్ | 37.64 | 32.82 | 1,10,000 | 2,18,200 |
| ఉజ్జయిని | 117.24 | 114.24 | 26,320 | 1,064 |
| జూరాల | 9.66 | 7.39 | 2,36,000 | 2,19,810 |
| తుంగభద్ర | 105.86 | 100.60 | 1,82,816 | 1,81,249 |
| శ్రీశైలం | 215.81 | 212.44 | 4,21,694 | 4,23,857 |
| నాగార్జునసాగర్ | 312.05 | 306.10 | 4,23,857 | 4,23,857 |
| మూసీ | 4.46 | 2.86 | 5,261 | 5,261 |
| పులిచింతల | 45.77 | 38.18 | 48,897 | 73,192 |
| **గోదావరి పరీవాహకం** | | | | |
| జైక్వాడి | 102.73 | 98.31 | 11,621 | 11,621 |
| సింగూరు | 29.91 | 28.28 | 5,790 | 3,235 |
| నిజాంసాగర్ | 17.80 | 16.36 | 16,000 | 16,000 |
| శ్రీరామసాగర్ | 90.31 | 78.98 | 39,200 | 30,156 |
| మధ్యమానేరు | 27.50 | 20.37 | 6,300 | 6,297 |
| దిగువ మానేరు | 24.07 | 20.19 | 12,301 | 12,301 |
| కడెం | 7.60 | 4.83 | 5,497 | 4,233 |
| శ్రీపాద ఎల్లంపల్లి | 20.18 | 13.13 | 60,917 | 54,723 |

# బిజినెస్ గ్రూపుపై ఐటి సోదాలు, దాడులు

## రూ.56 కోట్ల నగదు.. రూ.14కోట్ల వజ్రాభరణాలు స్వాధీనం

**ముంబై, ఆగస్టు 11:** మహారాష్ట్రలోని జల్నాజిల్లాలోని ఒక బిజినెస్ గ్రూప్ సంస్థలు, యజమాని ఇళ్లపై ఆదాయపు పన్నుశాఖ దాడులుచేసింది. ఈ తనిఖీల్లో పెద్ద ఎత్తున నోట్ల కట్టలు బయటపడ్డాయి. సుమారు రూ.56 కోట్ల నగదు లభించగా లెక్కించేందుకు అధికారులకు ఏకంగా 13 గంటలు సమయం పట్టింది. దీంతోపాటు వందలకోట్ల విలువైన బినామీ ఆస్తులను అధికారులు గుర్తించారు. ఐటిశాఖ అధికారులు తెలిపిన వివరాలప్రకారం జల్నాలో స్టీల్, వస్త్రాలు, రియల్ ఎస్టేట్ వ్యాపారంచేసే ఓ సంస్థ గత కొన్నేళ్లుగా పన్ను ఎగవేతకు పాల్పడినట్లు ఆదాయపు పన్నుశాఖకు విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో ఈనెల ఒకటినుంచి 8వరకూ 260 మంది ఐటి సిబ్బంది ఐదు బృందాలుగా ఏర్పడి జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా సోదాలుచేపట్టారు. ఆ సంస్థ యజమాని ఇళ్లు కార్యాలయాల్లో తనిఖీలు జరిపారు. ఈసోదాల్లో మొత్తం రూ.56 కోట్ల నగదు రూ.14 కోట్ల విలువైన బంగారు వజ్రాభరణాలను అధికారులు జప్తుచేసుకున్నారు. ఇతర ఆస్తులకు చెందిన డిజిటల్ డేటా పత్రాలను స్వాధీనంచేసుకున్నారు. ఈ నగదు మొత్తాన్ని అధికారులు ఐటి ఆఫీసుకు తీసుకురాగా 13 గంటలకుపైగా శ్రమించి లెక్కించారట. ఈసోదాల్లో సుమారు రూ.390 కోట్లమేర లెక్కల్లోకి రాని బినామీ అస్తులను గుర్తించారు. నోట్లకట్టలకు సంబంధించిన ఫోటోలు ఇపుడు



సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. పశ్చిమబెంగాల్‌లో ఎస్ఎస్‌సి కుంభకోణంలోను మాజీ మంత్రి పార్థాచటర్జీ ఆయన సన్నిహితురాలు అర్పితాముఖర్జీ నివాసాల్లో నోట్ల గుట్టలను ఇడిగుర్తించింది. యుపిలోని కాన్పూర్‌కు చెందిన ఒక సుగంధద్రవ్యాల వ్యాపిర ఇంట్లోకూడా నోట్ల గుట్టలు బయటపడిన ఘటన అప్పట్లో సంచలనం కలిగించింది. తాజాగా మహారాష్ట్రలోనూ ఇలా నోట్లగుట్టలు కనిపించాయి.



రాష్ట్ర న్యాయవిభాగం కార్యదర్శి నందికొండ నర్సింగరావు గురువారం మర్యాద పూర్వకంగా సిఎం కెసిఆర్‌ను కలుసుకున్న దృశ్యం, చిత్రంలో మంత్రి ఇంద్రకరణ్ తదితరులు

# లంకల్లో వరద కన్నీళ్లు

**నరసాపురం - ప్రభాతవార్త :** జులై నాటి వరద చారికలు చెరిగిపోకముందే మళ్లీ లంకల్లో వరద కన్నీళ్లు ముంచుకొచ్చాయి. పశ్చిమలో వశిష్ట పరివా హక ప్రాంతంలోని లంకలతోపాటు పలు పల్లపు ప్రాంతాలు వరదగోదావరికి ముంపులో పడ్డాయి. జూలై 15 తరువాత వచ్చిన వరదలతో అంతా అల్ల కల్లోలమైంది. పునరావాస కేంద్రాల నుండి ఇప్పుడిప్పుడే ఆవాసాలకు వెళుతున్న లంక ప్రజలకు వరద వెన్నంటేవున్నట్లు తరుముకొచ్చింది. ధవళేశ్వరం వద్ద రెండో ప్రమాద హెచ్చరికను జారీచేసింది. సముద్రంలోకి సాయంత్రానికి దాదాపు 15 క్యూసె క్కుల నీరును విడుదలచేస్తున్నారు.గౌతమి, వశిష్ట, వైనతేయ నది ప్రవాహంతో బంగాళాఖాతం కూడా పూర్తిగా వరదనీటితో రోజురోజుకూ పోటెత్తుతోంది. దీంతో అమావాస్య పౌర్ణమిలకు సముద్రపు నీరు అంతర్వేది పెదమైనవానిలంక తూర్పుతాళ్లు, ఏటి మొగ, మోళ్లపర్రు పేరుపాలెం ప్రాంతాల్లో వంద నుండి 300 మీటర్ల వరకు ముందుకు వచ్చింది. జూలై వరదలతో సముద్రంలోకి దాదాపు 1300 టిఎంసిల నీరు చేరింది.

మళ్లీ వరదలు రావడంతో పెనుగొండ, సిద్ధాంతం, పోడూరు, ఆచంట, యలమంచిలి, నరసాపురం మండలాల్లో గ్రామాలు వరదకు ముంపులో పడుతు న్నాయి. వేలాది యకరాల చేలు నష్టపోగా సరిపల్లి, మాధవాయపాలెం, చినమామిడిపల్లి, నవ రసపురం, మల్లవరం గ్రామాల్లో అసలు సార్వాపంట పూర్తిగా లేకుండాపోయింది. ఈ రోజుకూ ఈ గ్రామాల్లో 2 నుండి 4 అడుగులు లోతు నీరు చేలల్లోవుంది. పొన్నపల్లి వద్ద 200 మీటర్ల మేర ఏటిగట్టు గండిపనులు రూ.59 లక్షలతో ముమ్మరంగా చేస్తున్నారు. మళ్లీ వరదలు రావడంతో ఈ పనులకు అంతరాయం ఏర్పడింది. కనకాయలంక, మర్రిలంక, అయోధ్యలంక, లక్ష్మీపురం, బాడవ, యలమంచిలిలంక తదితర గ్రామాలు పూర్తిగా ముంపుబారిన పడ్డాయి. వరద తగ్గింది కదాని మళ్లీ లంకల్లో పనులు ప్రారంభించేసరికి రెండో వరద తరుముకొచ్చింది. ఓ వైపు భారీవర్షాలతో జిల్లాల్లో యనమదుర్రు, తమ్మిలేరు, పొంగి ప్రవహిస్తున్నాయి. మాధవాయపాలెం, సరిపల్లి, దర్బరేవు, కాజ, నక్కలకాలువ, నత్తలావ, వెస్ట్ కుక్కులేరు డ్రయిన్‌లు వరదనీటికి పోటెత్తి మళ్లీ గ్రామాలపై విరుచుకుపడుతోంది. జూలై వరదను దాటివస్తుందా..? రెండు మూడు రోజుల్లో శాంతిస్తుందని ప్రజలు చర్చిస్తున్నారు. గత వరదకన్నా మరింత భీకరంగావుంటే ముంపు గ్రామాల్లో జనజీవనం పూర్తిగా అస్తవ్యస్థంగా మారుతుందని ఆందోళన చెందుతున్నారు.

# మాటలే తప్ప..చేతల్లో కానరాని కెసిఆర్ ప్రభుత్వం



బహిరంగ సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి చీఫ్ బండి సంజయ్

## ● బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

**రామన్నపేట, ఆగస్టు 11 ప్రభాతవార్త:** మాటల్లోనే కాని ఇచ్చిన హామీలను అమలుచేడంలో కేసిఆర్ ప్రభుత్వం విఫలమైందని బిజెపి రాష్ట్ర అద్యక్షులు బండి సంజయ్ తీవ్రస్థాయిలో ఆరోపించారు.బండి సంజయ్ చేపట్టిన మూడో విడత ప్రజా సంగ్రామ యాత్ర గురువారం రామన్నపేట మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్బంగా నాయకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని పూలమాలలు శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.యాత్రలో భాగంగా రైతులు, చిరుద్యోగులు, చేనేత కార్మికులను పరామర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే తహశీల్దార్ కార్యాలయం ఎదుట విఆర్ఎలు చేపట్టిన సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపారు.మండలకేంద్రంలోని జ్యోతిబాపులే విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పి ంచారు.అనంతరం సుభాష్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలను మోసగించి కేసిఆర్ కుటుంబ పాలన సాగిస్తున్నారని , కుటుంబసభ్యులకు కమిషన్లు కాంట్రాక్ ఇస్తేనే పనులు చకచకా జరుగుతాయని విమర్శించారు.కేసిఆర్ ప్రభుత్వం మాటల్లో ఉంది కాని చేతల్లో శూన్యమని, పేదలపట్ల కేసిఆర్ సర్కార్ కపట ప్రేమ చూపుతూ అరాచక పాలన సాగిస్తుందని పేర్కొన్నారు.తెలంగాణలో నిజాం పాలనను తలపిస్తున్న ఖాసిం చంద్రశేఖర్ రజ్వీ అని నామకరణం చేశారు.సర్కార్‌కు ఎదురు తిరిగితే జైలుకు పంపుతారనే భయాన్ని ప్రజల్లో కలిగిస్తూ పాలన కొనసాగిస్తున్నారని ఆరోపించారు.పెట్రోల్ డీజిల్ దరలు తగ్గించాలని కాంగ్రెస్ నాయకులు మాట్లాడడం సిగ్గుచేటని, 30 రూపాయలు కమీషన్ తీసుకున్న కేసిఆర్ సర్కార్ దానికి బదులు చెప్పాలని సవాల్ విసిరారు. ఎంతోమంది ఆత్మబలిదాన మూలంగా సాధించుకున్న తెలంగాణలో కేసిఆర్, కేటిఆర్‌లు ఉద్యమం చేశారా అని ప్రశ్నించారు.రైతులకు గిట్టుబాటు ధర కల్పించి, పంచాయతీలకు ఆర్థిక సంఘం నిధులు, రైతు వేదికలు, స్మశానవాటికల పేరిట కోట్లాది రూపాయలు మంజూరు చేసిన ఘనత ప్రదాని నరేంద్ర మోడీకి దక్కుతుందని అన్నారు.నిరుద్యోగులకు భృతి, ఇంటికో ఉద్యోగం ఇస్తానన్న కేసిఆర్ ఈ నాడు మాట్లాడకపోవడం హాస్యాస్పద మన్నారు.ప్రభుత్వానికి వారదిగా ఉన్న వీఆర్ఎలు పంచాయతి సిబ్బంది పట్ల చూపడం తగదని వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు.ఆదిలాబాద్ ఎంపి సోయం బాబురావు మాట్లాడుతూ గత తొమ్మిది రోజులుగా బిజేపి రాష్ట్ర అద్యక్షులు బండి సంజయ్ వర్షాన్ని సైతం లెక్కచేయ కుండా ప్రజా సంగ్రామ యాత్ర నిర్వహించడం అభినందనీ యమన్నారు.అయన యాత్రకు ప్రజలు వెన్నుదన్నుగా నిలవాలని పిలుపునిచ్చారు.నిరుద్యోగులపట్ల కపట ప్రేమను చూపుతూ మోసపూరిత ప్రకటనలు చేస్తున్న కేసిఆర్ సర్కారును గద్దె ది ంచకపోతే ప్రజలను నట్టేట ముంచుతారని తెలిపారు.రైతులు చేనేతలు దళితుల కోసం పాటుపడుతున్న ఏకైక ప్రభుత్వం నరేంద్రమోడి ప్రభుత్వం అని,ప్రజా సంక్షేమం కోసం భారిగా నిధులు వెచ్చించిన ఘనత ప్రదానిమంత్రి మోడీకే దక్కిందని తెలిపారు. ఈసందర్బంగా మండలానికి విచ్చేసిన బిజేపి రాష్ట్ర అద్యక్షులు బండి సంజయ్‌ని సంగిల్ విండో డైరెక్టర్, బిజేపి నాయకులు గజమాలతో సత్కరించి దట్టిని కట్టారు.ఈ కార్యక్రమంలో బిజెపి అద్యక్షులు శ్యాంసుందర్‌రావు,రాష్ట్ర ప్రదాన కార్యదర్శి బంగారు శృతి, ఆలేరు మాజి ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్, ప్రదాన కార్యదర్శి నకిరేకంటి మోగులయ్య తదితరులు పాల్గొన్నారు.

### ప్లకార్డులతో కాంగ్రెస్ నేతల నిరసన

పెంచిన డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టి ఆద్వర్యంలో నాయకులు గురువారం ప్లాట్ కార్డులతో స్థానిక సుభాష్ సెంటర్‌వద్ద నిరసన తెలిపారు.పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని నాయకులను స్టేషన్‌కు తరలించారు.నిరసన తెలిపిన వారిలో మాజి ఎంపిటిసి సాల్వేరు అశోక్, పట్టణ అద్యక్షులు ఎండి జమీరుద్దీన్, నాయకులు ఎజాస్, మహబూబ్ అలి తదితరులు పాల్గొన్నారు.

# కొత్తకేసుల కంటే రికవరీలే ఎక్కువ

## 24 గంటల్లో 16,299 మందికి వైరస్.. 53 మంది మృతి

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** ప్రపంచదేశాలకు ధీటుగా భారత్‌లో కూడా కేసులు తగ్గినట్లే తగ్గి మళ్లీపెరుగుతున్నాయి. దేశంలో గడచిన 24 గంటల్లో 16,299 మందికి కరోనాసోకి వారిలో 53 మంది చనిపోయారు. క్రియాశీలకేసులు కూడా 3185వరకూ తగ్గాయి. రికవరీలు 19,431కేసులునమోదుకాగా కొత్తకేసులకంటే రికవరీలే ఎక్కువ ఉండటం కొంత ఊరటనిచ్చే అంశం. వీటితో దేశం మొత్తంగా కేసులు 4,42,06,996కి చేరుకోగా క్రియాశీలకేసులు 1,25,076కి పెరిగాయి. రికవరీలు 4,35,55,041గా నమోదుకాగా మరణాలు 5,26,879కి చేరాయి. కేవలం ఐదారు రాష్ట్రాల్లోనే కేసులు వెయ్యికిపైగా నమోదవుతున్నాయి. మిగిలిన15 రాష్ట్రాలవరకూ 100నుంచి 500వరకూ కేసులునమోదయ్యాయి.

క్రియాశీలకేసులు మొత్తం నమోదయిన కేసుల్లో 0.28శాతంగా ఉనానయి. జాతీయ స్థాయిలోకరోనా రికవరీరేటు 98.53శాతం కాగా మరణాలు 1.19శాతంగా ఉనానయి.

రోజువారి పాజిటివిటీరేటు 4.94శాతం కాగా వారం ప్రాతిపదికన చూస్తే 4.90శాతంగా ఉంది. దేశవ్యాప్తంగా ఇప్పటివరకూ 207.29 కోట్ల కరోనా టీకాడోసులు వేసినట్లు కేంద్రం ప్రకటించింది. బూస్టర్‌డోసులు ఇప్పటివరకూ 11.49 కోట్లవరకూ వేసినట్లు వెల్లడించింది. గడచిన24 గంటల్లోనే 25,75,389 డోసులు వేసినట్లు కేంద్ర ఆరోగ్యశాఖప్రకటించింది. ఇక రాష్ట్రాలవారీగాచూస్తే మహారాష్ట్రలో 1847కేసులునమోదయి ఏడుగురుచనిపోగా కేరళలో 1317 కేసులునమోదయి నలుగురుచనిపోయారు.

కర్ణాటకలో 1680మందికి సోకి ఐదుగురుచనిపోయారు. తమిళనాడులో 927 మందికిసోకితే ఉత్తరప్రదేశ్‌లో 923, పశ్చిమబెంగాల్‌లో 519, న్యూఢిల్లీలో 2146 కేసులునమోదయి ఎనిమిది మంది చనిపోయారు. ఒడిశాలో 653, రాజస్థాన్‌లో 613, గుజరాత్‌లో 678, ఛత్తీస్‌ఘర్‌లో 298, మధ్యప్రదేశ్‌లో 178, హర్యానాఈలో 1145, బీహార్‌లో 158, తెలంగాణలో 605,పంజాబ్‌లో 432, జమ్ముకాశ్మీర్‌లో 547, ఉత్తరాఖండ్‌లో 221, హిమాచల్‌ప్రదేశ్‌లో 526చొప్పున కొత్తకేసులు వెలుగులోకి వచ్చాయి. ఇప్పటికే కేంద్రం ఏడురాష్ట్రాలను అప్రమత్తంచేసింది. గ్రామీణవాతావరణంలో కేసులు మరింతగా ఉధృతం అవుతున్నట్లు గుర్తించిన కేంద్రం ఆదిశగా కఠిన చర్యలుచేపట్టాలని ఆదేశాలు జారీచేసింది.

# ఇద్దరిని హత్యచేసి గ్యాస్‌లీక్ నెపంతో తానూ ఆత్మహత్యాయత్నం

## ● భయంతో పారిపోయిన జార్ఖండ్ కార్మికుడి అరెస్టు

**హైదరాబాద్ (కుత్బుల్లాపూర్), ఆగస్టు 11, ప్రభాతవార్త:** ఇద్దరు కార్మికులను కర్రతో కొట్టి చంపిన ఓ కార్మికుడు తాను ఆత్మహత్యాహత్నానికి పాల్పడబోయి భయంతో స్వరాష్ట్రానికి పారిపోయిన ఓ హంతకుడిని జీడిమెట్ల పోలీసులు అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. హత్యలను అగ్నిప్రమాదంగా



హత్యకు సంబంధించిన వివరాలను మీడియాకు వివరిస్తున్న బాలానగర్ సహాయ పోలీసు కమిషనర్ గంగారామ్, జీడిమెట్ల సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ పవన్ తదితరులు

చిత్రీకరించినా నిజం నిప్పులాంటిదని భావించి తప్పించుకు తిరుగుతున వ్యక్తిని గురువారం విలేకరుల సమావేశంలో హాజరుపరిచారు. బాలానగర్ సహాయ పోలీసు కమిషనర్ గంగారామ్ తెఇపిన ప్రకారం వివరాలు ఈవిధంగా వున్నాయి. గతనెలజూలై 26న జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని రామిరెడ్డినగర్‌లో గ్యాస్‌సిలిండర్ పేలిన సంఘటనలో ఇద్దరు జార్ఖండ్‌కు చెందిన బీరేంద్రకుమార్, ఇబాదత్ అన్సారీ అక్కడికి అక్కడే మృతిచెందిన విషయం విదితమే. అయితే అంతకు ముందే అదేగదిలో అద్దెకుండే భువనేశ్వర్‌సింగ్‌ల మధ్య గొడవ జరగడంతో పాటు భువనేశ్వర్‌సింగ్ సంఘటన జరిగినప్పటి నుండి కరిపించకుండా పోవడంతో పోలీసులు ఆకోణంలోనుండి విచారణ ప్రారంభించారు. ఉపాధికోసం జార్ఖండ్ రాష్ట్రంనుండి జీడిమెట్లలో ఉపాధికోసం వచ్చారు. వీరిలో ఐదుగురుకి పని దొరకగా మరోనలుగురు కార్మికులకు పని దొరకలేదు. అయితే ఈవిషయంలోనే తమ స్వగ్రామానికి వెళ్ళేందుకు ఇద్దపడటంతో వీరిమద్య కాంట్రాక్టరుకు, కార్మికులకు మద్య ఘర్షన చోటుచేసుకుంది. దీనితో తీవ్ర ఆవేశంలో వీరేంద్ర కుమార్‌ను, ఇబాదత్ అన్సారీలను మునేశ్వర్ కట్టెతో కొట్టి చంపేశాడు. అనంతరం అక్కడే వున్న గ్యాస్ సిలిండర్‌ను లీక్‌చేసి తానూ చనిపోయేందుకు సిద్ధపడ్డాడు. గ్యాస్ లీస్‌చేసి రూమ్‌లో అంటించడంతో గదిలో తీవ్రంగా మంటలు అంటుకున్నాయి. దీనితో తీవ్ర భయాం దోళనకు గురైన మునేశ్వర్ గది కిటికిలోనుండి బయటకు దూకి తన స్వగ్రామానికి పారిపోయాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులకు అగ్ని ప్రమాదంపై స్థానికులు తెలిపిన వివరాలతో అనుమానంతో విచారణ ప్రారంభించగా ఉపాధిలేక ఆందోళన చెందుతున్న వీరేంద్రకుమార్, ఇబాదత్ అన్సారీలతో మునీశ్వర్‌కు ఘర్షన పడ్డారు. అయితే వీరిమధ్య జరిగిన ఘర్షణ తారాస్థాయికి చేరడంలో మునేశ్వర్ అక్కడగల కట్టెతో వీరిద్దరి తలపగలగొట్టాడు. వీనితో తీవ్ర రక్తస్రావంమధ్య వీరిద్దరు అక్కడికి అక్కడే మృతిచెందారు. ఇద్దరిని హత్యచేసిన మునీశ్వర్ తానూ ఆత్మహత్య చేసుకునేందుకు గ్యాస్ సిలిండర్‌ను లీక్‌చేసి చనిపోదామని భావించి చివరి నిమషంలో భయపడి తప్పించుకుని పారిపోయినట్లు బాలానగర్ ఎసిపి గంగారామ్ తెలిపారు. ఇదేగదిలో అద్దెకు వుటున్న ఖలీముద్దీన్, ఇమామొద్దీన్‌లు ఈ ఘర్షనతో బయపడి పక్కగదిలో దాక్కోవడంతో వీరు ప్రాణాపయం నుండి బయటపడినటు ఎసిపి గంగారామ్ తెలిపారు. ఈమేరకు జీడిమెట్ల సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ పవన్ ఆధ్వర్యంలో ఎస్ఐలు పవన్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# కోడలి తల నరికిన అత్త

## తలతో పోలీసుస్టేషన్‌కు

## రాయచోటిలో దారుణం

**రాయచోటి, ఆగస్టు 11, ప్రభాతవార్త :** సమాజంలో రోజు రోజుకూ క్రైం రేటు పెరిగిపోతోంది. బంధాలు బంధుత్వాలుకూడా పట్టించు కోవడంలేదు. తేడావస్తేచాలు ఖతం చేస్తున్నారు. తాజాగా అన్నమయ్య జిల్లా రాయ చోటి పట్టణంలో దారుణం జరిగింది. ఓ అత్త తన కోడలి తల నరికి పోలీసు స్టేషన్‌కు తీసుకుని రావడం స్థానికంగా కలకలం రేపుతోంది. రాయ చోటి కొత్తపేట రామాపురానికి చెందిన సుబ్బమ్మ గురువారం తన కోడలు వసుంధరతో ఘర్షణకు దిగింది. ఆవేశంతో కోడలి తల నరికి మొండెం నుంచి తలను వేరు చేసి రక్తం కారుతున్న తలను పట్టుకొని నడుచుకొంటూ పోలీసు స్టేషన్‌కు తీసు కెళ్లింది. ఇది చూసిన పోలీసులు ఒక్కసారిగా షాక్‌కు గురైయ్యారు.



హత్యకు గురైన వసుంధర (ఫైల్)

వసుంధర భర్త రాజా 10 సంవత్సరాల క్రితం ప్రమాదవశాత్తు మరణించడం జరిగింది. అప్పటి నుంచి వసుంధర తన చిన్నత్త సుబ్బమ్మతో కలిసి ఇద్దరు పిల్లలు ఒకే ఇంటిలో ఉండేవారు. అయితే గత కొంత కాలంగా తన కోడలు వేరొక వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకోవడంతో ఇరువురి మధ్య ఘర్షణ జరుగుతుండేది. గురువారం కూడా ఇరువురి మధ్య ఘర్షణ జరగడం, వసుంధర తన అత్తను కొట్టి చంపుతానని బెదిరించడంతో అత్త సుబ్బమ్మ తన కోడలు వసుంధర అక్రమ సంబంధం పెట్టుకొన్న అతనితో కలిసి నన్ను చంపి నాఆస్తిని స్వాధీనం చేసుకొని మనవరాళ్లను ఆనా ధలు చేస్తారనేభయంతో తనఅన్న కొడుకు అయిన చంద్రబాబుతో కలిసి కోడలు వసుంధరను అతి కిరాతకంగా గొంతు కోసి హత్య చేశారు. హత్య జరిగిన సమయంలో వసుంధర ఇద్దరు కుమార్తెలు పాఠశాలలో ఉన్నారు. అమ్మ మృతి చెందిందన్న విషయాన్ని తెలుసుకొన్న ఇద్దరు పిల్లలు తమ అమ్మ ఎక్కడ అంటూ గుండెలు బాదుకొంటూ కన్నీటి పర్యంతమయ్యారు. పదేళ్లుగా చిన్నారులు నాన్న మృతి చెందడంతో నాన్న లేని లోటును తీరుస్తూ అన్నీ తానై చూసుకొంటున్న అమ్మ కూడా దూరమవ్వడంతో ఆ బిడ్డలు అనాధలుగా మారిన ఘటన చుట్టు పక్కల వారిని కలిసివేసింది. ప్రస్తుతం సుబ్బమ్మను పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు. కోడలిని చంపడానికి కారణం ఏమిటి, అసలు ఏం జరిగింది అన్నదానిపై పోలీసులు విచారణ చేయాల్సి ఉంది. రాయచోటి పట్టణంలో ఇలాంటి సంఘటన జరగడం మొదటి సారి అని స్థానికులు చర్చించు కుంటున్నారు.

**హత్యకు వివాహేతర, ఆస్తి తగాదాలే కారణం : డిఎస్పి శ్రీధర్**

ఈ హత్య విషయం తెలుసుకొన్న డిఎస్పి శ్రీధర్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి హత్యకు వివాహేతర, ఆస్తి తగాదాలే కారణమన్నారు. పూర్తి స్థాయి దర్యాప్తు చేస్తామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట అర్బన్ సిఐ సుధారకర్‌రెడ్డి, ఎస్ఐలు, సిబ్బంది ఉన్నారు.

# 19న టిఆర్ఎస్ భారీ సభ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 11:** కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన తర్వాత రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారిపోతున్నాయి. మునుగోడు ఉప ఎన్నికలో గెలిచి సత్తా చాటాలని అధికార పార్టీ టిఆర్ఎస్,బిజెపి,కాంగ్రెస్‌తో పాటు ఇతర పార్టీలు కూడా భావిస్తున్నాయి. ఇందులో భాగంగానే అన్ని పార్టీలు ఇప్పుడు మునుగోడు నియోజకవర్గంపై ప్రత్యేకంగా ఫోకస్ చేశాయి. తాజాగా టిఆర్ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కెసిఆర్ ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులతో ప్రగతి భవన్‌లో సమావేశమయ్యారు. మునుగోడు ఉపఎన్నికపై జిల్లా మంత్రి జగదీష్‌రెడ్డి,ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌తో సిఎం కెసిఆర్ చర్చించారు. ఉప ఎన్నికలో అనుసరించాల్సి న వ్యూహాలపై మాట్లాడారు. గ్రౌండ్ లెవల్‌లో పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయనే దానిపై సిఎం కెసిఆర్ పార్టీ నేతలతో ఆరా తీశారు. ఉపఎన్నికలో టిఆర్ఎస్ తరఫున ఎవరిని బరిలో దింపితే గెలుస్తారు? ఎవరికి విజయావకాశాలు ఉన్నాయి? అనే వివరాలపైనా ఆరా తీశారు. టిక్కెట్ ఎవరకి ఇచ్చినా అందరే కలిసి కష్టపడి పని చేయాలని, తప్పనిసరిగా మునుగోడు ఉప ఎన్నికలో గులాబీ జెండా ఎగుర వేయాలని నాయకులను సిఎం కెసిఆర్ ఆదేశించారు.

మరోవైపు కేబినెట్ భేటీకి ముందు మునుగోడు ఉప ఎన్నికపై ముఖ్యమంత్రి కెసిఆర్ ఉమ్మడి,నల్లగొండ జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులతో సమావేశం కావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

**19న టిఆర్ఎస్ బహిరంగసభ**

## అమిత్‌షా మీటింగ్ కంటే రెండురోజులు ముందే!

## హడావుడి లేకుండా సైలెంట్‌గా ప్రచారం చేసేలా ప్లాన్

మరోవైపు ఈనెల 21న మునుగోడులో బిజెపి భారీ బహిరంగసభ ఏర్పాటు చేసింది. దీనికి అమిత్‌షా హాజరుకానున్నారు.

అయితే,బిజెపి సభ కంటే ముందే సభ ఏర్పాటు చేయాలని టిఆర్ఎస్ నిర్ణయం తీసుకుంది. 19వ తేదీన సభ పెట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. భారీ బహిరంగ సభ ఏర్పాట్ల కోసమే పార్టీ ప్రతినిధులతో సిఎం కెసిఆర్ ప్రగతి భవన్‌లో సమావేశం ఏర్పాటు చేశారని తెలుస్తోంది. మొత్తంగా మునుగోడు ఉపఎన్నికలో హుజురాబాద్ తరహా ఫలితమే పునరావృతమైతే రాబోయే అసెంబ్లీ,లోక్‌సభ ఎన్నికల్లో టిఆర్ఎస్‌పై ప్రతికూల ప్రభావం పడే చాన్స్ ఉందనే ఆందోళనలో టిఆర్ఎస్ ఉన్నట్లు తెలుస్తోంది. అందుకే హడావుడి చేయకుండా సైలెంట్‌గా ప్రచారం చేసేలా ప్లాన్ సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.

### అసమ్మతి నేతలతో జగదీశ్‌రెడ్డి చర్చలు

బుధవారం రాత్రే ఉమ్మడి నల్గొండ ప్రజాప్రతినిధులతో సిఎం కెసిఆర్ భేటీ కావాల్సి ఉంది. అయితే,టిఆర్ఎస్ సీనియర్ నేత,మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి మునుగోడు టిక్కెట్టు ఇవ్వొద్దని ఆయనకు వ్యతిరేకంగా ఉన్న నేతలు డిమాండ్ చేశారు. దీంతో అసమ్మతి నేతలను హైదరాబాద్‌కు పిలిపించి దాదాపు 3 గంటల పాటు జిల్లా మంత్రి జగదీశ్‌రెడ్డి చర్చించారు. ఆ తర్వాత వారిని ప్రగతి భవన్‌కు తీసుకెళ్లారు కానీ, సిఎం కెసిఆర్ తర్వాత కలుద్దామని చెప్పడంతో తిరిగి వెళ్లిపోయారు. మరోవైపు బుధవారం రాత్రి మునుగోడు నియోజకవర్గానికి చెందిన టిఆర్ఎస్ ఎంపీటీసీలు, జెడ్పీటీసీలతో మంత్రి జగదీశ్‌రెడ్డి సమావేశమైన విషయం తెలిసిందే. ఆ సమావేశం ముగిసిన అనంతరం జగదీశ్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... మునుగోడు టిఆర్ఎస్‌లో అసంతృప్తులు లేరు అని చెప్పారు. మునుగోడులో టిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ అభ్యర్థి 50వేల మెజారిటీతో గెలవబోతున్నారని మంత్రి జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు.


తెలంగాణ ప్రభుత్వం

**మునిసిపల్ కమిషనరు: తిరుమలగిరి**

**'ఇ'ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన**

**(సంక్షిప్త టెండరు ప్రకటన)**

టెండరు ప్రకటన నం. Lr.No.MCT/E1/PP/14/2022-23, తేదీ: 11.08.2022

తిరుమలగిరి మునిసిపాలిటీ యందు రూ.35.30 లక్షల వ్యయంతో 4 నెం.ల పనులకుగాను తెలంగాణ ఇ-ప్రొక్యూర్‌మెంటుపై ఆన్‌లైన్ టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి. టెండరు షెడ్యూలు తేదీలు క్రింది విధంగా గలవు. షెడ్యూలు అమ్మకానికి ప్రారంభ తేదీ: 12.08.2022న ఉ.11.00గం.లు. షెడ్యూలు అమ్మకానికి ముగింపు తేదీ: 19.08.2022 ఉ.11.00 గం.లు.ఇతర వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంటు మార్కెట్‌ప్లేస్ "www.eprocurement.gov.in" పై చూడవచ్చును. బిడ్‌లను ఆహ్వానించు అధికారి మునిసిపల్ కమిషనరు, తిరుమలగిరి మునిసిపాలిటీ.

సం/-. కమిషనరు, తిరుమలగిరి మునిసిపాలిటీ.

DIPR.No.5531-PP/CL/Advt/1/2022-23 తేదీ: 11.08.2022

## 'జిన్నా' ఫస్ట్‌లుక్ సన్నీలియోన్ పోస్టర్




బాలీవుడ్‌లో మోస్ట్ హ్యాపెనింగ్ స్టార్ హీరోయిన్ సన్నీలియోన్ తెలుగులో పూర్తిస్థాయిలో నటిస్తున్న చిత్రం జిన్నా.. ఈచిత్రం యూనిట్ అమె ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది.. ఈచిత్రంలో సన్నీలియోన్ పాత్ర ఏంటి? అమె ఎలా నటి స్తుందో తెలుసు కోవాలని అభిమానులు ఆసక్తిగా ఉన్నారు.. ఈసందర్భంగా కొత్త లుక్ పోస్టర్ మీడియాలో విపరీతమైన బజ్ క్రియేట్ చేస్తోంది.. ఈషాన్ పూర్య దర్శకత్వం వహించిన ఈచిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే రచయిత అయిన కోన వెంకట్ అందిస్తున్నారు.. ఈచిత్రంలో హీరో మంచు విష్ణు సరసన సన్నీలియోన్, తెలుగు ప్రేక్షకులకు సుపరిచితురాలైన మరో డైనమిక్ హీరోయిన్ పాయల్ రాజ్‌పుత్ కూడ స్క్రీన్ షేర్ చేసుకుంటోంది.. తెలుగు, తమిళ, మలయా ళం, హిందీలో నాలుగు భాషల్లో రూపొందుతున్న ఈచిత్రాన్ని అవా ఎంటర్‌టైన్‌మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ సంయు క్తంగా నిర్మిస్తున్నాయి... కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా రూపొం దుతున్న జిన్నా మంచి బజ్‌ను సొంతం చేసుకుం టోంది.. ఇన్‌స్టాగ్రామ్‌లో హీరో విష్ణుతో సన్నీలియోన్ రీల్స్, విష్ణు ఆయన బృందంతో సన్నీ ఓ చమత్కార రీల్స్ విడుదల చేసి ప్రేక్షకులను ఆలరించారు.. అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్నారు..

## 'ప్రేమదేశం' టీజర్‌కు స్పందన

సిరి క్రియేటివ్ వర్క్స్ పతాకంపై త్రిగున్, మేఘా ఆకాష్ జంటగా నటిస్తున్న చిత్రం ప్రేమదేశం.. ఈచిత్రంలో అలనాటి అందాల తార మధుబాల ప్రత్యేకపాత్రలో కన్పించనున్నారు.. కొత్త దర్శకుడు శ్రీకాంద్ సిద్ధమ్ దర్శకత్వంలో రూపొందుతోంది.. యువ పాషనేట్ శిరీష సిద్ధమ్ నిర్మిస్తున్నారు.. ఈచిత్రంలోని పాటలకు, ఇటీవల విడుదలైన టీజర్‌కు ప్రేక్షకుల నుంచి అనూహ్య స్పందన వచ్చిందని యూనిట్ తెలిపింది..



ఈసందర్భంగా యూనిట్ మీడియాతో మాట్లాడింది.. 1996లో విడుదలైన పెద్దహిట్ చిత్రం ప్రేమదేశం సినిమా అప్పట్లోయువతను ఆకట్టుకుందని, అయితే చాలా కాలం తర్వాత ఇపుడు అదేటైటిల్‌తో వస్తున్న ప్రేమదేశం సినిమాకు మణిశర్మ సంగీతం అందిస్తున్నారు.. కాగా టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది.. ఇందులోని పదములే లేవుపిల్ల ..అనే పాట కూడ అన్ని మాధ్యమాల్లో టాప్ చార్ట్‌బస్టర్‌గా నిలిచింది.. ఇందులో నించిన వారందరూ కొత్తవారైనా చాలా చక్కగా నటించారని మేకర్స్ తెలిపారు.. టీజర్‌ను చూస్తే చాలా ఫ్రెష్‌గా కాన్ఫిడెంట్‌గా అట్రాక్టివ్‌గా అన్పిస్తుందన్నారు.. మేఘా ఆకాష్ అందం, మిగతా నటీనటుల కొత్తదనం, మణిశర్మ సంగీతం గారి పాత్రలు, ఛాయాగ్రహకుడి పనితనం, కొత్త దర్శకుడైనా కూడ ఔట్ అండ్‌అవుట్ యూత్‌నుల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిస్తున్న ఈచిత్రం ఫ్యామిలీ ఆడియెన్స్ అందరినీ కచ్చితంగా అలరిస్తుంది... కాలేజ్ బ్యాక్‌డ్రాప్‌తో చిత్రీకరించబడుతున్న ఈసినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకని సెప్టెంబర్‌లో విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.




## 'లెహరాయి' పాట విడుదల



ప్రముఖ నిర్మాత బెక్కం వేణుగోపాల్ సమర్పనలో ఎస్ఎల్ఎస్ మూవీస్ నిర్మాణ సంస్థలో యంగ్ టాలెంటెడ్ హీరో రంజిత్, సౌమ్య మీనన్ హీరోహీరోయిన్లుగా , ధర్మపురి ఫేం గగన్ విహారి, రావు రమేష్, సీనియర్ నరేష్, ఆలీ ముఖ్యతారాగణంగా నటిస్తున్న చిత్రం లెహరాయి.. రామకృష్ణ పరమహంస దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. మద్దిరెడ్డి శ్రీనివాస్ ఈచిత్రాన్ని నిర్మిస్తు న్నారు.. ఈచిత్రం టైటిల్ చాలా ఫేమస్ కావటం విశేషం... ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుం టోంది.. ఘంటాడి కృష్ణ ఈచిత్రంతో జికే ఈజ్ బ్యాక్ అన్నట్టు సెకండ్ ఇన్నింగ్స్‌ను స్టార్ట్ చేశారు. ఇప్పటికే ఈచిత్రం నుంచి విడుదలైన సాంగ్ మిలియన్ వ్యూస్ రాబట్టుకుంది.. ఈచిత్రం నుంచి రెండో పాటను విడుదల చేశ్వారు. ప్రముఖ సింగర్ సిద్ధ్ శ్రీరామ్ ఆలపించారు.. కాగా థర్డ్‌సింగిల్‌ను ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి విడుదల చేశారు. ఈచిత్రంలో 7 పాటలుం టాయని మేకర్స్ తెలిపారు. మంచి ఫీల్ ఉన్న కథలోచిత్రాన్ని తెరకెక్కించినట్టు తెలిపారు.. త్వరలో రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నామని మేకర్స్ వివరించారు.



వైజాగ్‌లో 'వాంటెడ్ పండుగాడు' యూనిట్ పర్యటన చిత్రం

## ఓటిటిలో రాబోతున్నన'హోలీ వుండ్'



సహస్ర సినిమాస్ ప్రై.లి. సమర్పణలో జానకి సుందర్, అమృతా వినోద్, సాబు ప్రొదిక్ ప్రధానపాత్రల్లో , సందీప్ ఆర్ మలయాళంలో నిర్మించిన చిత్రం హోలీవుండ్.. అశోక్ ఆరాన్ దర్శకుడు.. లెస్బియన్ నేపథ్యంలో రూపొందిన ఈ సైలెన్స్ సినిమా ఎన్నో కాంట్రవర్సీల మధ్య ఈనెల 12న ఎస్ఎస్ ఫ్రేమ్స్ ఓటిటి ద్వారా గ్రాండ్‌గా విడుదల కానుంది.. ఈసందర్భంగా నిర్మాత సందీప్ ఆర్ మాట్లాడారు.. చిన్నప్పటి నుంచి కలిసి పెరిగిన ఇద్దరు అమ్మాయిలు, కొంతకాలంగా కలిసి ఉండటంతో వారిద్దరి మధ్య సెక్స్‌ఫీలింగ్స్ కలుగుతాయని, సృష్టికి విరుద్ధంగా వారు లైంగిక సంతృప్తి చెందుతుంటారని ఈనేపథ్యంలో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి.. అన్నది సినిమా అన్నారు.. డీప్ ప్రేమలో ఉన్న ఇద్దరు ఆడవాళ్లు , ఇద్దరు మగవాళ్లు శృంగారంలో పాల్గొనటం తప్పుకాదు..అనే అంశాన్ని ఈసినిమాలో చూపిస్తున్నామని అన్నారు. మా సినిమా ఎన్నో వివాదాల్లో చిక్కుకుని, వాటన్నింటినీ దాటుకుని ఈనెల 12న ఎస్ఎస్ ఫ్రేమ్స్ ఓటిటి ద్వారా రిలీజ్ చేస్తున్నామని తెలిపారు.. మాటలు లేని ఈ సైలెన్స్ బెస్బియన్ సినిమా అందరినీ ఆకట్టుకుంటుందని నమ్ముతున్నామని అన్నారు.

## 'ఛాంగురే బంగారు రాజా'



మాస్ మహారాజా రవితేజ ఇటీవల తన సొంత ప్రొడక్షన్ బ్యానర్ ఆర్‌టి టీమ్ వర్క్స్‌ను ప్రారంభించిన సంగతి తెలిసిందే.. ప్రతిభావంతులైన ఫిల్మ్‌మేకర్స్, కొత్త నటీనటులను ప్రోత్సహించటానికి కంటెంట్ ప్రాధాన్యత గల చిత్రాలను నిర్మించటానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ బ్యానర్ నుంచి ప్రొడక్షన్ నెంబర్4గా చాంగురే బంగారు రాజా.. అనే కొత్త చిత్రం రూపొందుతోంది.. క్రైమ్ కామెడీగా తెరకెక్కుతున్న ఈచిత్రానికి సతీష్ వర్మ దర్శకత్వం వహిస్తున్నారు. కార్తీక్ రత్నం ప్రధాన పాత్రలో నటిస్తున్నారు.. కుషిత కల్లపు హీరోయిన్‌గా నటిస్తోంది.. సత్య అక్కల, రవిబాబు, ఇతర ముఖ్యతారాగణం. సెప్టెంబర్ నుంచి ఈచిత్రం రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది.. టైటిల్ పోస్టర్‌లో కార్తీక్ రత్నం రెండు భిన్నమైన ఎక్స్‌ప్రెషన్స్ ఇవ్వటం ఆకట్టుకుంది.. తాజాగా చిత్రం ప్రారంభమైంది.. తొలి సన్నివేశానికి రవితేజ క్లాప్ బోర్డును ఇవ్వగా, హీరో విష్ణు విశాల్ కెమెరా స్విచ్చాన్ చేశారు.. బివిఎస్ రవి, దర్శకుడు సుధీర్‌బాబు స్క్రిప్టు అందించారు. తొలి సన్నివేశానికి రవిబాబు గౌరవ దర్శకత్వం వహించారు.. శ్వేత కాకర్లపూడి, షాలిని నంబు క్రియేటివ్ ప్రొడ్యూసర్స్‌గా ఫ్రేమ్ బై ఫ్రేమ్ పిక్చర్స్‌తో కలిసి ఈచిత్రాన్ని రూపొందించనున్నారు.. కృష్ణ సౌరభ్ సంగీతం అందిస్తున్నారు.




## తెలుగు టెలివిజన్ అండ్ డిజిటల్ మీడియా రైటర్స్ నూతన కార్యవర్గం



తెలుగు టెలివిజన్ అండ్ డిజిటల్ మీడియా రైటర్స్ నూతన కార్యవర్గప్రమాణ స్వీకారం మహోత్సవం ఫిలిం ఛాంబర్ హాలులో ఘనంగా జరిగింది.. ఆహ్లాదభరిత వాతా వరణంలో సంస్థ ఫౌండర్ ప్రెసిడెంట్ నాగ బాల సురేష్ పర్యవేక్షణలో జరిగింది. ఎన్నికల అధికారిగా సీనియర్ న్యాయవాది కెవిఎల్ నరసింహారావు వ్యవహరించారు. నూతన కార్యవర్గం వివరాలు.. అధ్యక్షునిగా బాబా ఫ్రక్రుద్దీన్, జనరల్ సెక్రటరీగా కె.నరేం దర్‌రెడ్డి, ట్రెజరర్‌గా డి.మహేందర్‌వర్మ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా త్యాగరాజు మలిగ, వైస్ ప్రెసిడెంట్‌గా ఓం ప్రకాష్ మూర్తి, వైస్ ప్రెసిడెంట్‌గా శ్రీరామ్ దాత్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్‌గా జె.చిత్తరంజన్‌దాస్, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్‌గా సుహాస్, జాయింట్ సెక్రటరీగా రాపోలు దత్తాత్రి, ఆర్గనైజింగ్ సెక్రటరీ లుగా చెల్లి స్వప్న, ఆర్డీఎస్ ప్రకాష్, ప్రిన్సిపల్ సెక్రటరీలుగా సత్య తుమ్మల, మహతి ప్రమాణ స్వీకారం చేశారు. ఇసి మెంబర్లుగా సి.శశిబాల, డి.శ్రీనివాసరాజు, ఐ.సతీష్‌కుమార్, కె.విశ్వనాధ్, ఎం.ఫణికమార్, శ్రీనివాస్ నలబోజు, సాధనాల వెంకట స్వామినాయుడు, లక్ష్మీనా రాయణ శ్రీ రామోజు ప్రమాణస్వీకారం చేశారు. తెలుగు టివి ఫెడరేషన్ అధ్యక్షుడు రాకేష్ హాజరయ్యారు.. ముఖ్యఅతిథులుగా విజన్ వివికె సంస్థల అధినేత విజయ్‌కుమార్, ప్రముఖ మాటల రచయిత బుర్రా సాయిమాధవ్ పాల్గొన్నారు.

## సీరియల్స్‌తోనే కెరీర్ స్టార్ట్



మృణాల్ ఠాకూర్.. ఒకే ఒక్క సినిమాతో క్రేజీభామగా మారింది.. ఇపుడు ఈమెకు ఆఫర్స్ వచ్చిపడుతున్నాయని తెలుస్తోంది..ఇటీవల విడుదలైన సీతా రామ్ సినిమా కంటే ముందుగా ఆమె తెలుగులోకి రావటం అనేది ఆసక్తి కరమైన విషయం..ఓ డబ్బింగ్ సీరియల్‌లో చిన్న తెరపై కన్పించింది.. ఆమె తన కెరీర్‌ను టివి సీరియల్స్‌తోనే ప్రారంభించింది.. డైలీ సీరియల్స్‌లో నటించి గుర్తింపు పొందింది.. ఇపుడు తాజాగా బాలీవుడ్‌లో తన లక్‌ను పరీక్షించుకుంది.. పలు హిందీ సినిమాల్లో నటించింది.. కాగా జర్సీ హిందీ రీమేక్‌లో ఆమె నటించిన సంగతి తెలిసిందే.. అయితే తెలుగులో తొలి సినిమాతోనే హీరోయిన్‌గా మంచి మార్కులు సాధించిందని అంటున్నారు..

# మార్కెట్లో సరికొత్త రాఖీలు

ఏటా రాఖీ పండగొస్తుందనగానే.. కొన్ని వారాల ముందు నుంచే మార్కెట్లో విభిన్న రాఖీలు దర్శనమిస్తుంటాయి. అయితే ఒకప్పుడు రాఖీ అంటే మణికట్టు నిండుగా ఉన్న డిజైన్‌ని ఎంచుకోవడానికే ఆసక్తి చూపేవారు. కానీ ప్రతి అంశంలోనూ వైవిధ్యానికి ప్రాధాన్యమిచ్చే ఈ కాలపు అమ్మాయిల రాఖీల విషయంలోనూ వెరైటీగా ఉండాలనే ఆలోచిస్తున్నారు. అందుకు



అనుగుణంగానే ఏటికేడు సరికొత్త రాఖీలు మార్కెట్లో సందడి చేస్తున్నాయి. ఇక పర్యావరణ హితాన్ని కోరుకునే వాళ్ల కోసం ఎకో-ఫ్రెండ్లీ రాఖీలు సైతం మార్కెట్లో కొలువుదీరాయి. ఈ క్రమంలో వెదురు, ఆవు పేడ, చెక్క.. వంటి వస్తువులు




ఉపయోగించి విభిన్న ఆకృతులు, డిజైన్లలో రూపుదిద్దుకున్న రాఖీలు ఆకట్టుకుంటున్నాయి. ఇక కాస్త ఓపిక ఉన్న గృహిణులైతే.. ఇంట్లో మిగిలిపోయిన రంగు రంగుల కటపీసెస్, కుందన్లు, రాళ్లు, ప్లాస్టిక్ పూలు, రంగురంగుల దారాలతో అల్లిన అందమైన రాఖీలు తయారుచేసి తాము



ఉపయోగించుకోవడం, మార్కెట్లో విక్రయించడం పరిపాటే! ఇలా పెద్దవారికే కాదు.. చిన్న పిల్లల మనసు దోచుకునే బొమ్మల రాఖీలు, చాక్లెట్ రాఖీలు సైతం మార్కెట్లో సందడి చేస్తున్నాయి. ఇవన్నీ వద్దు.. మాకంటూ ప్రత్యేకంగా



కావాలనుకుంటే.. వ్యక్తిగత ఇష్టాయిష్టాలు, అభిరుచుల మేరకు, ఫొటోఫ్రేమ్, పేర్లతోనూ స్పెషల్‌గా రాఖీలు



తయారుచేయించుకోవచ్చు. మరి, ఈ ఏడాది రాఖీ పండక్కి సరికొత్తగా ముస్తాబై మన ముందుకొచ్చిన అలాంటి కొన్ని



రాఖీల్ని ఇక్కడ చూసేయండి. ❑

# సోదర ప్రేమకు రాఖీ పూర్ణిమ



మన భారత దేశం సాంప్రదాయాలకు పెట్టింది పేరు. ఈ సంప్రదాయాల్లో పండగలు అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. ఈ పండగల్లో శ్రావణ మాసానికి అధిక ప్రాధాన్యత ఉంది. శ్రావణ మాసం ప్రతి రోజు పండగలాగే ఉంటుంది. శ్రావణ మాసంలో వచ్చే రాఖీ పండుగ అధిక ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఈ పండగ సోదర సోదరీమణుల మధ్య ఉన్న ఆప్యాయత అనురాగాలకి ప్రతీక. దీనిని రక్షాబంధన్, రాఖీ పూర్ణిమ, శ్రావణ పూర్ణిమ అని కూడా అంటారు. ఈ పండగ అంటే పిల్లలు, పెద్దలు అందరిలో ఒకలాంటి ఉత్సాహం, ఉల్లాసం ఉరకలు వేస్తుంటుంది.

రక్త సంబంధం ఉన్నా లేకున్నా అన్నాచెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల మధ్య అనుబంధాన్ని, అనురాగాన్ని పంచే పండుగ, ఎల్లలు ఎరుగని అనురాగం, ఆప్యాయతలు, వాత్సల్యం కలకాలం ఉండాలని సోదరుడి రక్తసంబందాన్ని రక్షాబంధనంతో ముడి వేస్తూ కోరుకుంటుంది సోదరి. ఈ సోదరినే ఇంటి ఆడపడుచుగా, శక్తి స్వరూపిణి సాక్షాత్తు శ్రీ మహాలక్ష్మి ప్రతిరూపంగా భావిస్తారు భారతీయ సంప్రదాయంలో అందుకే ఆమెను తల్లిదండ్రులు మంగళ, శుక్రవారాల్లో పుట్టింటి నుండి పంపరు. అంతటి సోదరి సోదరి చేత రక్షాబంధనం కట్టించుకుంటే బాధలన్నీ తొలగి దేవతల అనుగ్రహం కలిగి సర్వజగద్రక్ష ఏర్పడుతుందనే దృష్టితో మనపెద్దలు రక్షాబంధన సాంప్రదాయానికి పెద్దపీట వేశారు. ఈ రోజు మరో ముఖ్యమైన అంశం కూడా వుంది. జంధ్యాల పౌర్ణమి కూడా ఈ రోజు. సోదరులందరు కూడా జంధ్యాలు మార్చుకుంటారు. పాత జంధ్యాలు తీసివేసి కొత్తవాటికి పసుపు, బొట్టు పెట్టి పూజలో పెట్టి, తీపి పదార్థాం నివేదన చేసి కొత్త జంధ్యం వేసుకొని తీపి పదార్థం తింటారు.

ఇంతటి ప్రాధాన్యతను సంతరించుకున్న రాఖీ పండుగకు సంబంధించి ఎన్నో పురాణ గాథలు ఉన్నాయి. వాటిలో శ్రీకృష్ణుడు- ద్రౌపది సోదర, సోదరీ ప్రేమ ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుంది. శ్రీకృష్ణుని మేనత్త సృతాదేవికి శిశుపాలుడు అనే వికృత రూపం ఉన్న పిల్లవాడు పుడతాడు. ఎవరి చేయి తగిలితే శిశుపాలుడు మామూలుగా మారిపోతాడో వారి చేతుల్లోనే శిశుపాలుడుడు మరణిస్తాడని చెప్తారు పెద్దలు. ఇలా ఉండగా ఒక రోజు సృతాదేవి ఇంటికి శ్రీకృష్ణుడు వస్తాడు. అతని చేతిలో పిల్లవాడిని పెట్టగానే చక్కని రూపంతోకి మారిపోతాడు. అది చూసి ఆ తల్లి ఆనందంతో మురిసిపోతుంది. కానీ అంతలోనే ఆ పిల్లవాడు శ్రీకృష్ణుని చేతిలోనే మరణిస్తాడు అని తలచుకొని విచారిస్తుంది. అప్పుడు ఆమె తన కొడుకుని చంపే పరిస్థితి వచ్చినా కూడా క్షమించమని వరం కోరుకుంటుంది. అందుకు కృష్ణుడు నూరు తప్పులు దాటితే మాత్రం శిక్షించక తప్పదని చెప్తాడు. పిల్లవాడు పెరిగి పెద్దవాడై రాజు అవుతాడు. దుష్ట బుద్ధిగల శివుపాలుడు అనేక దుర్మార్గాలు ఆగడాలు చేస్తుంటాడు. రాజ్యంలో అందరినీ పీడిస్తుంటాడు. చీటికిమాటికి శ్రీకృష్ణునితో గొడవలు పడుతుంటాడు. ఆఖరికి శిశుపాలుడి 100వ తప్పు పూర్తి అవగానే కృష్ణుడు శిశుపాలుని శిరస్సును






సుదర్శన చక్రంతో ఖండిస్తాడు. శిరస్సుని ఖండించే క్రమంలో కృష్ణుని వేలికి గాయమై రక్తం కారుతుంది. అప్పుడు అక్కడే ఉన్న ద్రౌపది వచ్చి ఆమె చీర కొంగును చించి కృష్ణుడి వేలికి రక్షగా చుట్టింది. దాంతో కృష్ణుడు నన్ను అన్నగా భావించి ఆదుకున్నావు కాబట్టి నీకు ఎలాంటి ప్రమాదం వచ్చినా నన్ను తలచుకో నేను వెంటనే నిన్ను ఆదుకుంటానని అభయమిస్తాడు. ఈ అద్భుత సంఘటన రక్షాబంధనానికి నాందిగా నిలిచిందని పెద్దలు చెబుతారు. ఇలా ప్రతిఫలాన్ని ఆశించకుండా ప్రేమతో స్వచ్ఛమైన మనసుతో జరుపుకుంటు ఒకరికొకరు తోబుట్టువులాంటివారేనని రక్తసంబంధం లేకపోయినా స్త్రీ పురుషుల మధ్య ప్రేమ, ఆప్యాయత, మమత అనురాగాలు ఉండాలి. ఇందుకు ప్రతీకగా సోదర సోదరీమణులు రాఖీ కట్టుకొని అభిమానాన్ని చాటుకుంటున్నారు. మన భారతీయ సాంప్రదాయం ప్రకారం స్త్రీ అంటేనే మహాలక్ష్మీ ప్రతిరూపమైన ఓ శక్తి స్వరూపిణి. తన సోదరి చేత రాఖీ కట్టించుకుంటే శ్రీకృష్ణ ద్రౌపది సోదర, సోదరీ బంధం లాగా పటిష్ఠంగా ఉంటుందని ఈ రక్షాబంధన్ సాంప్రదాయాన్ని సాంప్రదాయబద్ధంగా చేసుకుంటున్నారు. ఈ రాఖీ కట్టేముందు దేవుడి దగ్గర పెట్టి పసుపు, కుంకుమతో పూజ చేసి నివేదన సమర్పించి ఆ తర్వాత సోదరునికి రాఖీ కట్టేటప్పుడు నుదుట బొట్టు పెట్టి అక్షితలు వేయాలి. అలాగే ఈ రాఖీ కట్టేటప్పుడు కూడా 'శ్రీరామ రక్ష సర్వ జగద్రక్ష' అంటు అభిమాన ధనాన్ని కురిపిస్తూ రాఖీ కట్టాలి. ఇలా కడితే ఆప్యాయతా కుసుమాలు వికసించి వాత్సల్యపరిమళాలు వెల్లివిరుస్తాయి. ఇంత స్వచ్ఛమైన మనసుతో జరపుకునే ఈ రక్షాబంధన్ రక్త సంబంధం ఉన్నా లేకపోయినా ప్రేమ మనసుతో జరుపుకునే ఈ రక్షాబంధన్ రక్త సంబంధం ఉన్నా లేకపోయినా ప్రేమ ఆప్యాయత, మమతానురాగాలు జీవిత చరమాంకం వరకు కురిపిస్తూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరుకుంటూ..

సోదరులందరికీ రాఖీ పౌర్ణమీ శుభాకాంక్షలు.

- పింగళి భాగ్యలక్ష్మి

# వర్షాకాలంలో ఉసిరి..



- ◆ గొంతునొప్పి బాధిస్తున్నప్పుడు రెండు చెంచాల తులసిరసంలో చెంచా తేనె కలిపి తీసుకుంటే ఉపశమనం కలుగుతుంది.
- ◆ చెంచా వాములో రెండు కప్పుల నీళ్లను వేసి మరిగించి నోరు పుక్కిలిస్తే ఈ కాలంలో వచ్చే గొంతుకు సంబంధించిన సమస్యలకు దూరంకావొచ్చు.
- ◆ ప్రతిరోజు రెండు ఉసిరికాయలను తింటే, వ్యాధి నిరోధిక శక్తి పెరిగి, అనారోగ్యాలకు గురికారు.
- ◆ కప్పు నీటిలో అరచెంచా మిరియాలపొడి వేసి మరిగించిన కషాయంలో కొద్ది బెల్లం వేసి వేడివేడిగా తాగితే గొంతులో కఫం తగ్గుతుంది.
- ◆ వర్షాకాలంలో బ్రెడ్‌ను వృథాకాకూడదంటే మిక్సీలో వేసి పొడిగా చేసుకొవాలి. దీన్లోని తేమ పోయేవరకు చిన్నమంటపై వేడి చేసి ఆరనిచ్చి గాజుసీసాలో భద్రపరుచుకుంటే వేపుళ్లలో వాడుకోవచ్చు. ❑

## చెలి చిట్కా

వారంలో ఒక రోజు ఆహారంలో భాగంగా ఘనపదార్థా లను మానేసి, కేవలం ద్రవపదా ర్థాలను మాత్రమే తీసుకోవాలి. ఇలా చేస్తే, శరీరంలోని టాక్సిన్లు బయటకు పోతాయి. ఇందుకు నిమ్మరసం, మజ్జిగ, కొబ్బరి నీళ్ల, తాజా పండ్ల రసాలు తాగాలి. అలాగే పండ్లు మాత్రమే తినడం వల్ల కూడా శరీరంలో మలినాలు వెలుపలికి పోతాయి. ❑



# జుట్టుకి బలం, మెరుపు

జుట్టుకి బలం చేకూరుస్తూ, మెరిపించే సుగుణాలు గుడ్డులో పుష్కలంగా ఉన్నాయి. మరి దీన్ని ఎలా ఉపయోగించాలో తెలుసా !

- ▸ మూడు గుడ్లను పచ్చసొనతో సహా తీసుకుని నిమ్మరసం వేసి గిలకొట్టండి. దీన్ని తలకు రాసుకుని ఇరవై నిమిషాలయ్యాక కడిగేస్తే సరి. ఇది జుట్టుని బలంగా మారుస్తుంది. చుండ్రునూ తగ్గిస్తుంది.
- ▸ ఓ గుడ్డు కొట్టి దాంట్లో టేబుల్ స్పూన్ ఆవనూనె, రెండు చెంచాల కలబంద గుజ్జు వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని తలకి రాసి, గంటయ్యాక తలస్నానం చేయాలి. ఇలా తరచూ చేస్తుంటే జుట్టు రాలడం తగ్గుతుంది. మృదువుగా, నిగారింపుతో కనిపి స్తుంది.
- ▸ మర్దనా చేయండి. తరువాత చల్లని నీటితో కడిగేయండి. ఇలా చేస్తే జుట్టు బలంగా, మృదువుగా మారుతుంది. అలాగే జుట్టు చిట్లిపోయే సమస్య దూరమవుతుంది. ❑



# దీంతో అందం .. ఆరోగ్యం

రోజంతా ఉల్లాసంగా ఉత్సాహంగా గడవాలా.. మనసు ప్రశాంతంగా ఉండాలా.. మేను మెరిసిపోవాలా.. ఆరోగ్యమూ కావలంటారా.. అయితే ఉదయం లేవగానే ఈ యోగాసనాలు వేయడానికి ప్రయత్నించండి. అన్నీ మీ సొంతమవుతాయి.

**క్యాట్ కౌ..** రెండు పీలు స్తూ, పొట్టను లోపలి వైపున కు లాగాలి. ఇప్పుడు గాలి వదులు తూ తలను పైకి లేపాలి ఇలా ఇరవై సార్లు చేయాలి. ఈ ఆసనం వేయడం వల్ల మెడ భుజాలు, వెన్ను కండరాలు ఆరోగ్యంగా ఉంటాయి. నాడులు ఉత్తేజంగా మారతాయి. చాలాసేపు కూర్చొని పనిచేసేవారు దీన్ని ప్రయత్నిస్తే మంచిది. ❑

**ధ్యానం:** ఐదు నిమిషాలపాటు కళ్లు మూసుకుని ధ్యానం చేయండి. ఇలా రోజు చేస్తే ఏకాగ్రత పెరుగుతుంది. మనసు ప్రశాంతంగా మారుతుంది.

**చైల్డ్ పోజ్:** మ్యాట్‌పై మోకాళ్లను మడిచి పాదాలు పిరుదులను తాకేలా కూర్చోవాలి. ముందుకు వంటి చేతులు, తలను భూమికి తాకిస్తూ గాలి పీల్చుకోవాలి. ఈ స్థితిలో మీరు ఉండగలిగనంత సేపు ఉండాలి. ఆ తర్వాత పైకి లేచే క్రమంలో గాలిని బయటకు వదలాటి. ఇలా కనేఈసం అయిదే నుంచి పదిసార్లు చేయాలి. ఇలా చేయడం వల్ల పొట్ట తగ్గుతుంది. చర్మం కాంతు లీను తుంది.



# మృదువైన మేనికోసం..

చలిలో విసిగించే సమస్య చర్మం పొడిబారడం, మృత కణాలు పెరగడం. దీనికి విరుగుడుగా రోజూ ఈ విధంగా చేస్తూ ఉంటే సమస్యకు తగిన పరిష్కారం లభిస్తుంది.

- ▸ అరటిపండు గుజ్జు, కప్పు, పెరుగు టేబుల్ స్పూన్ తేనె, టేబుల్ స్పూన్ ఓట్స్ కలపాలి. ఈ మిశ్రమం పొడి చర్మానికి మంచి ప్యాక్ అవుతుంది. ముఖానికి, మేనికి పట్టించి, పదిహేను నిమిషాల తర్వాత వెచ్చని నీటితో శుభ్ర పరుచుకోవాలి. దీని వల్ల చర్మం నునుపుగా మారుతుంది.
- ▸ స్నానానికి ముందు టీ స్పూన్ బాదం నూనె, అర టీ స్పూన్ తేనె కలిపి ముఖానికి, చేతులకు రాసి పాదాలకు మసాజ్ చేయాలి. అలాగే స్నానం చేసేముందు అర స్పూన్ బాదం నూనె బకెట్ నీటిలో కలిపాలి. స్నానానికి సబ్బులను ఉపయోగించ కుండా రోజూ ఇలా చేస్తూ ఉంటే చర్మం మృదుత్వాన్ని కోల్పోదు.
- ▸ నూనె ఉన్న మాయి శ్చరైజర్లు వాడాలి. అలివ్ ఆయిల్, అలొవెం జెల్ సమపాళ్లలో తీసుకొని అందులో కొద్ది వెనిలా ఎసెన్స్ కలపాలి. ఈ మిశ్రమాన్ని చలికాలం మాయిశ్చ రైజర్‌గా ఉపయోగించవచ్చు.
- ▸ టీ స్పూన్ శనగపండిలో అరటీ స్పూన్ తేనె, పచ్చి పాలు, చిటికెడు గంధం పొడి కలిపి ముఖానికి రాసుకోవాలి. అరగంట తర్వాత శుభ్రపరచుకోవాలి. శరీరానికి రెండు సార్లు ఈ విధంగా చేస్తూ ఉంటే పొడిబారి ముఖచర్మం ముడతలు తగ్గుతాయి.
- ▸ చర్మం పొడిబార కుండా ఉండాలంటే మృత కణాలను తొలగిస్తూ ఉండాలి. అలాగని చర్మాన్ని మరీ రబ్ చేయకూడదు. కార్న్‌ఫ్లేక్స్‌ని పొడిచేసి అందులో తేనె, పాలు కలిపి చర్మానికి పట్టించి మర్దనా చేయాలి. మృతకణాలు తొలగిపోయి చర్మం మృదువుగా మారుతుంది. ❑



# పనులకు ఆడేంటి? మగేంటి ?

పిల్లలను ఆడ, మగ తేడా లేకుండా పెంచాలంటున్నారు నిపుణులు. ప్రస్తుతం ఇద్దరికీ సమానంగానే చదువు చెప్పించడం, ఉద్యోగర్వతలను అందించడంలో తల్లిదండ్రులు ముందడుగు వేస్తున్నారు. అయినా.. 'జెండర్ న్యూట్రల్ లైఫ్ స్కిల్స్'ను ఇంటి పనుల వంటివాటితో చిన్నప్పుడే పిల్లలకు నేర్పించాలని చెబుతున్నారు.

అన్నం తిన్న కంచం నుంచి తాగిన కాఫీ కప్పు వరకు ఇంట్లో అక్క లేదా చెల్లి కడగాల్సిందే. ఆడపిల్లలా నీకెందుకురా ఆ పనులు అంటూ అబ్బాయలను మందలించే అలవాట్లు ప్రస్తుతం కాస్తంత తగ్గాయి. అయినా ఎవరి పని వాళ్ల చేసుకోవడాన్ని బాల్యం నుంచే అలవరచడం మంచిది. ఇంట్లో ప్రతి పనినీ చేసే విధానాన్ని పిల్లలకు అలవరచాలి. అవసరం అయితే పనుల్ని విభజించి కొన్ని పనులు ఒక వారం ఒకరికి, తర్వాత మరొకరికి కేటాయించాలి. ఫలానా పని అమ్మాయిలదే అని కాకుండా ఏ పనైనా ఎవరైనా చేయొచ్చు అనే ఆలోచనాధోరణి చిన్నప్పటి నుంచే ఆడ, మగ ఇద్దరికీ అలవాటవ్వాలి. ఆడపిల్లలు, మగపిల్లలనే తేడా లేకుండా సమానంగా పనులు నేర్పించగలిగితే వారిలో పెడధోరణి కనిపించదు. వంటింట్లో... మగపిల్లలను కూరగాయలు తరగమని, ఆడపిల్లలను వారికి సాయం చేయమని చెప్పాలి. లేదా ఇద్దరినీ కలిసి వంట చేయడం నేర్చుకోమనాలి. దీంతో సమానత్వమే కాదు, పోషక విలువల గురించీ తెలుసుకుంటారు. ఆహారంపై అవగాహన తెచ్చుకుంటారు. రోజూ కనీసం అరగంటైనా వంటింట్లో పిల్లలకు అవకాశమివ్వాలి. దాని కోసం చదువు, క్రీడల సమయాన్ని సమన్వయం చేసుకోవడం నేర్పిస్తే చాలు. వంటలో కావాల్సిన నైపుణ్యాలూ వస్తాయి.

ఆర్థికపరమైన... ఇంటికయ్యే ఖర్చుల నుంచి వారి చదువుల వరకు పిల్లలకు అన్నీ చెప్పాలి. ఒక నెలకు.. వారినే ప్రణాళిక వేయమనాలి. సలహాలు మాత్రమే ఇస్తూ గమనించాలి. వారిలో ఎవరు చురుకుగా నిర్ణయాలు తీసుకుంటున్నారో, తేలికగా సమస్యలను పరిష్కరిస్తున్నారో.. గుర్తించి, మిగతా వారికి ఆ నైపుణ్యాలను అవతలివారి నుంచి నేర్పించాలి. ప్రతి అంశం ప్రతి ఒక్కరికీ తెలియాల్సిన అవసరం ఉందని చెప్పాలి. ఇవన్నీ వారిలో ఆర్థికప్రణాళికపై అవగాహనను పెంచుతాయి. సమానంగా బాధ్యతలు నిర్వర్తించే తీరు అలవడుతుంది.

మర్యాదలో.. తల్లిదండ్రులు ఒకరికొకరు గౌరవ, మర్యాదలిచ్చుకోవాలి. తల్లిని తండ్రి అగౌరవ పరచడం, మాటలతో వేధించడం వంటివన్నీ పిల్లల మనసులో ముద్రపడతాయి. ఆడపిల్లంటే గౌరవం ఉండక్కర్లేదు అనే భావం మగపిల్లల మనసులో పేరుకుపోయే ప్రమాదం ఉంది. ఆ తర్వాత వాళ్ల కూడా తల్లినే కాదు. బయటి అమ్మాయిలను కూడా అగౌరవపరచడానికి వెనుకాడరు. అలాకాకుండా పెద్దవాళ్ల మంచి ప్రవర్తన ప్లిలకు పాఠాలుగా మారితే, వారు శారీరక, మానసిక వికాసం పొందుతారు. మంచి వ్యక్తులుగా ఎదుగుతారు. ❑






# దక్షిణాఫ్రికా టి20 లీగ్‌కు ఎంఎస్‌ధోనీ

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ తరహాలో దక్షిణాఫ్రికా వేదికగా జరుగుతున్న టి20 లీగ్‌లో టీమిండియా మాజీ కెప్టెన్, సిఎస్కే సారథి మహేంద్రసింగ్‌దోని బరిలోకి దిగుతున్నాడు. సిఎస్‌కే మేనేజ్‌మెంట్ ఈసఫారీ లీగ్‌లో జోహాన్స్‌బర్గ్ ఫ్రాంచైజీని కొనుగోలుచేసింది. ఆజట్టుకు ధోనీ మెంటార్‌గా వ్యవహరించే అవకాశాలున్నాయి. అదికూడా బిసిసిఐ తీసుకునే నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. లీగ్‌లోపాల్గొనేందుకు భారత ఆటగాళ్లకు ఎన్ఓసి లభిస్తే ధోనీకూడా ప్లేయర్‌గా ఆడతాడు. అలాకాదని మెంటార్‌గా అవకాశమిస్తే జట్టుకు మార్గదర్శిగా ఉంటాడని సిఎస్‌కె అధికారి ఒకరు చెప్పాడు. సిఎస్కే బ్రాండ్‌ప్రతిబింబించేలా జోహాన్స్‌బర్గ్‌ఫ్రాంచైజీకి జోహాన్స్‌బర్గ్ సూపర్‌కింగ్స్ అని పేరుపెట్టారు. సిఎస్కేతరహాలోనే జెబిఎస్కే సైతం అభిమానులను అలరిస్తుందని సిఎస్కే వెల్లడించింది. క్రికెట్ దక్షిణాఫ్రికా సార్థ్యంలోజరిగే ఈ టి20 లీగ్‌లోజెబిఎస్కేను ఫాఫ్ డుప్లెసిస్ నడిపించే అవకాశం ఉంది. ఇప్పటికే ఫాఫ్‌డుప్లెసిస్‌తో సిఎస్కే ఒప్పందంచేసుకుంది. ఈ చలీగ్‌కోసం ఫ్రాంచైజీలు గరిష్టంగా ఐదుగురు ఆటగాళ్లను నేరుగా తీసుకోవచ్చు. వీరిలో ఒకరు ఖచ్చితంగా దక్షిణాఫ్రికా ప్లేయర్ ఉండాలి. ముగ్గురు విదేశీ ప్లేయర్లు ఉండవచ్చు. ఇద్దరికిమించి ఒకేదేశానికి చెందినవారు ఉండకూడదు. ఒక అన్‌క్యాప్డ్ ప్లేయర్ ఉండాలి. ఆటగాళ్ల ఎంపికకకు ఆగస్టు10 గడువు కావడంతో సిఎస్కే యాజమాన్యం స్థానికకోటాలో ఫాప్‌డుప్లెసిస్‌ను ఎంచుకున్నట్లు తెలుస్తోంది. సఫారీ లీగ్‌లో పాల్గొనే మొత్తం ఆరుజట్లను ఐపిఎల్‌ఫ్రాంచైజీలే సొంతంచేసుకున్న అంశం తెలిసిందే. కేప్‌టౌన్‌ను ముంబయి ఇండియన్స్, జోహాన్స్‌బెర్గ్‌ను సిఎస్కే సెంచురియన్, పార్ల్, దర్బన్, పోర్ట్ ఎలిజెబెత్ ఫ్రాంచైజీలను ఢిల్లీ కేపిటల్స్, రాజస్థాన్ రాయల్స్, లక్నోసూపర్‌జెయింట్స్‌ సన్‌రైజర్స్ హైదరాబాద్ మేనేజ్‌మెంట్లు దక్కించుకున్నాయి. ఇప్పటికే ముంబయి ఇండియన్స్ తమ ఫ్రాంచైజీపేరును ఎంఐకేప్‌టౌన్‌గా పేరుపెట్టింది.



## ఐదుగురు క్రికెటర్లను ప్రకటించిన ఎంఐ కేప్‌టౌన్!

**ముంబయి:** దక్షిణాఫ్రికా టి20 లీగ్‌లోకేప్‌టౌన్‌ఫ్రాంచైజీని దక్కించుకున్న ముంబై ఇండియన్స్ తమ ప్రధాన ఆటగాళ్ల జాబితాను వెల్లడించింది. క్రికెట్ సౌతాఫ్రికా తరహాలో ఐపిఎల్‌తరహాలోజరిగే ఈ ధనాధన్‌లీగ్‌లో రిలయన్స్ ఎంఐకేప్‌టౌన్‌గా బరిలోకిదిగుతోంది. జట్టుపేరునుప్రకటించిన ముంబై తాజాగ ఆఐదుగురు ప్రధాన క్రికెటర్ల పేర్లను వెల్లడించింది. స్టార్‌పేసర్ కగిసో రబాడాతోపాటు అనామక ప్లేయర్ డెవాల్డ్ బ్రెవిస్‌తో ఒప్పందంచేసుకుంది. విదేశీ కోటాలో ఆఫ్ఘనిస్తాన్ స్పిన్ ఆల్‌రౌండర్ రషీద్‌ఖాన్, ఇంగ్లండ్ స్టార్ ఆల్‌రౌండర్ శామ్‌కరన్, ఇంగ్లండ్ హిట్టర్ లియామ్ లివింగ్‌స్టోన్‌లను తీసుకుంది. ముంబయి ఇండియన్స్ తమ ట్విట్టర్‌ఖాతాలో గురువారం ప్రకటించింది. ఈసందర్భంగా మేనేజ్‌మెంట్ తన ట్వీట్‌లో ఎంఐ కేప్‌టౌన్ ప్రయాణంలోముందడుగు పడింది. దూకుడైన ఆటకు ఎంఐ పర్యాయపదమని ఎంఐ కేప్‌టౌన్ అలాగే మా ఇతర జట్లుకూడా ఇలాగే ముందుకుసాగుతూ దక్షిణాఫ్రికాతోపాటుప్రపంచ వ్యాప్తంగా ఉన్న అభిమానులను అలరిస్తాయని ట్వీట్‌చేసింది.

# ఆసియాకప్‌టోర్నీకోసం కోహ్లీ ప్రాక్టీస్ షురూ



**ముంబై:** టీమిండియా స్టార్‌బ్యాటర్ విరాట్‌కోహ్లీ ఆసియా కప్‌కోసం ప్రాక్టీస్‌ప్రారంభించాడు. గురువారం ముంబైలోని బికెసి స్పోర్ట్స్‌కాంప్లెక్స్‌లో కోహ్లీ ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొన్నాడు. ఇందుకు సంబంధించిన వీడియోను కోహ్లీ సోషల్‌మీడియాలోషేర్‌చేసాడు. ఇంగ్లండ్‌పర్యటన అనంతరం విశ్రాంతి తీసుకున్న కోహ్లీ తిరిగి ఆసియా కప్‌లో బరిలోకి దిగుతున్నాడు. గతకొంతకాలంగా ఫామ్‌కోల్పోయి ఇబ్బందిపడుతున్న కోహ్లీ అంతర్జాతీయ క్రికెట్‌లో సెంచరీ సాధించి మూడేళ్లు దాటింది. ఈ ఏడాది నాలుగు అంతర్జాతీయ టి20ల్లో ఆడిన కోహ్లీ 81 పరుగులుమాత్రమేచేసాడు. ఆసియాకప్‌తో ఫామ్‌లోకి వస్తాడని ఫాన్స్ ఎంతో ఆశగా ఉన్నారు. తొలిమ్యాచ్‌లోనే ఆసియా కప్‌లో పాకిస్థాన్‌పై కింగ్ కోహ్లీకి తిరుగులేని రికార్డు ఉందని, గత ఏడాది టి20 ప్రపంచకప్‌లో భారత బ్యాటర్లు విఫలం అయినా కోహ్లీమాత్రం అర్థసెంచరీతో మెరిసాడు. మరోసారి పాక్‌పై కోహ్లీ బ్యాట్‌ఝుళిపిస్తే ఫాన్స్ ఎగిరి గంతేస్తారు. ఆసియాకప్‌టోర్నీలో తన సత్తా ఏమిటో నిరూపించుకునేదిశగా కోహ్లీ తన ప్రాక్టీస్‌ను షురూచేసినట్లు తెలుస్తోంది.

# శ్రీలంకకు ఆసీస్ ఆటగాళ్లు 'ప్రైజ్‌మనీ' విరాళం




**కొలంబో:** ఆస్ట్రేలియా క్రికెటర్లు తమ మంచిమనసు చాటిచెప్పారు. ఆర్థిక సంక్షోభం, రాజకీయ సంక్షోభంలో చిక్కుకుపోయిన శ్రీలంకకు అండగా ఉండాలని నిర్ణయించారు. ఇటీవలే ఆస్ట్రేలియా జట్టు శ్రీలంక పర్యటనకువెళ్లిన సంగతి తెలిసిందే. ఈ టూర్‌లో తమకు వచ్చిన ప్రైజ్‌మనీని ఆసీస్ ఆటగాళ్లు శ్రీలంకకు విరాళంగా ఇచ్చేసారు. 2016 తర్వాత తొలిసారి ఈ ఏడాది జూన్ జులైలో ఆసీస్‌జట్టుశ్రీలంకలోపర్యటించింది. ఈ టూర్‌లోభాగంగా మూడు టి20 మ్యాచ్‌ల సిరీస్, ఐదు వన్డేలసిరీస్‌తోపాటు రెండు టెస్టుల సిరీస్ ఆడింది. టి20 సిరీస్‌ను 2:1తేడాతో గెలిచింది. వన్డేసిరీస్‌ను శ్రీలంక 3:2తేడాతో గెలిచింది. టెస్టుసిరీస్ 1:1తో డ్రాగా ముగిసింది. శ్రీలంకకు తమ ప్రైజ్‌మనీ విరాళం ఇవ్వాలని ఆసీస్ ఆటగాళ్లు నిర్ణయించిన విషయమై యూనిసెఫ్ ఆసీస్ సిఇఒ టోనీ స్టువర్ట్ స్పందిస్తూ శ్రీలంకతో ఆస్ట్రేలియాకు బలమైన సంబంధాలున్నాయన్నారు. క్రికెటర్ల విరాళాన్ని శ్రీలంక కుటుంబాల బాగోగులకోసం వారికి అండగా నిలవడంకోసం ఖర్చుచేస్తామని చెప్పారు. గత ఏడాది కరోనా డెల్టావేరియంట్‌తో భారత్ అల్లాడిన సమయంలోను ఆసీస్‌క్రికెటర్లు అండగా నిలిచారు. ఆక్సిజన్‌సరఫరాకోసం ఆసీస్ టెస్టుకెప్టెన్ ప్యాట్‌కమిన్స్ క్రికెట్ ఆస్ట్రేలియా 50వేల డాలర్లను విరాళంగా ఇచ్చారు. ఇక టెస్టు కెప్టెన్ ప్యాట్‌కమిన్స్, పరిమిత ఓవర్ల కెప్టెన్ ఆరోన్‌ఫించ్ 45వేల డాలర్లను శ్రీలంకకు విరాళం ఇచ్చారు. ఈ నిధులు శ్రీలంకలోని చిన్నారులకు పోషకాహారం, ఆరోగ్యం, సురక్షిత తాగునీరు, విద్య,మానసిక ఆరోగ్యసేవలకోసం యూనిసెఫ్ ఖర్చుచేస్తుంది.





# భారత్‌పాక్‌లకే ఆసియాకప్‌టోర్నీ విజేత ఛాన్స్!

**న్యూఢిల్లీ:** ఆసియాకప్‌టోర్నీలో ఆరుజట్లు పాల్గొంటున్న సంగతి తెలిసిందే. అందులోభారత్, పాకిస్థాన్ శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్‌జట్లు నేరుగా అర్హత సాధిస్తే ఆరోజట్టు మాత్రం క్వాలిఫయర్‌రౌండ్‌లో గెలిచి అర్హత సాధించాలి. క్వాలిఫయర్ రౌండ్‌లో హాంకాంగ్; కువైట్, సింగపూర్; యుఎఇ జట్లు తలపడ్డాయి. ఇందులో నంబర్‌వన్‌స్థానంలో నిలిచిన జట్టు ఆరవ టీమ్‌గా ఎంపికవుతుంది. ఇక క్వాలిఫయర్ రౌండ్ మ్యాచ్‌లు ఆగస్టు 20 నుంచి 26 మధ్యజరుగుతాయి. ఆసియా కప్‌లో గెలిచే అవకాశాలు భారత్‌కు 42శాతం, పాకిస్థాన్ 34, శ్రీలంక 12, బంగ్లాదేశ్, ఆరు ఆఫ్ఘనిస్తాన్ నాలుగు,యుఎఇలకు రెండుశాతం ఛాన్స్‌లున్నట్లు సర్వేలు చెపుతున్నాయి. ఆగస్టు 27నుంచి మెయిన్ ఆసియా కప్‌ప్రారంభం అవుతుంది. ఆసియాకప్ 2022లో ఆరుజట్లు రెండుగ్రూపులుగా విభజించారు. గ్రూప్‌వన్‌లో భారత పాకిస్థాన్ క్వాలిఫయర్‌జట్లు ఉన్నాయి. గ్రూప్‌బిలో శ్రీలంక,బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్‌లున్నాయి.గ్రూప్‌దవలో ప్రతిజట్టు తమ గ్రూప్లఓని ఇతర జట్లతో ఒక్కోమ్యాచ్ ఆడతాయి. రెండుగ్రూప్‌ల్లో టాప్‌రెండుస్థానాల్లో నిలిచిన జట్లు సూపర్‌ఫోర్ రౌండ్‌కు అర్హతసాధిస్తాయి. సూపర్‌రౌండ్‌లో ప్రతిజట్టు మిగతా మూడుజట్లతో ఒక్కోమ్యాచ్ ఆడుతుంది. మొదటి రెండుస్థానాల్లో నిలిచిన జట్లు ఫైనల్‌కు వెళతాయి. ఇక ఫైనల్‌లో గెలిచిన జట్టు విజేతగా నిలుస్తుంది. ఇప్పటివరకూ భారత్ పాకిస్థాన్ బోర్డులు మాత్రమే ఆసియాకప్ జట్లు ప్రకటించాయి. భారత్ తమ కెప్టెన్‌గా రోహిత్‌శర్మను నియమించగా పాకిస్థాన్ కెప్టెన్‌గా బాబర్ ఆజమ్ కొనసాగుతున్నాడు. తొలిమ్యాచ్‌లోనే భారత్ పాక్‌లు తలపడుతున్నాయి. బారత్‌జట్టులో రోహిత్‌శర్మ, కెఎల్‌రాహుల్;సూర్యకుమార్‌యాదవ్, రిషబ్‌పంత్, దీపక్‌హుడా, దినేష్‌కార్తీక్, హార్థిక్ పాండ్యా, రవీంద్రజడేజా, ఆర్‌అశ్విన్ యుజ్వేంద్ర చాహల్, రవిబిషోణయ్ భువనేశ్వర్‌కుమార్, అర్షదీప్‌సింగ్, ఆవేశ్‌ఖాన్‌లున్నారు స్టాండ్‌బైగా శ్రేయస్ అయ్యర్, అక్షర్‌పటేల్, దీపక్‌చాహర్‌లున్నారు. ఇక పాక్‌జట్టులో బాబర్ ఆజమ్, షాదాబ్‌ఖాన్, ఆసిఫ్ ఆలీ, ఫకర్‌జమాన్, హైదర్ ఆలీ, హారీస్ రవూఫ్, ఇఫ్తికార్ అహ్మద్, ఖ/ష్దిల్షఆ, మహ్మద్‌నవాజ్, మహ్మద్ రిజ్వాన్, మహ్మద్ వసీం జూనియర్, నసీమ్‌షా, షాహీన్‌షా అఫ్రిది, షానవాజ్ దహాని ఖదీర్‌లుంటారు.

# ముంబైకి అర్జున్ గుడ్‌బై.. గోవాజట్టుపై ఆసక్తి

**ముంబై:** టీమిండియా దిగ్గజం సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్ టెండూల్కర్ తన సొంతజట్టు ముంబైకు గుడ్‌బై చెపుతున్నాడు. దేశవాళీ క్రికెట్‌లోముంబై జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న అర్జున్‌కు అంతగా ఛాన్స్‌రావడంలేదు. దీనితో వచ్చే దేశవాళీసీజన్‌నుంచి గోవా తరపున ఆడేందుకు అర్జున్ సిద్ధం అవుతున్నాడు. ఇప్పటికే ముంబై క్రికెట్ అసోసియేషన్‌నుంచి ఎన్వోసీ కోసం దరఖాస్తుచేసుకున్నాడు. ఇప్పటివరకూ ముంబై తరపున కేవలం రెండు మ్యాచ్‌లు ఆడాడు. సయ్యద్‌ముస్తాక్ ఆలీ



ట్రోఫీ 2021లోభాగంగాహర్యానాపుదుచ్చేరి మ్యాచ్‌ల్లో అర్జున్‌ముంబై జట్టులోభాగంగా ఉన్నాడు. అలాగే ఐపిఎల్‌లో డచిన రెండుసీజన్లనుంచి ముంబైజట్టులో ఉన్నా ఒక్కమ్యాచ్‌లో కూడా ఆడే ఛాన్స్‌రాలేదు. రంజీట్రోఫిలో చోటు దక్కకకపోవడంతోనే అర్జున్ ఈనిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అర్జున్ గోవాజట్టు తరపున ఆడితే ఆతడికి ఎక్కువ ఛాన్స్‌లువస్తాయి. ఈ మార్పు ఆతడి క్రికెట్ కెరీర్‌లో ఒక కొత్త దశ అని టెండూల్కర్ స్పోర్ట్స్‌మేనేజ్‌మెంట్‌ప్రకటించింది. ఇదే విషయమై గోవా క్రికెట్ అసోసియేషన్‌కూడా స్పందించింది. అధ్యక్షుడు సూరజ్ లోట్లికర్‌మాట్లాడుతూమేం ప్రస్తుతం లెఫ్ట్ ఆర్మ్‌పేసర్లకోసం చూస్తున్నాం. అర్జున్ గోవాజట్టులోచేరడం ఎంతో సంతోషంగా ఉందని అన్నాడు. ప్రీసీజన్‌ట్రయల్‌మ్యాచ్‌లు ముందుమేం నిర్వహిస్తాం. ఆతడి ప్రదర్శన ఆధారంగా సెలెక్టర్లు జట్టుకు ఎంపికచేస్తారని లోట్లికర్ చెప్పాడు.

# స్టాక్ మార్కెట్లకు భారీ లాభాలు




**ముంబై, ఆగస్టు 11:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురు వారం భారీ లాభాల్లో ముగి సాయి. ట్రేడింగ్ ప్రారంభం నుంచీ కొనుగోళ్ల మద్దతు స్థిరంగా కొనసాగిం ది. అమెరికా లో ద్రవ్యో ల్బణం జూన్ తో పోలిస్తే దిగిరావడం సూచీల సెంటి మెంటును పెంచింది. పైగా అంచనాల కంటే కూడా తక్కువ నమోదు కావడం మార్కెట్లకు మరింత ఉత్సాహాన్నించింది. ఇదే కారణంతో అంతర్జాతీయంగానూ అన్ని మార్కెట్లు భారీ లాభాల్లో కొనసాగాయి. మరోవైపు దేశీయంగానూ బలమైన కార్పొరేట్ ఫలితాలు, ముడి చమురు ధరలు దిగువ స్థాయిల్లో కొనసాగుతుండడం, డాలర్ ఇండెక్స్ దిగిరావడం సూచీలకు కలిసొచ్చింది. నిఫ్టీ ఉదయం 17,711.65 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. చివరికి 124.25 పాయింట్లు పెరిగి 17,659.00 పాయింట్ల వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ 515.31 పాయింట్లు పెరిగి 59,332.60పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో పోలిస్తే మారకంలో రూపాయి విలువ రూ.79.57వద్ద ట్రేడయింది. యాక్సిస్ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డిఎఫ్‌సి, టెక్ మహీంద్రా, విప్రో, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, టిసిఎస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టైటాన్, కోటక్ మహీంద్రా బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఐటిసి, ఎన్‌టిపిసి, హిందుస్థాన్ యూనిలీవర్, మారుతి సుజుకి, భారతీ ఎయిర్‌టెల్, నెస్లే ఇండియా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా స్టీల్, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు నష్టపోయాయి. కిర్లోస్కర్ న్యూమాటిక్ షేర్లు గురువారం ఏడు శాతం మేర పుంజుకున్నాయి. వండర్ లా హాలిడేస్ బలమైన కార్పొరేట్ ఫలితాలను సాధించింది. నికర లాభాలు 8.51 కోట్ల రూపాయల నుంచి రూ.64.38 కోట్లకు చేరాయి.

# అల్యూమినియం రంగంలోకి అదానీ



**భువనేశ్వర్, ఆగస్టు 11:** ఆసియా కుబే రుడు గౌతమ్ అదానీ నేతృత్వంలోని అదానీ గ్రూప్ మరో వ్యాపారంలోకి ప్రవేశించ బోతోంది. అల్యూమినియం రంగంలోనూ పెట్టుబడులు పెట్టేందుకు తాజాగా సిద్ధమైంది. ఈ మేరకు ఒడిశాలో 5.2 బిలియన్ డాలర్లతో అల్యూమినా శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది. ఈ విషయాన్ని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ కార్యా లయం ట్విట్టర్ లో వెల్లడిం చింది. ఈ మేరకు అనుమతులు లభించి నట్లు తెలిపింది. ఒడిశా ప్రాజెక్టుపై స్పందించ డానికి అదానీ ఎంటర్‌ప్రైజెస్ ప్రతినిధి నిరా కరించారు. అయితే ముంద్రా అల్యూమినియం లిమిటెడ్ పేరిట గత డిసెంబరులోనే అదానీ గ్రూప్ ఓ అనుబంధ సంస్థను నెలకొల్పి న విషయం విదితమే. తద్వారా అల్యూమినియం వ్యాపారంలోకి ప్రవేశిస్తున్నట్లు సంకేతాలిచ్చింది. ప్రస్తుతం ఈ రంగంలో ఆదిత్య బిర్లా గ్రూప్, వేదాంత రిసోర్సెస్ లిమిటెడ్ ఆధిపత్యం కొనసాగు తోంది. మొదట వ్యవసాయోత్పత్తుల వ్యాపారంలో ఉన్న అదానీ క్రమంగా నౌకాశ్రయాల రంగంలోకి ప్రవేశించారు. ఆ తర్వాత వరుసగా విమానాశ్రయాలు, డేటా సెంటర్లు, పునరుత్పాదక ఇంధనం రంగాల్లోకి వేగంగా అడుగులు వేశారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న హోల్సిమ్ లిమిటెడ్‌కు చెందిన భారత విభాగాన్ని సొంతం చేసుకోవడం ద్వారా రాత్రికి రాత్రే అదానీ గ్రూప్ సిమెంట్ తయారీ రంగంలోకీ ప్రవేశించింది.

# తగ్గుతున్న పిఇ, విసి పెట్టుబడులు

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** అభివృద్ధి చెందిన దేశాల్లో మాంద్యం భయాలతో పాటు వివిధ ఆర్థిక వ్యవస్థలు కీలక వడ్డీరేట్లను పెంచుతున్న నేపథ్యంలో భారత ప్రైవేటు ఈక్విటీ, వెంచర్ కేపిటల్ పెట్టుబడులు క్షీణించాయని ఓ నివేదిక వెల్లడించింది. ప్రతికూల పరిణామాల కారణంగా కంపెనీల కొత్త భాగస్వామ్యాలు నెమ్మదించాయని ప్రముఖ పరిశ్రమ సంఘం ఐవిపిఎ-కన్సల్టెన్సీ సంస్థ ఇవైల సంయుక్త నివేదిక తెలిపింది. లిక్విడిటీ, పెరుగుతున్న ద్రవ్యోల్బణం కారణంగా ఈ యేడాది జులైలో ప్రైవేట్ ఈక్విటీ (పిఇ) పెట్టుబడులు 69 శాతం తగ్గి సుమారు రూ.24 వేల కోట్లకు చేరుకు న్నాయి. గత ఆరు నెలల పాటు స్థిరంగా కొనసాగిన తర్వాత మొదటి సారి ఈ పెట్టుబడులు నెమ్మదించాయని నివేదిక అభిప్రాయపడింది. అంతేకాకుండా ఒక యేడాదిలో నమోదైన అత్యల్పం ఇదేనని నివేదిక పేర్కొంది. పెట్టుబడిదారులు అప్రమత్తంగా వ్యవహరించడం, ఒప్పందాల ప్రక్రియ కోసం ఎక్కువ సమయం వెచ్చించడం వంటి కారణాలతో సమీక్షించిన నెలలో పిఇ, విసి పెట్టుబడులు అత్యధికంగా తగ్గాయి. గత నెలలో పెద్ద ఒప్పందాలేమీ లేకపోవడం కూడా పెట్టుబడులు తగ్గడానికి కారణం. గత నెలలో జరిగిన వాటిలో రూ.800 కోట్లకుపైగా విలువైన ఒప్పందాలు ఆరు మాత్రమే జరిగాయి. ఇందులో ఎల్‌అండ్‌టి, ఎడెల్వీస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మధ్య జరిగిన రూ.7వేల కోట్ల విలువైన ఒప్పందమే అతిపెద్దది.

## వాణిజ్యం

### భారత్‌లో 7% మంది వద్ద క్రిప్టో కరెన్సీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** భారత్‌లో 2021 నాటికి దాదాపు ఏడు శాతం మంది వద్ద డిజిటల్ కరెన్సీ ఉందన ఐక్యరాజ్య సమితి ఓ నివేదికలో వెల్లడించింది. కొవిడ్-19 సమయంలో క్రిప్టో కరెన్సీ వినియోగం గణనీయంగా పెరిగినట్లు తెలిపింది. జనాభాపరంగా అత్యధిక మంది క్రిప్టోకరెన్సీలు కలిగిన తొలి 20 దేశాల జాబితాలో 15 అభివృద్ధి చెందుతున్న దేశాలేనని యూఎన్ ట్రేడ్ అండ్ డెవలప్‌మెంట్ పేర్కొంది. ఈ జాబితాలో ఉక్రెయిన్ తొలి స్థానంలో నిలిచింది. ఆ దేశ జనాభాలో దాదాపు 12.7శాతం మంది వద్ద క్రిప్టో కరెన్సీ ఉందని నివేదిక తెలిపింది. రష్యా 11.9శాతం, వెనిజులా 10.3శాతం, సింగపూర్ 9.4శాతం, కెన్యా



8.5శాతం, అమెరికా 8.3శాతం తర్వాత స్థానాల్లో ఉన్నాయి. ఈ జాబితాలో ఏడో స్థానంలో నిలిచిన భారత్‌లో దాదాపు 7.3శాతం మంది క్రిప్టోకరెన్సీని కలిగి ఉన్నారని యుఎన్‌సిటిఎడి పేర్కొంది. ఈ ప్రైవేటు డిజిటల్ కరెన్సీల వల్ల కొందరు భారీగా లాభపడ్డట్లు ఐక్యరాజ్యసమితి నివేదిక తెలిపింది. అదే సమయంలో నగదు బదిలీ సాధనంగా కూడా ఉపయోగపడ్డట్లు పేర్కొంది. అలాగే ద్రవ్యోల్బణ ముప్పును అధిగమించే స్థాయిలో రాబడినిస్తుందని ఇన్వెస్టర్లు భావించినట్లు తెలిపింది. ఈ నేపథ్యంలోనే అభివృద్ధి చెందుతున్న దేశాల్లో క్రిప్టోకరెన్సీలకు ఆదరణ లభించినట్లు వివరించింది.

### వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు) (Rs. Per Kg)

| | | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 113 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 135 |
| విత్ స్కిన్ | (with skin) | 196 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 223 |




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.